# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

YOUTH STORY
SPECIAL











మన యువతరాన్ని
గుర్తుంచుకుని -
ప్రత్యేక సంచిక.

AWARD WINNING STORIES: PPS:
AWARD FUNCTION DETAILS : PPS:

Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID

ADDRESS CORRECTION REQUESTED

MAY1988

# We May Not Be Legendary Yet . . . But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable. And we can suggest the best to fit your very personal needs—110 or 220. But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE TODAY**

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

# కసి — కోపం

తుఫాన్ మెయిల్లాగా వేగంగా పరిగెత్తుకుంటూ వస్తున్న అతణ్ణి చూసి ఆశ్చర్యం, ఆ వాలకం చూసి భయం వేశాయి నాకు. నయం - హడావిడిలో తను చూడలేదు నన్ను. కొద్దిగా ధైర్యం, కుతూహలం తోడుగా మనకు కావలసినవాడే గనుక ఎందాకా వెళ్తాడో చూద్దామని చొక్కా మార్చుకొని వెంట పడ్డాను సాధ్యమైనంత గుంభనంగా.

ఊరు దాటి, అలా ఓవర్ బ్రిడ్జి మీంచి క్రిందకుజారే లాండ్ రోవర్ కారు స్పీడులో, మెకానిక్ సర్వీసింగ్ చేశాక టెస్టింగ్‌లో మధ్య మధ్య బ్రేక్ వేస్తూనడుపుతుంటే వెళ్లే కారులా, తనూ మధ్యలో ఆగి అటూ ఇటూ చూసి మళ్లీ సాగిపోతున్నాడు. పెట్రోల్ అందీ అందకుండా ఒక్కసారే అందితే గయ్ మన్నట్లు అలా ఆగి తను గట్టిగా వగర్చినప్పుడల్లా నేను బితుక్కు బితుక్కు మనుకుంటూనే వున్నాను. అయినా సరే అతని దృష్టిలో పడకుండా ఫాలో అవుతూనే వున్నాను. అదేదో కాలనీ దాటి పొలాల వెంట వెళ్లి, బీళ్లు దాటించేసి, కొండమీది శివాలయం చేరాము. అక్కడి నుంచి కూడా మళ్లీ ముందుకు సాగడం మొదలు పెట్టాడు తను. అలా పైకెక్కుతూ క్రిందకు దిగుతూ, తిన్నగా వెళ్తా అతను ముందూ, వెనక్కాల సి.ఐ.డీ.లా, ఒకవేళ గబుక్కున తనే గాని వెనక్కి తిరిగి నన్ను చూస్తే ఫాలో అవుతున్నానని తెలియకుండా మధ్య మధ్య చొక్కాని తిరగా, మరగా వేస్తూ నేనూ వెళ్తానే వున్నాను.

చివరి కెలాగైతేనేమి గలగలా పారుతున్న ఏటిదాకా వచ్చాము. అతనెవరి కోసమో వెతుకుతూ అలా చూసు కుంటూ ఒడ్డంటే మెల్లిగా వెళ్తుంటే నేనొక ప్రక్కగా నిలబడి చూస్తున్నాను.

చిటపట చినుకులు పడటం మొదలెట్టాయి. ఓ బండరాయి చాటుకి చేరి ఓవర్ కోటు వేసుకొని గప్చుచిప్పుగా కూర్చున్నాను, ఇక్కడేదో జరగబోతోంది అని నామటుకు నా మనస్సుకి తోస్తుండటంతో. అందుకే అలాగే - ఆ వానలో ఓపికగా కాచుకొని కూర్చున్నాను. అలా ఎంతసేపున్నానో అతగాడిమీదే దృష్టి ఉంచాలంటే చినుకుల వల్ల సాధ్యం కావటం లేదు.

ఓపిక నశిస్తోందనగా ఓ ప్రక్కనించి కమ్మగా శృతి చేసిన వీణ మీటినట్లు శ్రావ్యంగా పాడుతున్న ఓ గొంతు సన్నగా వినిపించటం మొదలెట్టింది. నల్లటి చుక్కల ఆలివ్ గ్రీన్ శారీలో పూర్ణంగా ఆరోగ్యవంతమైన మిసమిసల్తో ఆ శాల్తీ ఎప్పుడు వచ్చిందో కాలవ గట్టు మీద ఓ బండరాయి మీద కూర్చొని శ్రావ్యంగా పాడుతుంటే- అలాగే ఆనందంలో మునిగిపోయి వింటూండిపోయాను.

తన్మయత్వంలో అలా ఎంతసేపు గడిచిందో కాని, ఇంతలో ఆ గొంతు కాస్తా ఎవరో నొక్కేస్తున్నట్టు బాధగా, ప్రాణం పోతున్నట్టు కీచుగాగింజుకుంటున్నట్లు అరవటం వినిపించి గాభరా వేసింది.

చటుక్కున బండ చాటునున్న నేను చరచరా ముందుకొచ్చి చూద్దునుగదా - నిజంగానే అతనే డ్రాకులా లాగా ఆవిడ గొంతు నోటితో నొక్కిపట్టి కొరుకుతున్న ట్టున్నాడు. ఆమె గిజగిజా తన్నుకుంటూంది. ఆవిడ కూడా మాకు దూరబ్బంధు వనుకుంటాను జాగ్రత్తగా చూస్తే. ఇంక చూస్తూ ఉండలేకపోయానీ హత్యా కాండని. గబుక్కున వాళ్లిద్దరి మధ్యకీ ఉరికి గట్టిగా కేకలు వేశాను. ఉలిక్కిపడి అతను ఆమెని వదిలేశాడు. ఇద్దరూ ఇటు తిరిగారు.




మధ్యలో డిస్టర్బ్ చేసినందుకు కసిగా ఆయనగారు నా మీదకి తాడెత్తున లేచాడు. వేషాలు మార్చి వాళ్ల వాళ్లని మోసం చేశానని కాబోలు కోపంగా ఆవిడ నామీదకి దూకింది. సందు చూసుకొని సర్రున దూసు కొనిపోయాను చెట్టెక్కడానికి. ఆయన పేరు నాగరాజు, ఆవిడ పేరు మండూక రాణి, మరి నా పేరో రంగులు మార్చే ఊసరవెల్లి.

–పెమ్మరాజు వెంకట లక్ష్మీకాంతారావు



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న మాసపత్రిక

సంపుటి: 5 [illegible] 1988 సంచిక: 5

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
3 Darby Road, Somerset, NJ 08873

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 873-2420

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876

**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**


## మా మాట:

ఏప్రిల్ 16 వ తేదీన మనం జరుపుకున్న ఉగాది కార్యక్రమం నూతన కార్యవర్గం సమర్పించిన తొలి ప్రయత్నం. ఆ రోజున మీరందరూ వచ్చి మా ప్రయత్నాన్ని సఫలీకృతం చేసినందుకు మీ అందరికీ కార్యవర్గం తరఫున ధన్యవాదాలు. ఇక ముందు కూడా మనం జరుపుకునే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని మాకు చేయూతనిస్తారని మా ఆశయం. ఈ కార్యక్రమంలో ఏవేనా లోటుపాట్లు వుంటే మన్నించ ప్రార్థన. పిల్లలు, పెద్దలు ముప్పైమందికి పైగా యీ కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విశేషం. ఎన్నో రోజులుగా ఎంతో కృషి చేసి తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శించడానికి వుత్సాహంగా ముందుకు వచ్చారు. ముఖ్యంగా మన సంఘ మహిళా సభ్యులు నాటకం వేద్దామనే వుత్సాహంతో వారికి యితర బాధ్యతలు వున్నప్పటికీ నాలుగు వారాలపాటు ఎంతో కృషి చేశారు. కానీ, కార్యక్రమం రోజున కొన్ని అవాంతరాల వల్ల మైక్రోఫోన్లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల కళాకారులకు ఆశాభంగం జరిగిన మాట వాస్తవమే. దీనికి కార్యవర్గం ఎంతో చింతిస్తున్నది. ఇటువంటి అవాంతరాలు ముఖ్యం నాటకాలప్పుడు జరుగకుండా వుండాలంటే మనకు మంచి WIRELESS మైక్రోఫోన్లు ఎంతో అవసరం. ఇవి చాలా ఖరీదుతో కూడుకున్నవి. అయినా కార్యవర్గం మీ యందరి సహాయంతో వీటిని కొనగలమనే అనుకొంటున్నది. మా యీ ప్రయత్నం సఫలీకృతమై ముందు ముందు ఏలాంటి అంతరాయాలు కలగకుండా వుండాలనే ఆశతో మీ సహాయం అర్థిస్తున్నాము.

— రామకృష్ణ చలికొండ.

## విషయసూచిక ...........INDEX:


1. మా మాట ... 4
2. విభవ ఉగాది వేడుకలు... మాధవి వేమూరి ... 5
3. UGADI PROGRAM ... 6
4. కొంతమంది యువకులు.. కథ - ఆమళ్ళదిన్నె పద్మజాశర్మ ... 7,8
5. చల్లకడి ముద్దులు ... కథ ... డెక్ ... 8
6. మినీకథల పోటీ ఫలితాలు ... 9
7. ప్రొఫెసర్ స్వగతం.. ఏల్చూరి విజయరాఘవరావు ... 9
8. 20 QUESTIONS ... KU RAO ... 11
9. కళ్ళలో చూసేదంతా నిజమేనా.. గల్పిక.. మదన్రావు ... 12,13
10. ఇదేనా, న్యాయం.. కథ.. మల్లాది వెంకటకృష్ణమూర్తి ... 14
11. కథ కందని కథ.. కథ.. సీయస్సే మురళి ... 15, 16, 17
12. సిగ్గు - సిగ్గు.. గేయం.. రాక్యం రమకారావు ... 16
13. గాలి... గేయం.. వి. పి. చందన్ రావ్ ... 16
14. గళ్ళనుడి కట్టు ... బంగారు సరోజినీదేవి ... 18
15. ఎండాకాలంలో ఒకరోజు.. గేయం.. మందరప్రహైమవతి ... 18
16. విముక్తి.. గేయం.. భూషి కృష్ణదాసు ... 18
17. HINDU RELIGION ... VENKAT KANUMALLA ... 19
18. పరిష్కారం.. నాటిక.. నందివాడ పుతలీబాయి ... 20,22,23
19. చీకటి కోణాలు.. గేయం.. ఇందిర ... 23
20. READER'S VIEWS ... 23
21. సుందర కాండము ... ఉషశ్రీ ... 24,25
22. ఈ ఎదురుబడుతున్న వర్తమానం - గేయం.. ప్రసేన్ సీ.రా.రా ... 25
23. తెల్ల చీర - మల్లెపూలు.. కథ .. ప్రతాపరవిశంకర్ ... 26,27
24. ఇదే ప్రేమంటే.. గేయం.. జంధ్యాల శరత్ బాబు ... 27
25. మెరుపును మింగిన ఉరుము.. కథ... కృష్ణస్వామి ... 29
26. శ్రావణంలో వర్షాలు లేవు.. పెద్దకథ.. వై రఘునాధరావు ... 30,31
27. కాలాన్ని క్రాంతిలోకి.. గేయం.. త్రిపురనేని శ్రీనివాస్ ... 31
28. APPLICATION FORM ... 32
29. ANSWERS TO 20 QUESTION ... 33
30. QUESTION OF THE MONTH .. KU RAO ... 33
31. కపి-కోపం.. పెమ్మరాజు వెంకటలక్ష్మి కొంతరాళ్ళ ... 3
32. ANSWER TO LAST MONTH'S PUZZLE ... 18



ADVERTISERS: 1. Ali Enterprises 31 2. ATIF 2, 3. B&A Security 4. Bank of Baroda 11, 5. Bank of India 23, 6. Chand Palace 6 7. Century 21 28, 8. Dama 24, 9. Delhi Palace 17, 10. Coral & Jade 29, 11. India Bazaar 16, 12. Jewels India 3, 13. Kamala Enterprises 28, 14. Kasturi Potharaj 6, 15. Krishna Vempaty 28, 16. Lakshmi Palace 10, 17. Lakshmi Vadapalli 28, 18. Madras Sari Center 30, 19. Murthy Mukkavilli 20, 20. Paul Rajan 20, 21. Prasad Gudavalli 10, 22. Priya Fabrics 27, 23. Radhika Nagubandi 24. R.K. Video 20, 25. Ramalakshmi Yerramilli 12, 26. Sapna Sarees 35, 27. Sam & Raj 36, 28. Sari Emporium 19 29. Shobha Sarees 34, 30. Skyline Travels 25, 31. State Bank of India 13 32. Thoga Viswam 32, 33. Vijaya Radhkrishna 32, 34. Vaikunta Murty Gulivindala 10 35. VRD Systems 20, 36. Neetha Corals 10



**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

# విభవ ఉగాది వేడుకలు - ముఖ్య అంశాలు - శ్రీమతి మాధవి వేమూరి: సాంస్కృతిక ట్రస్టీ

ఈ సారి తెలుగు కళాసమితి సమర్పించిన విభవ ఉగాది కార్యక్రమము విజయవంతముగా ముగిసినది. దీనికి కారణము మన సమితి సభ్యుల ప్రోత్సాహము, కార్యవర్గ సభ్యుల సహకారము. అధ్యక్షులు శ్రీ చలికొండ రామకృష్ణగారి స్వాగత పలుకులనంతరము MC లుగా శ్రీమతి వేమూరి మాధవి, శ్రీ ఉన్నవ ప్రసాద్ కార్యక్రమాన్ని పరిచయము చేశారు. ప్రప్రథముగా శ్రీ చలికొండ దుర్గాప్రసాద్ తన శ్రావ్యమైన గొంతుకలో చేసిన ప్రార్థన గీతాలాపనలో మన సాంస్కృతిక కార్యక్రమము ప్రారంభమయినది.

భారత దేశములో జనన మొందకపోయినా, భారతీయ కళాభిమానులై, ఎంతో చక్కగా కళలను ప్రదర్శించి ఒకరిని మించిన ఘనులు ఇంకొకరు అనే అనుభూతి కలిగేలాగు చేస్తున్నది మన సమితికి చెందిన బాలబాలికలు, యువతీ యువకులు. అందుకు ఉదాహరణ మన సమితికి చెందిన యువతరము, విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు. చి|| లలిత బళ్లం కూచిపూడి నృత్యములో తన ప్రావీణ్యత చూపించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నది. కుమారి లలిత కట్టోజు, శ్రీమతి ఇందిరా కొల్లి "నేనూ - నా వానరము" (ME AND MY MONKEY) అనే పప్పెట్ షో అద్భుతముగా నుండి ప్రేక్షకులను, ముఖ్యంగా మన బాలికలను ఆనంద డోలికలలో మునిగించినది.

అనంతరము కుమారి లక్ష్మి శర్మ శివుడినే రప్పించిందా అన్నట్లుగా శివతాండవము చేసి ఆహూతుల నాశీస్సుల నందుకొన్నది. దేశము గాని దేశములో వుండి, పెద్ద చదువులు చదివి, పెద్ద ఉద్యోగము చేస్తూ కూడా, కుమారి సునీత పోలేపల్లి తాను నేర్చుకున్న నాట్యకళను ఇంకా అభ్యాసము చేయడమే గాక, ఆ కళను అందరి ముందూ ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలను పొందినది. తెలుగు కళాసమితి తరఫున ఆమెకు శుభాకాంక్షలనందజేస్తున్నాను.

పాశ్చాత్య దేశ నాగరికతలలో పెరుగుతూ కూడా, మన మాతృభాషయైన తెలుగు పట్ల ఆసక్తితో ఆ భాషను నేర్చుకుంటూ, మన తెలుగు సాంస్కృతిక కార్యక్రమముల పట్ల ఉత్సాహము చూపించే మన సభ్యులు, మారిస్ కౌంటీ తెలుగు స్కూలు విద్యార్థులు చి|| మధూలిక పాటిబండ్ల పరిచయంతో రెండు అంశాలను ప్రదర్శించారు. అందులో మొదటిది "కాసుల పేరు" అనే నాటిక. ఇందులో పాల్గొన్నవారు: చి|| ప్రశాంతి రెడ్డి, చి|| సురేష్ బత్తినేని, చి|| మాధవి బత్తినేని, చి|| సుజాత అట్లూరి, చి|| అనిల్ మూర్తి, చి|| పద్మజ పావులూరి, చి|| లత బళ్లం, చి|| ప్రణతి రెడ్డి, చి|| విశాల్ కూచకుల్ల, చి|| నవీన్ ఫుంగోటి తమ మొక్కై నటనా సామర్థ్యాన్ని చూపించారు. తరువాత "పరమానందయ్య శిష్యులు" అనే వ్యంగ్య ఏకాంకిక ప్రదర్శించబడినది. ఇందులో పాత్రధారులైన చిరంజీవులు అంజు రావు, ప్రణీల్ వేములపల్లి, వినయ్ కృష్ణ, చేతన్ ఫుంగోటి వారి వారి కళాకౌశలాన్ని అద్భుతంగా ప్రదర్శించారు.

తదనంతరము చి|| రాధిక అక్కిపెడ్డి తన భరతనాట్య ప్రదర్శనలోనూ, చిరంజీవులు రాధిక బాపినీడు, దేవసేన వల్లభనేని తమ జానపద నృత్య ప్రదర్శనలలోనూ ప్రేక్షకుల మనస్సులను రంజింపచేశారు. ఈ నాట్య ప్రదర్శనల తరువాత డా|| మిత్తింటి దుర్గానాగేశ్వరరావుగారు పరిచయం చేయగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన, హైదరాబాదులో సాంఘిక సేవకులు, యువతీ కళాశాల ప్రిన్సిపాలుగా పనిచేసిన డా|| నందివాడ పుతలీబాయిగారు పాశ్చాత్య నాగరికతలకు బానిసలవకుండా, పురాతనమయిన మన సంస్కృతీ, కళలను ప్రోత్సహిస్తూ మన ముందు తరముల వారికి చెప్పి, చూపించడములో మనమందరమూ ఎంతో విధిగా కృషి జరుపవలెనని అన్నారు. "ఇంకా మాట్లాడితే బాగుండును" అనిపించేలా ప్రసంగించారు.

కార్యక్రమములో చివరి అంశమై, అత్యంతద్భుతమై, "ఇంట్లో పోరు - వీధిలో పోరు" అనే నాటికను మన మహిళలందరూ ప్రదర్శించారు. దీనిలో శ్రీమతులు లక్ష్మి వంగూరి, మాధవి వేమూరి, లక్ష్మి బండారు, మంగళ గౌరి మానికొండ, మనోరమ తాడేపల్లి, విజయ చలికొండ గారలు; శ్రీ శంకరరావు పోలేపల్లి, శ్రీమతి విజయ చలికొండ గారల దర్శకత్వములో తమ తమ పాత్రలలో జీవించి అత్యంతాహ్లాదకరముగా నటించారు. డా|| కే.వి. ఆర్. చారిగారి మనోరంజకమైన సంగీత దర్శకత్వములో ఈ నాటిక క్రొత్త అందాలను సంతరించుకొని అందర్నీ ఉల్లాసపరచినది.

ఈ కార్యక్రమము డా. నందివాడ కృష్ణమూర్తి గారి బహుమతి ప్రదానానంతరము, డా|| మిత్తింటి దుర్గానాగేశ్వరరావుగారి వందన సమర్పణతో ముగిసినది.

ఈ సారి తెలుగు కళాసమితి వారి కార్యక్రమములో మార్పు|| సాంస్కృతిక కార్యక్రమములకు ముందుగా విందుభోజనము ఏర్పాటు చేయడము. ఈ విందుభోజనముల ఏర్పాటుకు సహకరించిన శ్రీమతులు ప్రభా రఘునాథ్, మనూ దాస్ తాడేపల్లి, మంగళ గౌరి మానికొండ, లక్ష్మి తంగిరాల, విజయ వల్లమాని, భారతి కొండిశెట్టి, లక్ష్మి బండారు, సావిత్రి జొన్నాద, మాధవి పోలేపల్లి, విరావలి చలికొండ, లక్ష్మి వంగూరి, రేవతి ఉన్నవ, అన్నపూర్ణ దశిక, మాధవి వేమూరి, ప్రేమా రెడ్డి, భారతీ బత్తినేని, లైలా కృష్ణ, విజయ చిమ్మిరి, వెంగాయమ్మ చిమ్మిరి, జ్యోతి రావు, విజయ చలికొండ గారికి హృదయపూర్వక వందనములు సమర్పిస్తున్నాను.

నూతన కార్యవర్గము మొదలయిన తరువాత మొట్టమొదటి సారిగా జరిగిన ఈ కార్యక్రమము జయప్రదము కావడానికి ఎంతో మంది ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహాయము చేశారు. అంతే గాకుండా ఆహూతులందరూ కూడా సమయానికి విచ్చేసి సభను విజయవంతము చేశారు. ముందు ముందు జరుగబోయే కార్యక్రమములను కూడా జయప్రదము గావించగలరనే ఆశిస్తూ, అందరికీ కృతజ్ఞతాభివందనములను సమర్పించుకొంటున్నాను: "మాధవి వేమూరి"

§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§

TELUGU FINE ARTS SOCIETY CORDIALLY INVITES YOU FOR THE **K.V. RAO & JYOTHI RAO AWARD** PRESENTATION CEREMONY TO THE **1987 RAJA LAKSHMI AWARD WINNER, DR. B. RAMAMURTHY**, THE FAMOUS NEUROSURGEON FROM MADRAS, INDIA ON **JUNE 11, 1988, IN THE EVENING IN NEW JERSEY. For the details of time and place please call: Mr. Ramakrishna Chalikonda, (201) 873-2420, Dr. M.D.N. Rao, (201) 627-8245, Dr. K.V. Rao (718) 886-4647, Mr. Umasankar Triplicane, (201) 549-6399.**

§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§

If anyone is interested to meet Dr. B. Ramamurthy during his stay between 6/9 and 6/13/88, please contact Dr. K. V. Rao (718) 886-4647 or Mr. Umasankar Triplicane (201) 549-6399.

==========================================

**TFAS IS DEDICATED TO PRESERVE AND PROPAGATE OUR HERITAGE. PLEASE JOIN THE SOCIETY AND PARTICIPATE ACTIVELY IN THIS NOBLE CAUSE. THAN Q.**

------------------------------------------

# THE TELUGU FINE ARTS SOCIETY

Proudly presents
VIBHAVA UGADI CELEBRATIONS
April 16, 1988, Saturday Evening 5:00 to 10:00 p.m
At CONACKAMACK MIDDLE SCHOOL, PISCATAWAY, NEW JERSEY

## PROGRAM

| | |
|---|---|
| REGISTRATION | |
| DINNER | 5:00 - 6:30 |
| CULTURAL PROGRAM | 7:00 - 10:00 |

HOSTS : Mrs Madhavi Vemuri and Mr Prasad Wunnava

| | |
|---|---|
| WELCOME | Mr Rama K Chalikonda |
| PRAYER | Miss Sirisha Golthi |
| KUCHIPUDI DANCE | Miss Latha Ballem |
| ME AND MY MONKEY | Miss Lalitha Kattoju |
| SONG | Miss Ramani Nemani |
| DANCE | Miss Lakshmi Sharma |
| BHARATHA NATYAM | Miss Sunitha Polepalli |
| POETRY | Mr Suryanarayana Maruvada |

PRESENTATIONS BY MORRIS COUNTY TELUGU SCHOOL

"KASULA PERU" — TELUGU PLAY

Participants:

| | | |
|---|---|---|
| Kanthamma | : | Miss Prashanthi Reddy |
| Father | : | Mr Suresh Battineni |
| Amita | : | Miss Madhavi Battineni |
| Subhashini | : | Miss Sujatha Alluri |
| Vasanthamma | : | Miss Anitha Murthy |
| Janikamma | : | Miss Padmaja Pavuluri |
| Jaya | : | Miss Latha Ballem |
| Ramani | : | Miss Pranathi Reddy |
| First Bridegroom | : | Mr Vishal Kuchaculla |
| Second Bridegroom | : | Mr Naveen Pungoti |

"PARAMANANDAYYA SISHYULU" — SKIT

Participants:

| | | |
|---|---|---|
| Guruvu | : | Mr Anju Rao |
| Sishyulu | : | Mr Praneeth Vemulapalli |
| | | Mr Vinay Krishna |
| | | Mr Chetan Pungoti |

| | | |
|---|---|---|
| NARRATOR | : | Miss Madhulika Patibandla |

| | |
|---|---|
| BHARATHA NATYAM | Miss Radhika Akkapeddi |
| FOLK DANCE | Miss Radhika Bapineedu |
| FOLK DANCE | Miss Devasena Vallabhaneni |
| ADDRESS BY CHIEF GUEST | Dr Mrs Nandivada Putalibai |

"INTLO PORU, VEEDHILO HORU" — TELUGU DRAMA

Paritcipants:

| | | |
|---|---|---|
| Bhramaramba | : | Mrs Lakshmi Vanguri |
| Baby | : | Mrs Madhavi Vemuri |
| Sri Lakshmi | : | Mrs Lakshmi Bandaru |
| Jaya | : | Mrs Mangala Gouri Manikonda |
| Prameela | : | Mrs Manorama Tadepalli |
| Subhadra Srinivas | : | Mrs Vijaya Chalikonda |

| | | |
|---|---|---|
| DIRECTION | : | Mrs Vijaya Chalikonda |
| | | Mr Sankara Rao Polepalli |
| MUSIC | : | Dr K.V.R. Chari |

| | |
|---|---|
| FELICITATIONS TO THE ARTISTS | Dr Nandivada Krishnamurthy |
| VOTE OF THANKS | Dr Rajarao Bandaru |

WE THANK MR. MADHU PULIJAAL OF SAMBROSO DRINKS OF NEW YORK, FOR HAVING DONATED THE PROCEEDS OF THE SALE OF 96 BOTTLES OF MANGO JUICE DURING THE UGADI FUNCTION ON APRIL 16, 1988.
--- TFAS.

తెలుగు కళా సమితిలో చేరండి -
తెలుగు సంస్కృతి రక్షణ చేయండి.


(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901



NEWLY OPENED

CHAND PALACE

CHAND PALACE
EXOTIC INDIAN CUISINE
79 Washington Street • Morristown, New Jersey
(201) 539-7433

Buffet & Ala Carte Luncheon
Private Banquet Room For Up To 35 People
Catering
DAILY LUNCHEON & DINNER SPECIALS
Seafood, Vegetarian & Meat Dishes prepared with mild, medium or hot spices. Enjoy authentic Indian tandoori entrees brought sizzling to your table from our charcoal clay oven.

*Bring your own wine*

Open for Dinner 7 Days 5 p.m. to 10:30 p.m.
Lunch Monday thru Saturday 11:30 a.m. to 2:30 p.m.

**తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాదికి నిర్వహించిన మినీ కథల పోటీలో**
**300 రూపాయిల బహుమతి పొందిన రచన**




సమయం తొమ్మిది గంటలు కావస్తోంది.

ఆ రోడ్డు మహా సందడిగా వుంది, స్కూళ్ళకి, కాలేజీలకి, ఉద్యోగాలకి వెళ్ళే వాళ్ళతో. నిండు గర్భిణిని తలపింపచేస్తున్న ఒకటవ నంబర్ బస్సు 'జ్యోతి బిల్డింగ్స్' దాటుతోంది.

బయట చూసేవారికి అది నిండుగా కనపడుతోందే గాని దాన్లో జరుగుతున్న అలజడి మాత్రం తెలియట్లేదు. కారణం-లోపల ఎంత గొడవ జరుగుతున్నా బస్సు తన గమనాన్ని ఆపడంలేదు.

యంత్రం... బస్సనేది యంత్రం. దానికి పట్టక పోవడంలో ఆశ్చర్యం లేదు. కానీ దాన్ని నడుపుతున్న వాడు- మనిషి. దాన్లో ప్రయాణం చేస్తున్నవారు- మనుషులు. ఇంత మంది మనుషులున్న ఆ బస్‌లో జరుగుతున్న చెడుని ఆపడానికి ఒక్కళ్ళకి ... ఒక్కళ్ళకి దమ్ముల్లేవు.

అందులో... ముసలీ, ముతకతో పాటు యువకులు కూడా... భావి భారత దేశానికి ప్రతినిధులు కూడా వున్నారు.

అన్నిటికన్నా ఆశ్చర్యం – రక్షకభటులు కూడా వున్నారు అందులో. అయినా వారికి కూడా దాన్ని ఆపడానికి ధైర్యం చాలడంలేదు. ఇంతమందిని ఒకేసారి భయపెట్టే నిరాటంకంగా ఆ పని సాగిస్తున్నవారు టెర్రరిస్టులు కాదు... డెకాయిట్స్ అంతకన్నా కాదు.

ఆఫ్ట్రాల్ ఇద్దరు మామూలు మొగపిల్లలు. నిండా ఇరవై రెండు దాటని మొగవాళ్ళు. వాళ్ళకున్న పెద్ద ఎస్సెట్ అల్లా వాళ్ళు కాలేజీ స్టూడెంట్లు అవడమే.

కేవలం ఆ కారణం వల్లనే ఏమంటే ఏమొస్తుందో అనే భయంతో నోరుమూసుకు కూర్చున్నారు అక్కడి వారు.

కేవలం ఆ కారణం చేతనే పోలీసులు కూడా కిమ్మనకుండా కూర్చున్నారు. ఏమన్నా అంటే మళ్ళీ విద్యార్థులంతా కలసి సమ్మె చేయరూ... బాప్‌రే. అదే భయం అందరిలోను.

వాళ్ళ అల్లరికి బలైపోతున్న బలిపశువు 'జ్యోతిర్మయి' అనే పిల్ల. ఆడపిల్ల. తెలుగు ఆడపడుచు. 'సైల్లా' కాలేజీలో డిగ్రీ చదువుతోంది.

"ఛ! ఈ దేశంలో ఆడపిల్లగానే కాదు, అందంగా కూడా పుట్టకూడదు" అని రోజూ అనుకోవలసి వచ్చేంత అందమైనది, ఆకర్షణీయమైనది. మధ్యతరగతికి చెందడం కూడా ఆమె పరంగా ఇంకో శాపం.

వెనక నుంచి ఆ ఇద్దరూ విసురుతున్న అశ్లీలమైన పదాలతో కూడుకున్న మాటలు, పాటలూ వినబడుతూ వున్నా, అవి తన గురించే అని తెలిసి కూడా నోర్మూసుకుని, తలవంచుకుని కూర్చోవలసి వచ్చిన తన దుస్థితిని తల్చుకుంటూ విపరీతమైన అవమానంతో బస్‌లోంచి దూకేద్దామా అని అనిపిస్తోంది ఆమెకి.

"టికెట్, టికెట్" వచ్చిన కండక్టర్‌కి "సైల్లా" అంటూ చిల్లర అందించింది.

వెంటనే వెనుక నుంచి రెండు చేతులు తోసుకుంటూ ముందుకు వచ్చాయి. "మాకూ సైల్లాకే" అంటూ వెకిలిగా నవ్వాయి వాట తాలూకు కంఠాలు.

ఆ చూపులు తన్ని గుచ్చుతున్నా కూడా తనని కాదన్నట్టుగా అలాగే నిలబడి వుంది జ్యోతిర్మయి.

బస్ లోంచి ఇద్దరు దిగితే పది మంది ఎక్కుతున్నారు. ఫుట్‌బోర్డ్ మీద కూడా నుంచుని జనం ప్రయాణం సాగిస్తున్నారు. ఉక్క, దానికి తగ్గట్టుగా స్పీడ్ బ్రేకర్స్ వచ్చినప్పుడల్లా అదేపనిగా మీదపడి పోవడానికి ట్రై చేస్తున్నాడు వెనకతను.

ఈ అల్లరి భరించలేకపోతోంది జ్యోతిర్మయి. దుఃఖాన్ని ప్రయత్నపూర్వకంగా ఆపుకొంటోంది. కంఠంలో ఆపి వుంచిన దుఃఖానికి నరాలు తెగిపోతాయా అన్నట్టుగా వుంది ఆమె స్థితి. ఆమెకి ఎక్కడో చదివిన వ్యాసం తాలూకు కొన్ని పంక్తులు గుర్తొచ్చాయి. నేటి స్త్రీకి తప్పనిసరిగా కరాటే, ఝూడో లాంటి విద్యలు వచ్చి తీరాలని, ప్రతి స్త్రీ విద్యతోపాటు తప్పక ఇవన్నీ నేర్చుకుని తీరాలని సమర్థిస్తూ ఎవరో రాసిన ఆర్టికల్ అపుడు చదివి, "ఆ... ఏం నేర్చుకోవాల్లే" అని కొట్టి పారేసింది. కానీ ఇప్పుడు అనిపిస్తోంది, వాటి అవసరం చాలా వుంటుందని.

వెధవ పాట ఒకటి పాడుకుంటూ మీదకి వస్తున్న అతని స్పర్శకి కంపరంగా ముందుకు జరిగింది. ముందర కూడా ఏ మాత్రం స్థలం లేక అలాగే నిలబడింది. ఏదో సినిమాలో హీరో ఎంతో అశ్లీలమైన పదాలతో వర్ణిస్తూ తన బెటర్‌హాఫ్‌ని పొగుడుతున్న పాట ఒకడు పాడితే దానికి నోటితో మ్యూజిక్ సమకూరుస్తూ ఒకడు కాలు ముందుకు చాపి సున్నితంగా (అనుకుని) రుద్దుతున్నాడు. బస్ ఇచ్చిన చిన్న కుదుపుకి అదే సందు అన్నట్టుగా ఒక్కసారిగా జ్యోతిర్మయిని అంటుకుపోయాడు వెనక వాడు. అతని చెయ్యి ఆమె భుజాన్ని నొక్కి పట్టింది. నోటితో పిచ్చి చప్పుడు ఒకటి చేసి వెనక్కి సర్దుకున్నాడు మళ్ళీ.

చుట్టూ ఉన్నవాళ్ళు టికెట్ లేకుండా సినిమా చూస్తున్నట్టుగా కొంతమంది, బాధగా కొంతమంది అలా చూస్తునే వున్నారు, కానీ తమకెందుకులే అన్న భావం ప్రతి ఒక్కళ్ళలోను కనపడుతోంది. పైగా భయం.

అప్పుడే అనుకోని విధంగా అక్కడొక చిత్రం జరిగింది. బస్‌లోని జనమంతా గుడ్లప్పగించి అటువేపే చూస్తుండిపోయారు.

'ఫట్'మని ఆ యువకుడి చెంపను ముద్దుపెట్టుకున్న తన చేతిని వెనక్కి తీసుకున్నాడు ఆయన. ఒక చేతిని బలంగా ఉపయోగించడంవల్ల రెండో చేతి మీదే శరీరం అంతా మోపి వణుకుతున్న కర్రని అదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తూ, జారిపోతున్న కళ్ళ అద్దాలని సరిజేసుకుంటూ, 'ఊ... కానీ, ఇంక పోనీయ్ బస్‌ని' అన్నట్టుగా డ్రైవర్‌కి సైగ చేస్తున్న వృద్ధుణ్ణి చూసి అక్కడి వాళ్ళకి నోట్లోంచి మాట రాలేదు. ఆయన అంతకు ముందర స్టేజ్‌లోనే బస్ ఎక్కాడు. ఉన్నట్టుండి అక్కడిదాకా ఎలా వచ్చాడో!

చిన్న శబ్దంతో బస్ మళ్ళీ బయల్దేరబోయింది. కానీ హఠాత్తుగా రెండు మూడు ఎముబోతులు ఒక్కసారిగా అరిచినట్టైన శబ్దానికి ఇంజను ఆఫ్ చేసి వెనక్కి తిరిగి చూశాడు డ్రైవర్.

యువకులిద్దరూ వృద్ధుడి చొక్కా పట్టుకుని విసురుగా లాగుతూ అడుగుతున్నారు "ఏరా... ముసలాడా. బతకాలని లేదా. ఎంత ధైర్యం. అయినా నిన్నేం చేశాం... రే" అంటూ చెయ్యెత్తిన అతని చేతికి తన చేతి కర్రని అడ్డం పెడుతూ,

"నువ్విందాకట్నించీ ఆ అమ్మాయి పాదం అనుకుని నా పాదాన్ని ఒకటే నలిపేస్తున్నావ్. నా పాదాన్ని నలిపే హక్కు నీకెవడిచ్చాడోయ్"-నింపాదిగా అన్న ఆయన మాటలకి అప్పటిదాకా జరిగినదంతా మర్చిపోయి ఒక్కసారిగా పెద్దపెట్టున నవ్వేశారు అందరూ. ఆక్కడ్నించి

# చెప్పిండ్రిముద్దాలు — డెల్

"నీ చిన్ని నవ్వు నన్ను చిత్తు చిత్తు చేస్తోంది."

తాను వ్రాసిన కవితకి నిజమైన అనుభూతిని ఆ క్షణంలో పొందాడు యువకవి నరేంద్ర. కారణం– అరగంట నుంచీ అతడి తంటాల్ని గమనిస్తున్న 'ఆమె' అతడికేసి తిరిగి చిన్నగా నవ్వడమే!

మెస్ మూసివేసే టైమ్ అయిపోవస్తున్నా భోజనానికి వెళ్ళకుండా ఆమెనే చూస్తూ బస్టాండ్‌లో వుండిపోయాడు ఆ కుర్ర లెక్చరర్.

అతడి అంచనాలు ఆమె గమ్యానికి అందడంలేదు.

ఎన్నో బస్‌లు వస్తున్నాయి. కాని వచ్చిన ప్రతి బస్సూ ఆమె లేకుండానే వెళ్ళిపోతోంది. చేతిలోని మాగజైన్‌లోకి చూస్తూ ఇంకోసారి నవ్విందామె.

"పాలపుంత"

ఆమె పలువరసని చూసి గొణుక్కున్నాడు.

శీతాకాలపు చలిగాలి రివ్వున కొడ్తోంది. ఎగిరెగిరి పడ్తూన్న ముంగురుల్ని ఎడం చేత్తో పైకి తోసుకుంటూ, వయ్యారంగా పైటని సర్దుకొందామె.

"దాహం"

కట్టుకొన్న చేతుల్ని మరింత గట్టిగా బిగిస్తూ గొణిగాడు.

పెళ్ళిచూపుల పేరిట నరేంద్ర ఎందరో అమ్మాయిల్ని చూశాడు. చదువుకున్నవాళ్ళలో అందం తక్కువయింది. అందం వున్నచోట చదువు లేదు. అందం, చదువు వున్న అమ్మాయిల్లో తెలివితేటలు కరువయ్యాయి.

అతడికి కావాల్సిన అన్ని అర్హతలూ వున్న ఒకామె తాను తెలుగు లెక్చరర్‌ని పెళ్ళిచేసుకోనని ఖచ్చితంగా చెప్పేసింది.

విసుగెత్తిన అతడి తల్లిదండ్రులు తగ్గ పిల్ల కనబడ్డాకనే తమకి తెలియచేయమన్నారు. అప్పట్నుంచీ ఖాళీ దొరికినప్పుడల్లా అమ్మాయిల వేటలో పడ్డాడు నరేంద్ర.

అందంలో అతడి కావ్య నాయికా లక్షణాల్ని గల్గి వుందామె. అందుకే ఆకలిని కూడా మర్చిపోయి ఆరాధనలో మునిగిపోయాడు.

"ఎంత స్వచ్ఛమైన అందం! చూసేకొద్దీ చూడాలనిపించే ఈమె దేవకన్యా? ప్రకృతి పిల్లా?" ప్రక్కకి తిరిగి ఒక ఓరచూపును విసిరినట్టే విసిరి వెనక్కు లాగేసుకొందామె.

"వెన్నెల్లో మెరుపులు"

తాపాన్ని ఆపుకోలేక కొంచెం పెద్దగానే గొణిగాడు.

"అబ్బే రైన్ (వర్షం) రాదండీ!" అతడితో మాట కలపాలని, ప్రక్కనే నిలబడ్డ ఓ సేల్స్ రిప్రజెంటేటివ్ అన్నాడు.

ఇహంలో కొచ్చిన నరేంద్ర అతడికేసి తిరిగి ఒకసారి నవ్వేసి, తనని ఎవరైనా గమనిస్తే బాగుండదని అక్కణ్ణుంచి కదిలాడు.

ఈసారి ఆమెకి ఎదురుగా పది అడుగుల దూరంలో నిలబడ్డాడు నరేంద్ర. ప్రక్కనే వున్న చేపల బుట్ట వాసన వేస్తున్నా, చుట్ట కంపు కొడ్తున్నా అతడు అక్కడ్నుంచి కదల్లేదు.

[illegible] ఆమె పూర్తిగా, స్పష్టంగా కనబడటమే కారణం.

నరేంద్రకేసి నిర్లక్ష్యంగా చూసి, మెడను పావుకొంది ఎడంచేత్తో సుతారంగా ఆమె.

"నగలు ధరించడానికి భయపడే నగర సౌందర్యమా ఆమెది?" ముక్కుకు కర్చీఫ్ అడ్డెట్టుకొని ఆలోచిస్తున్నాడు ఆమె కేసి చూస్తూ.

"సృష్టికర్త తీర్చిదిద్ది కాబోయే భార్యను తన కళ్ళముందు నిలబెట్టాడా? అరె– అలా పెదవి కొరక్కు. ఎంత 'నీది' అయితే మాత్రం, అంత అందమైన పెదవిని బాధిస్తావా చెలీ!"

బెదురు చూపులతో అరక్షణంపాటు తలని గిరున త్రిప్పి చుట్టూ చూసింది ఓసారి.

"భూకంపం! తలలోని మల్లెలన్నీ వణికిపోతున్నాయ్!"

అతడి ఆలోచనలు అలా సాగిపోతూనే వున్నాయి.

"తన కలల్లోని మొన్నటి ముగ్ధ, నిన్నటి సింగారాల సుద్ద ఈమేనా?"

ఆమె హేండ్‌బాగ్‌ని సర్దుకొని అతడికేసి అడుగు లేసింది.

గుండె దడ, దడ మంటూండగానే ఆ అడుగుల్ని లెక్కిస్తూ ఇంకా భావుక హృదయంతోనే ఆలోచిస్తున్నాడు.

'నేటి వయ్యారాలకి వియ్యపురాలా ఈమె?'

"ఉప్పు సేపలెల్లా ఇత్తన్నావమ్మా!"

అదిరిపడ్డాడు నరేంద్ర ఆమె అడిగిన తీరు చూసి.

'ఛ! ఛ! అయినా తనది ఇంత చీప్ టేస్టా? మట్టి అంటిన మాణిక్యం తనకెందుకు?' ఆలోచనలతో అప్పటికే బస్టాండు నొదిలేశాడు నరేంద్ర. ఆ పూటకి అరటిపళ్ళే అతని ఆహారం.

'మెట్రిక్ డింకీలు కొట్టి కూడా, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌లా వెలిగిపోయావ్ ఈ కాస్సేపూ. పదహారణాల ఓ తెలుగుపిల్లా! నీ కిలాంటి తెలివితేటలున్నందుకు నవ్వనా? ఏడ్వనా?' ముందునుంచీ వాళ్ళని గమనిస్తున్న ఆ సేల్స్ రిప్రజెంటేటివ్ మనసులోనే వాపోయాడు.

రేటు అడిగి ఏమీ పట్టనట్టుగా వెళ్ళిపోతున్న ఆమెకేసి ఆశ్చర్యంగా చూసింది చేపలమ్మే అవ్వ.

అల్లరిగా తనలో తాను నవ్వుకొంటూ అప్పుడే వచ్చిన బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ కేసి నడిచింది మిస్. నిర్ణయ, ఎమ్.ఎ. (సైకాలజీ) ●

(7వ పేజీ తరువాయి).

అందరి నోళ్ళకీ ఒకేసారిగా పక్షవాతం వదిలింది. అందరూ మనిషికోమాట అనడం మొదలుపెట్టారు.

ఎదురు మాట్లాడితే తమ మీదకే వస్తుందేమో అని అక్కడే దిగి చదుముకుంటూ వెళ్ళిపోయారు మిత్ర ద్వయం.

బస్ కదిలింది. విశాలమైన జ్యోతి కళ్ళు ఆయన వేపు గౌరవంగా చూస్తూ వర్షిస్తున్నాయ్.

"థాంక్సండీ తాతగారూ... వాళ్ళిద్దరూ ఇందాక ఋన్నుంచీ అల్లరితో చంపేస్తున్నారు. మాళ్ళేకపోతున్నాం వాళ్ళ అరాచకం..." పక్కనే వున్న అతను అన్నాడు ఆయనతో.

"మరి చూడక ఏం చేస్తారు. మీరు అంత చేతకాని దద్దమ్మలు అయినప్పుడు చూడక తప్పదు-మీకు. ఛ! ఎంత చచ్చుతనమయ్యా మీలో! తాతనయినా నేనే నయమే మీకన్నా. వాడి అరాచకం మాళ్ళేక అబద్ధం చెప్పయినా వాడి చెంప వాయగొట్టాను. నాకంటే ఎలాగూ శక్తి లేదు వాడితో కలియబడడానికి, మరి మీరేమయిపోయారు. ఇంతమంది యువకులు చచ్చు దద్దమ్మల్లాగ కూర్చోవడానికి సిగ్గులేదు?

అంటే మీ అక్కో, చెల్లెలో, భార్యో కాదనే కదా మీ ఉద్దేశ్యం. రేపు మీ వాళ్ళకీ ఇదే ప్రోబ్లం ఎదురైతే...? చీ, నా అనేది లేకుండా సమస్యల్ని ఎదుర్కోవడం అనేది ఎప్పుడు తెలుసుకుంటారో, అసలు తెలుసుకుంటారో లేదో ఈ తరం" గట్టిగా అంటూ బాధగా నుదురు కొట్టుకుంటూ, గొణుక్కుంటూ వుండిపోయారు ఆ తాతగారు.

పశ్చాత్తాపంతో అక్కడున్న చాలా మంది తలలు క్రిందికి వంగాయి.

అందులో కొన్ని తలలు అప్పుడే ప్రతిజ్ఞ కూడా చేశాయి "తప్పకుండా మీ బాట అనుసరిస్తాం తాతగారు" అని. ●



ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

## తెలుగు కళాసమితి న్యూజెర్సీవారి

# 1988 విభవ ఉగాది మినీ కథల పోటీ ఫలితాలు

తెలుగు కళాసమితి న్యూజెర్సీవారి ఉగాది మిని కథల పోటీకి సుమారు పదిహేనువందలకు పైగా కథలు వచ్చాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. ఈ పోటీకి న్యాయ నిర్ణేతలుగా ఆంధ్రజ్యోతి సచిత్రవార పత్రిక సంపాదక వర్గంతోపాటు శ్రీయుతులు స్మైల్, ఘండికోట బ్రహ్మాజీరావు, ప్రసాదార్కె వ్యవహరించారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. ఈ పోటీకి వచ్చిన కథలలో కొత్త రచయితలు బాగా వైవిధ్యం కల రచనలు చేశారు. సామాజిక దృక్పథం, సామాజిక చైతన్యం యువ రచయితలలో బాగా వున్నట్టు కనిపిస్తోంది. సామాజిక స్పృహ పేరిట మూసపోసినట్లు వుండే భయంకరమైన యితివృత్తాలకు కాలం చెల్లిందని యీ రచయితలు చక్కగా రుజువుచేశారు. వీరికి మా అభినందనలు.

### 12 కథలకు 12 x 300 - రు. 3,600

1. అసంతృప్తి -ఆర్. సత్యానందం, అద్దంకి
2. చరిత్ర -శశిధర్, బెంగుళూరు
3. కొంతమంది యువకులు -అమళ్ళదిన్నె పద్మజాశర్మ, అనంతపురం
4. ట్రంకుపెట్టె -కొండా కుసుమకుమారి, మచిలీపట్నం
5. దొంగ ముద్దు -'ఆశ్లేష' ఎం.వి. సుబ్బారావు, భీమవరం
6. కంకులదొంగ -కాసీ పల్లె వెంకటసుబ్బారెడ్డి, కావలి
7. జవాబు లేని ప్రశ్న -రామస్వామి, విశాఖపట్నం
8. ఆత్మవిశ్వాసి -ఎ. సువర్ణ, బెంగుళూరు
9. దెబ్బకు దెబ్బ -ఎ. రామలక్ష్మి, వనపర్తి
10. సామభూతి -న్యాయపతి కమలారాంజీ, బరంపురం
11. ఒక్క బొచ్చు -పెనుమాక నాగేశ్వరరావు, గుంటూరు
12. స్పందన -పీసపాటి.చంద్రశేఖర్, కాకినాడ

### ఆరు కథలకు 6 x 150 - రు. 900

1. బొట్టు -ఎస్. రహ్మత్ బాషా, రాయచోటి
2. అజాతశత్రువే అలిగిననాడు -పి. వెంకట్రామిరెడ్డి, అగ్రికో తిరుపతి
3. రెండు తోకల పిట్ట -మధు, ఎస్.పి., హైదరాబాద్
4. మందు -పాటిబండ్ల రజని, తిరువూరు
5. ఇది కథ కాదు -కొల్లూరు కోటేశ్వరరావు, మద్రాసు
6. కాకి -ఇంగువ అన్నపూర్ణ, హైదరాబాద్

### 50 రూపాయిల బహుమతి పొందిన కార్టూనిస్టులు

1. సదానంద, పాకాల 2. కృత్తిక, మద్రాసు 3. పి. సాయికృష్ణ, కోపూరు 4. దేవి, విజయవాడ
5. కాటూరి, నూతక్కి. 6. రాగతిపండరి, విశాఖ 7. శివ్, గన్నవరం 8. పద్మావతి, విజయవాడ
9. శ్రీనివాస్, తెనాలి 10. పి. సాయికృష్ణ, కోవూరు 11. బొమ్మన్, ఏలూరు 12. ఎ.వి.ఎం., విజయవాడ

* ఈ కథలను వరుస క్రమంలో ప్రకటిస్తాము. ఈ ప్రకటన కాక మరే ఉత్తరాలు బహుమతి గ్రహీతలకు వ్రాయడం లేదు. కార్టూన్ విజేతలకు, కథలకు బహుమతులు పొందినవారికి వారి వారి బహుమతుల మొత్తాలు తెలుగు కళాసమితి, న్యూజెర్సీవారి నుంచి అందగానే వెంటనే పంపించే ఏర్పాట్లు చేస్తాము.

ఈ పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథల జాబితా తర్వాత ప్రకటిస్తాము.

—ఎడిటర్.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను




## ప్రొడ్యూసర్ స్వగతం

ఏల్చూరి విజయరాఘవరావు

సినిమా తీయడం కన్నా
ఈ రోజుల్లో
'సినిమా' వేయించుకోడం
'హాయ'ని
తెలిస్తేమా బోట్ల కెంత
తెరిపిగా వుండేదో!

కాళిదాసైనా
కార్ల్ మార్క్సయినా
చిత్రసీమలో పొరపాటున
స్థిరపడి బతకాలంటే
కామసూత్రం పాటలతో
కథరాసి తీరాల్సిందే!

రామాయణమైనా ప్రేమాయణమైనా
'లొకేషన్'లో
'వెకేషన్' ఛాన్సుకు
షూటింగ్ రోజూ
వూటిలోనే!

'శివుడూ — పార్వతి' గానీ
'షీరీ — ఫర్హాద్' గానీ
'రొమాన్స్ సీన్' రక్తి కోసం
'రోమియో — జూలియట్' డ్రస్‌లో
పట్ట పగలు చెట్ల చుట్టూ
పార్క్‌లో చక్కర్లు గొడుతూ
పాట పాడి తీరాల్సిందే!

అక్కడిదిక్కడా
ఇక్కడిదక్కడా
అతుకుల బొంతైనా సరే
ఆపద్బాంధవుడు
వెంకటాచలపతి
అనుగ్రహిస్తే
మరి చూస్కో!

[మొదటి పిక్చరే
మోతమోగి]
నరక యాతనతో నైనా
నల్ల మార్కెట్లో
టిక్కెట్లు దొరక్క
'పేవ్ మెంట్ డ్వెల్లరే
మర్నాడు
'పెరియ' డైరెక్టర్‌గా
చలామణీ కావచ్చు!

జీవితంలో అతను
"జీరో" అయినా
"హిట్టు" యితే
"హీరో" వాడే!

సతీ సావిత్రి లాంటి
పతివ్రతలు కూడా నేడు
వారవనితల్లా
వయ్యారంలేందే
తారలవడానికి
తావు లేదంటున్నారు!

"ఇడ్లీ — దోశ"
"పప్పు — పులుసు"లా
ఇద్దరి 'జంట' లేందే
ససేమిరా
సాగదు మరి నాటక మిక్కడ!
సంగీత నిర్దేశకులకు
విదేశాల 'రెడీమేడ్' ట్యూన్లు
విరివిగా వాడకపోతే
విడాకులే వీళ్లకు మరి
విలువైన సినిమా రంగంతో!

ప్రొడ్యూసర్ భాయ్!
నువ్వు పోకుండా బ్రతకాలంటే
"సెక్స్ — క్రైమ్ — సస్పెన్స్ — డిస్కో"
'బాక్సాఫీసు'కు
భరత వాక్యం చేస్కో.

మందలుగా ప్రేక్షకులు గుమికూడి
వందలుగా సోదరీమణులున్నా
వడివడిగా,
'హీరోయి'న్ను విడదీసి
వాన కురిపించి
వొళ్ళంతా తడిపేసి
చాటంత ముఖంతో 'విలన్'
ఆ 'షాట్'ను ఆనందిస్తుంటే
వీరుడిలాగా
'హీరో'
'విలన్' మీద దూకి — వాడ్ని
'డిష్షూం' 'డిష్షూం' అంటూ
దిమ్మదిరగ కొట్టి కొట్టి
'డియరెస్ట్'ను బాహువుల్లో
'నియరెస్ట్'గా లాక్కోమను.

"నల దమయంతి"
పిక్చరైనా సరే
'నాచ్' — 'గానా' — 'క్యాబ్రే'
వెయ్.
సీదాగా చేస్తారిలా
సినిమాల్లో దిగ్గజాలు!
చెబుతూ పోతుంటే
ఇవి
చాట భారతం లాంటి
నిజాలు!
ఖర్మం జాలక
తెర మీద మళ్ళీ
కాలు పెట్టదలుచుకుంటే
నీవు
ముక్కంటి నడిగినా సరే
"ముక్తి మార్గ మిదే"
నంటాడు!!

లలితా, నాకే గనక షాజ్‌హాన్ కున్నంత సంపద వుంటే, నీ పేర లలితా మందిర్ అని కట్టించి, రోజూ పూజచేసేవాడిని - అన్నాడు రవి.

'ఇంటివాడినయేందుకు ఇల్లు ఒకటి వుండాలి గనక, లోన్‌కి అప్లయిచేసి,ఆ యిల్లు నాపేర పెట్టు, పెళ్లిచేసుకుందాం' అన్నది లలిత సింపుల్‌గా.

—కె రామకృష్ణ, రేపల్లె

INVESTMENT MANAGEMENT

STOCKS, BONDS & OPTIONS

**DISCOUNT BROKER**



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**
100 WALL STREET, 21st Floor, New York, New York 10005
**800-221-2889 MURTY 212-747-5018**
MEMBER, NASD / SIPC

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING

AGENCY

SUITE 1412,1 Hanson Pl
BROOKLYN,N.Y.11243

(718) 622-4300

LAKSHMI PALACE
*********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL. 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

## TELUGU JYOTHI'S QUESTIONS OF THE MONTH

K.V.RAO 

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions, and provides answers elsewhere in this issue.

This months's subject, is, about medicine. Most of the questions are easy and you should be able to answer most of them easily.

1. Who built the first hospital?
2. Who invented the first clock to time pulse?
3. Which three diseases are considered as "silent" and yet deadly diseases?
4. Who developed the ABO blood grouping system?
5. Who coined the word "antibiotic"?
6. In the middle ages, this group of craftsmen, bled, cupped, leeched, gave enemas, pulled teeth and performed minor surgeries even. Who are they?
7. This tumor once often seen only in Africa snd Mediterranean countries, is presently seen often with the deadly AIDS. Which is the tumor?
8. Who discovered the clinical thermometer?
9. What happens when one's blood alcohol level goes up beyond 0.3%?
10. Which was the first human organ to be transplanted?
11. This vector prefers adults to children, men to women, dirty to clean, light to dark, and warm to cold. Which is the famous pest?
12. Who "discovered" Penicillin?
13. Which American invented the "matching grant" system for the hospitals?
14. Aristotle thought that women and men had different number of teeth. Was he correct?
15. Shakespeare thought this organ was the seat of all passions. Which organ was that?
16. World Health Organisation declared that mankind has been eradicated of small pox. When?
17. Which two factors are responsible for increased numbers of cancers of modern life?
18. Who discovered the method of measuring of blood pressure in humans?
19. This is a common ailment amongst tennis players, baseball pitchers, golfers, nursemaids and many other professionals who use their arms extensively. Which one?
20. The "net worth" of the human body has gone up over the years. Can you guess how much?

Answers on page no.............. 33

BANK OF BARODA

**We bring you 78 years of service. Dedication and Experience...**
**...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

**Services:**
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

# కళ్ళతో చూసేదంతా నిజమేనా??? ....."మదన్రావ్", న్యూజెర్సీ.

అనగనగ ఒక ఊరు. ఆ ఊరి పేరు రంభాపురం. క్రిందటి వేసవిలో నేనూ, నా ఫ్రెండు రామయ్య చౌదరి కలిసి వాడి పెళ్ళి చూపులకని ఆ ఊరికి వెళ్ళాం. స్టేషన్లో దిగ్గానే ఎడ్లబండో, గుర్రపు బండో వస్తుందనుకుంటే, చక్కగా గ్లాస్ వాష్, వాక్సు చేయించుకుని, ధగధగా మెరుస్తూ టొయోటా కరోలా ఎదురైంది ఫ్రెష్‌గా ముస్తాబైన పెళ్ళి కూతురిలా. కారులో వెళ్తూ, దారిలో, "ఏరా రామయ్య శాస్త్రి, ఎలా ఉంది ఈ ఊరు?" అడిగాను మా వాణ్ణి మట్టిరోడ్డు మీదున్న దుమ్ములేస్తుంటే.

"మిస్ అమెరికా స్విమ్మింగ్ సూటేసుకుని బందరు బురద కాలవలో ఈత కొట్టడానికి వచ్చినట్లుందిరా రామయ్య చౌదరీ" కారు గురించి చెప్పాడు ఊరి గురించి అడుగుతే.

ఇదంతా వింటున్న కాబోయే బావమరిది (అయితే మావాడికి లెండి) "మీ పేర్లేమిటి? కన్ఫ్యూజింగ్ గా ఉన్నాయి" అన్నట్లు చూశాడు. "ఏం లేదండీ! మేమిద్దరమూ, మా నామాంతరాలు ఎక్స్చేంజ్ చేసుకుని మాట్లాడుకుంటూంటాము. మాది నిక్కర్ల స్టేజినుంచి దోస్తీ. మా రామయ్య చౌదరిని నేను శాస్త్రీ అని పిలుస్తాను. అలాగే వాడు నన్ను చౌదరీ అని పిలుస్తాడు. అందువల్ల చాలామంది నా పేరు రామయ్య శాస్త్రి అయినా నన్ను రామయ్య చౌదరీ అని, మావాడు రామయ్య చౌదరి అయితే వాణ్ణి రామశాస్త్రి అని అనుకుంటూంటారు". **అన్నాను**. దానికితోడు నేను అయిదడుగుల తొమ్మిదంగుళాలు. చామన ఛాయ, ఉంగరాల జుట్టు. ప్లేబోయ్‌లా వుంటాను పెళ్ళయినా అని కొందరంటూంటారు. మా చౌదరిగాడేమో అయిదడుగుల అయిదంగుళాలు. పచ్చగా ఉంటాడు.

గత పదేళ్ళలో రియల్ ఎస్టేట్ విపరీతంగా పెరగడంతో, భూస్వాములంతా మిస్టర్ కుబేరులయిపోయారు. అందుకని కాబోలు, రంభాపురం బురదాపురంలా అన్పించినా, పెళ్ళికూతురు వాళ్ళిల్లు మాత్రం ఏ దేశం స్టాండర్డ్సు చూసుకున్నా, ఇంద్ర భవనంలా అనిపించింది. ఊరికి కరెంటు సరిగా లేకపోయినా, వాళ్ళింటికి మాత్రం జనరేటరు ఉంది. అన్నీ ఎయిర్‌కండిషన్డ్ రూమ్సు. టబ్ బాత్. కడప టైల్సు, అమెరికాలోని ఇటాలియన్ టైల్స్ కన్నా బాగున్నాయి.

పరిచయాలు, టిఫిన్సు అయ్యాయి. ఇంకా పెళ్ళికూతురిని చూపించలేదు వాళ్ళు. మావాడి తొందర కన్పిస్తోంది ముఖంలో. ఇంతలో జగమునంత చౌదరిగారు ఆహ్వానిస్తున్నారు రమ్మని మమ్మల్నియింకో మంచి డెకరేటెడ్ రూములోకి తీసుకెళ్ళారు. అనంత చౌదరిగారు అమెరికాలో సివిల్ ఇంజనీరింగులోనూ, సైకాలజీలోనూ డబుల్ పి.హెచ్.డి తీసుకుని, పదేళ్ళు కార్పొరేషన్ లో పనిచేసి, ఇండియాకు వచ్చి స్థిరపడ్డారట. ఆ పిల్లకు వరుసకు మేనమామ అవుతారట

"వెల్కం డాక్టర్ శాస్త్రి, అండ్ డాక్టర్ చౌదరీ! ల్యాండ్ ఆఫ్ రియాలిటీస్ నుంచి ల్యాండ్ ఆఫ్ ఇల్యూజన్స్ కు వచ్చారు. మామూలుగానే ఎవరికైనా చాలా పరిస్థితుల్లో నిజం చూసినా, నిజం తెలియదు. అలాంటిది మీరు అమెరికానుంచి వచ్చారు కాబట్టి, అమెరికా ఇండియా కాంట్రాస్టువల్ల ఈ భ్రమ మీకు యింకా ఎక్కువగా కన్పిస్తుంది. రెండు నిముషాల్లో మీకే విషయం డెమాన్స్ట్రేట్ చేసి చూపిస్తాను. ... ఈ క్రింది ఫిగర్ చూడండి!




ఇందులో AX, AY లలో ఏది పెద్దదిగా కన్పిస్తుందో చెప్పండి", అనంత చౌదరి గారడిగారు.

"AY కంటే AX పెద్దది" అని యిద్దరం బల్లగుద్ది ఒకేసారి చెప్పాం.

"కాదు. కళ్ళతో చూసేదంతా నిజం కాదు. కొలిచి చూడండి" అని స్కేలిచ్చారు అనంత చౌదరి గారు.

"రెండూ ఒకే సైజు" మళ్ళీ యిద్దరం కోరస్.

"కరెక్ట్! ఇప్పుడు చూడండి. మా అమ్మాయి తెల్లగా వుంటుంది, చక్కని చుక్క అని చెబ్తే, అది నిజమే అయినా మీకిప్పుడు నిజంలా అన్పించదు. ఇలా సూటిగా మాట్లాడుతున్నానని మా అంటే కోపం తెచ్చుకోనక్కరలేదు. ఎందుకంటారా? ఫర్ ఎగ్జాంపుల్, ఇందులో చూడండి,




"ఈ సెంటర్ సర్కిల్స్‌లో 'B' సర్కిలు చిన్నదా? లేకే 'C' సర్కిలు చిన్నదా?" మళ్ళీ ప్రశ్న వేశాడు అనంత చౌదరి గారు.

"B" సర్కిలే చిన్నది". అని గంట కొట్టినట్లు ఇద్దరం చెప్పాం మళ్ళీ.

"కాదు" అన్నారు అనంతంగారు మళ్ళా. వెంటనే స్కేలు మా చేతికి వచ్చింది. రెండు సర్కిల్స్ డయామీటర్స్ కొలిచి చూశాం. మళ్ళీ ఒకటే సైజు. (తరువాయి 13వ పేజీలో)


**Livingston Pediatrics**
(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSWICK
NJ 08901
(201) 246-7171

3542 STATE HWY. 27
KENDAL PARK
NJ 08824
(201) 297-1707

WEEKEND AND EVENING HOURS AVAILABLE

(12 వ పేజీ తరువాయి)

ముసలోడు సామాన్యుడు కాడు. పిడుగులా ఉన్నాడు. కళ్ళలో చూసేదంతా నిజం కాదు! ఇద్దరు డాక్టర్లను పట్టుకుని వాదులగొట్టేస్తున్నాడు.

"చూడండి! అమెరికాలో వైట్ కలరూ, పర్సనాలిటీలను బట్టి, ఇండియాలో కాళిదాసు శకుంతల యినా, లేక వరూధిని లాంటి ఎంత అందమైన అమ్మాయి అయినా వెంటనే గొప్పగా కన్పించరు. రోజూ మనం వుండే సరౌండింగ్స్, అందులోని మనుష్యులు, ఆకారాలు, విజ్ఞాన ఇన్‌ఫ్లుయన్స్ బాగా చేస్తాయి. ఫర్ ఎగ్జాంపుల్, ఒక పర్ఫెక్ట్ సర్కిల్



దాని బ్యాక్‌గ్రౌండును బట్టి ఎలా డిస్టార్ట్ అయి కోడిగ్రుడ్డులా కన్పిస్తుందో చూడండి." అని కొట్టుకు పోతూంటే, మాకు కాంట్రాస్ట్ థెరపీ చేస్తున్నాడు దుర్మార్గుడు (నిజానికి సన్మార్గుడే!) అన్పించింది.

ఇంతలో "యింకొద్ది సేపట్లో అమ్మాయిని చూద్దురుగాని" అని కాబోయే బావమరిది వచ్చి చెప్తే అనంత విక్రమార్కుడు ఒక చిన్న బ్రేక్ ఇచ్చాడు .... బతికాం.... (మిగతాది వచ్చే సంచికలో)

..... కథ కల్పితం.. కాదు వ్రాత కల్పితం........

## OUR TENNIS STAR "L A X M I   P O R U R I"

Ms. Laxmi Poruri, the 14 year old sensation is selected to be on US Nationa Tennis Team. Recently she played against Christ Evert for the first time in Virginia Slims Tournament in Houston and made the former World No.1 to fight for every point. In 1987 US OPEN, Laxmi reached the semi-finals in Girls' Championship. Laxmi is the daughter of our Life Members and Well-wishers: Dr.Seetharama Rao Poruri and Dr. Rukmini Poruri of Pomona, CA. TFAS wishes Laxmi to win more laurels in future.

శ్రీ వెంపటి చిన్న సత్యంగారు, ఆయన శిష్యురాలు కుమారి శశికళ జూలై, ఆగష్టు, 1988 నెలలో న్యూజెర్సీ, పిట్స్‌బర్గ్/వాషింగ్టను ప్రాంతాలలో నెల రోజుల పాటు కూచిపూడి నృత్య శిక్షణా కొరకై రప్పించడానికి ప్రయత్నములు జరుగుతున్నాయి. ఇష్టమున్నవారు: పోలేపల్లి శంకరరావు (201) 264-7422, రామకృష్ణ చలికొండ: (201) 873-2420; శ్రీరాం బి రఘునాథ్ (201) 463-0876: డా. కె.వి.రావు: (718) 886-4647 సంప్రదించండి.

ఈ సంచికలో అంతా యువతరం సమస్యలే. మీ అభిప్రాయాలు మాకు కావాలి.

తె.క.స PICNIC: JULY 30, 88
DETAILS IN JUNE ISSUE


**You have a friend**



**FOR YOUR EVERY BANKING NEED**

**STATE BANK OF INDIA**

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

# ఇదే,నా న్యాయం

మల్లాది వెంకట కృష్ణమూర్తి



అర్చన పుట్టినరోజు సందర్భంగా జరుగుతున్న ఆ పార్టీకి పిలిచిన వాళ్లంతా వచ్చారు. అందుకు ప్రధాన కారణం అర్చన తన అభిమాన రచయితని పిలవడం, ఆ ఆహ్వానాన్ని మన్నించి కోషిక్ వస్తానని మాట ఇవ్వడం.

కోషిక్ ఆంధ్రుల అభిమాన రచయిత. ముప్పైవ ఏడు రాకుండానే ఏభై పైనే నవలలు రాశాడు. అన్ని నవలలు, ఏదీ ఫెయిల్ కాకుండా, పాఠకులకి నచ్చాయి. దాదాపు అన్నీ సినిమాలుగా తీయబడ్డాయి. అతని సీరియల్ నవల వుంటే చాలు, పాతికవేల కాపీలు అదనంగా అమ్ముడవుతాయి. కోషిక్‌కి అంతమంది అభిమానులున్నారన్నది ఎడిటర్స్ అందరికీ తెలిసిన సత్యం కాబట్టే అతని నవలలు కావాలంటారు.

ఇతివృత్తంలో వైరైటీ, పాత్రల్లో మేధస్సు, శైలిలో చదివించే గుణం మొదలయిన అనేక కారణాల వల్ల అతను ఏ-ఒన్ రైటర్‌గా నిలదొక్కుకో గలిగాడు. అతని అభిమానులలో అధికశాతం ఆడవాళ్ళే. టీనేజ్ యువతీ యువకులకి అతని నవలంటే పంచప్రాణాలు.

అలాంటి కోషిక్ అర్చన బర్త్‌డే పార్టీకి వస్తున్నాడని తెలిసి, ఆమె క్లాస్‌మేట్స్ అంతా సాయంత్రం ఆరున్నరకి ఆమె ఇంటికి చేరుకున్నారు. కోషిక్ కారు అర్చన ఇంటి కాంపౌండులో రాత్రి ఏడు ఇరవై అయిదుకి ఆగింది.

చాక్‌లెట్ కలర్ సూట్‌లో వున్న,ఆజానుబాహుడైన కోషిక్ కారు దిగగానే అందరి కళ్ళు అతని వైపు తిరిగాయి.

'కోషిక్ వచ్చారు', అన్న గుస గుసలు మొదలయ్యాయి.

అతను హుందాగా కారు తాళం చెవులని కోటు జేబులో వేసుకుని తన వంక చూస్తున్న వారి వంక చెయ్యి వూపి హాల్లోకి ప్రవేశించాడు.

అర్చన అరమోడ్పు కళ్లతో అతన్ని రిసీవ్ చేసుకుంది.

"మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే" మేన్‌లీ వాయిస్‌తో చెప్పి కోషిక్ తనతో తెచ్చిన కవరు అందించాడు.

"థాంక్స్" చెప్పి అర్చన ఆత్రంతో అక్కడికక్కడే గిఫ్ట్ రేప్‌చేయబడ్డ ఆ పేకెట్‌ని విప్పతీసింది. అందులోంచి ఓ ఫైల్‌ని తీసి తెరచి చూసింది.

అర్చన మొహం ఆనందంతో వెలిగి పోయింది. అతను రాస్తున్న సీరియల్ ఆఖరి అయిదు భాగాల కార్బన్ కాపీ అది. సస్పెన్స్‌తో నడుస్తున్న ఆ సీరియల్ ముగింపు గురించి అనేక మంది అనేక ఊహాగానాలు చేస్తున్నారు.

"థాంక్స్ ఎ లాట్" కృతజ్ఞతగా చెప్పింది అర్చన.

అభిమానులు అతని చుట్టూ మూగి తమతో తెచ్చుకున్న అతని నవలల మీద తమ పేరుతో, ఆటోగ్రాఫ్స్ తీసుకున్నారు. చిరునవ్వుతో వాళ్ల ప్రశ్నలకి సమాధానాలిస్తూ కోషిక్ ఓపికగా ఆటోగ్రాఫ్ చేశాడు.

పది నిముషాలు గడిచాయి.

"ఎక్స్ క్యూజ్ మి. ఓసారి పక్కకి వస్తారా" అడిగిందో అందమైన అమ్మాయి కోషిక్‌ని.

ఇద్దరూ ఆ విశాలమైన హాల్‌లో ఓ మూలకి వెళ్లారు.

"మీకు రచయితనే గర్వం చాలా వున్నట్లుందే. అది వదల గొట్టమంటారా?" అడిగింది కసిగా. వెంటనే చాచి కోషిక్ చెంప మీద బలంగా కొట్టి, కీచుగా అరిచింది.

"ఇడియెట్. ఎంత ధైర్యం?" క్షణాల్లో హాలు నిండా నిశ్శబ్దం వ్యాపించింది.అందరూ వాళ్ల వైపు చూశారు.

"నన్ను ముద్దడగటానికి నీకెన్ని గుండెలు" అరిచింది ఏడుపు, కోపం కలబోసిన కంఠంతో.

ఎదురు చూడని ఆ సంఘటనకి కోషిక్ నిర్ఘాంత పోయాడు. కొన్ని జతల కళ్లు అతని వంక అసహ్యంగా చూడసాగాయి.

"ఇప్పుడేమైంది నీ గొప్ప?"

గొంతు తగ్గించి వెటకారంగా, అతనికి మాత్రమే వినపడేలా అడిగింది ఆ అమ్మాయి.

అర్చన వచ్చి ఆ అమ్మాయిని పక్కకి తీసుకెళ్లింది. కోషిక్ బుర్ర వేగంగా పని చేసింది. తనున్న పరిస్థితి గ్రహించాడు. మామూలు వాళ్లయితే ఆ అవమానానికి బయటికి వెళ్లిపోయేవారే.

కాని కోషిక్ తెలివయిన రచయిత. ఏం జరగనట్టే ప్రవర్తించి అందరితో కలిసిపోయాడు. అయిదు నిముషాలు కానిచ్చి కోషిక్ ఆ అమ్మాయి దగ్గరకి వెళ్ళి చెప్పాడు.

"ఎక్స్ క్యూజ్ మి ఓ సారి ప్రక్కకి వస్తారా?"

తటపటాయించకుండా అతన్ని అనుసరించింది ఆ అమ్మాయి.

"మీకు నా మీద ఎందుకింత అకారణ ద్వేషమో అర్థం చేసుకోగలను. కొందరికి ఇతరుల ఖ్యాతిని భరించే శక్తి వుండదు" చెప్పాడు.

తర్వాత గట్టిగా అరిచాడు.

"ఎంత?"

అందరి కళ్ళూ మళ్లీ అటు వైపు తిరిగాయి. ఈ సారి మరింత ఆసక్తిగా ఆ ఇద్దరినీ చూశారు.

"గంటకి వెయ్యా? మీ శరీరం అంత విలువ చెయ్యదు."

నిశ్శబ్దంగా వున్న ఆ హాల్‌లో, ఆ అమ్మాయితో కోషిక్ అన్న మాటలు అందరికీ స్పష్టంగా వినిపించాయి.

"ఇదే,నా న్యాయం"గొంతు తగ్గించి ఆమెకి మాత్రం వినిపించేలా చిన్నగా చెప్పాడు ఆంధ్రుల అభిమాన రచయిత కోషిక్.

---

రామారావు : "ఓ కాఫీ షుగర్ తక్కువ వేసి తేవోయ్!" అన్నాడు సర్వరుతో.

సర్వర్ : 'షుగర్ కంప్లయింట్ కాఫీ ఒకటి' అని అరుస్తూ వెళ్ళాడు.

సుబ్బారావు : "మూడు చక్రాల సైకిల్ తొక్కాలనే ఆశ చిన్నప్పట్నుంచి అలాగే మిగిలిపోయింది" అన్నాడు బాధగా.

వెంకట్రావు : "రిక్షా తొక్కవోయ్ తీరిపోతుంది" అన్నాడు తక్కున.

—యు. లక్ష్మీనరసింహం, తిరుపతి

రామారావు తన రూమ్ తాళం చెవి పారేసుకున్నాడు. దానికోసం ఇంటికి ఉత్తరం రాశాడు– డూప్లికేటు తాళం చెవి వెంటనే పంపమని. ఫ్రెండు రూములో వుంటూ దానికోసం రోజూ ఎదురుచూస్తున్నాడు– పాపం కళ్ళు కాయలుకాసేలా. ఆఖరికి ఆరోజు వచ్చాడు పోస్టమాన్– "ఏమిటండీ రామారావుగారూ మీరిక్కడున్నారా! మీకేదో బరువైన కవరువస్తే మీరు లేరుకదా అని దాన్ని అలాగే తలుపు క్రింద నుంచి మీ రూములోకి తోసేసా" అన్నాడు.

—మొగలి లక్ష్మీదేవి, కాకినాడ

# కథ కందని కథ

— సీయస్సీ మురళి

— CA

వర్షంలో మనిషి కథల సంపుటం

ఉసూరుమంటూ వచ్చి, అరిగిపోయి అవసాన దశలో వున్న పాత కాన్పూరు చెప్పులు గది మూల విడిచి పడక్కుర్చీలో కూలబడ్డాడు శ్రీధరరావు. బూజుపట్టిన గోడలు గతుకులుపడ్డ నేల బందిఖానాలాగా అనిపిస్తుందతనికా యిల్లు. ఆఫీసులో వున్నంతసేపే నయం, ప్రభుత్వంవారి పంకా విసిరే గాలన్నా వచ్చి తగులుతుంది. ఆ యింటికీ, గాలికీ ఉన్న వైరం ఎలాంటిదో గానీ, ఏమాత్రం వాయుదేవుడికి ప్రవేశం లేకుండా కట్టుదిట్టాలు చేశాడు ఇంటి యజమాని. ఏదేమైతేనేం ఓలి తక్కువ కదా అని గుడ్డిముండని పెళ్ళాడినట్లుంది. అయినా శ్రీధరరావుకీ ఆ యింటికీ ఓ మానసికమైన సంబంధం వుంది. అందులోకి వచ్చాకనే అతని తండ్రి చనిపోయాడు.అంటే పాపంలా పెరిగిపోయే తండ్రి రుణాలు నిలిచిపోయాయన్నమాట. తండ్రి చావుకి సంతోషించే తనయుడుంటాడా అని దవడలు నొక్కుకునేవాళ్ళుంటారు. కాని ఏనాడో చెప్పాడెవడో. తండ్రి అప్పారావు, తల్లి వ్యభిచారిణి, కొడుకు అపండితుడూ అయితే శత్రువుతో సమానం అని. మరో విలువ కూడా ఉందా యింటికి. తండ్రి పోయిన వారాంతంలోనే ఆ యింటి యజమాని నడిపే పత్రికాఫీసులో ఉద్యోగమయ్యింది శ్రీధరరావుకి.

"కాఫీ యివ్వనా" అన్నదతని తల్లి నెమ్మదిగా.

ముందు కాసిని మంచినీళ్లిచ్చి, తర్వాత కాఫీ ఇవ్వు అంటూ కేకవేశాడతను. ఎంత వద్దనుకున్నా విసుగు ధ్వనిస్తూనే ఉంది గొంతుకలో. ఓ చేత కాఫీ గ్లాసూ, మరో చేత మంచినీళ్ళ గ్లాసూ తెచ్చియిచ్చిందావిడ. కాఫీ పొగచూరిన వాసన వేస్తున్నా బాగానే ఉందనుకుంటూ తాగేశాడు.

నెమ్మదిగా లేచి బట్టలు మార్చుకుంటున్నాడు. అతని తల్లి వచ్చి చేతులు కలుపుకొని అతనివంకే చూస్తూ నిల్చుంది. ఆవిడ ఏదో చెప్పడానికి సంశయిస్తోందని గ్రహించాడు.

ఏమిటమ్మా అన్నాడు సాధ్యమైనంత సౌమ్యంగా.

పెద్దన్నయ్య ఉత్తరం వ్రాశాడు. చంటాడికి జబ్బు చేసిందట. డబ్బులేక యిబ్బంది పడుతున్నానని వ్రాశాడు. ఆవిడ గొంతు వణుకుతున్నది. తల్లి కండ్లలోకి సూటిగా చూశాడు శ్రీధరరావు. ఆమె తల వాల్చుకుంది.

"నువ్వెళ్లాలనుకుంటున్నావా?" కోపంతో కేకలెయ్యడం అతనికిష్టం లేదు. తను వేసిన ప్రశ్న యెంత అసందర్భంగా ఉన్నదీ అతనికి తెలుసు. అయినా వెధవ మనసు విసుగు పట్టలేకపోతోంది.

"నే నెందుకురా వెళ్ళడం. వాడేం నన్ను రమ్మనలేదు. వీలయినంత చూసి పంపిస్తే సంతోషిస్తాడు."

శ్రీధరరావు మనసు కోపంతో భగ్గుమంది. అన్నగారు సంతోషిస్తాడు. అందుకని కొన్ని నెలలయినా మళ్ళీ ఉత్తరం వ్రాయడు. పంపలేకపోతే నిష్ఠూరాలతో నిండిన కార్డొకటి బరికిపడేస్తాడు. ఇక్కడీవిడ మనసు కుళ్ళబెట్టుకుని బాధ పడుతుంది.

"సరేలేమ్మా, ఈ రోజునే నా కథ తాలూకు డబ్బై పాతిక రూపాయలందింది. రేపు పంపిస్తాలే అన్నయ్యకి." ఆ మాటలంటూంటే అతని మనసులో లక్ష భావనలు మెదిలాయి. ఆ డబ్బు అందుతుందని అతను చాలా ఎదురుచూశాడు. దానికి ఖర్చు సిద్ధంగా యోచించుకుని పెట్టుకున్నాడు. అంగీ, మేకులు తేలిన చెప్పులకు బదులు కొత్త జత కొనుక్కోవాలనీ! చాలా అవసరంగా ఉందని అడిగిన శారదకో అయిదు రూపాయలు చేబదులుగా ఇవ్వాలని! ఇంకా మరో రెండు ఖర్చులు. వీలైతే తల్లికో నేతచీర కొనాలని కూడా అనుకున్నాడు. ఇపుడన్నగారికి పంపడం మానేసి, తల్లికి చీర కొన్నా ఆవిడ సంతోషించదు.

లుంగీ పంచ కట్టుకుని, చొక్కా వేసుకుని పెరట్లోకి కుర్చీ మార్చుకుని కూర్చున్నాడు అతను. అంత ఇరుకులోనూ కూడా అతనికా పెరడు దానిలో అల్లిబిల్లిగా పెరిగిన లతలూ అంటే యిష్టం, మనసుచికాగ్గా ఉన్నప్పుడూ, నిద్దర మత్తుగా ఉన్నప్పుడూ అక్కడ కూర్చుంటే తియ్యటి ఊహలు వస్తాయతనికి. అదేమిటో ఆ రోజు ఎంత మర్చిపోదామన్నా తన్ను చుట్టుముట్టాడుతున్న ఆర్థిక ఇబ్బందులు మరపుకురావడం లేదు. తల విదిల్చి ప్రక్కకి చూశాడు నూతి గిలక తెగ చప్పుడు చేస్తోంది. శరీరంలోని బలం అంతా పుంజుకొని నీళ్ళు లాగుతున్న తల్లిని చూస్తే హఠాత్తుగా అతని కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. మనసంతా ఆవిడ ఆలోచనతో నిండిపోయింది.

"శ్రీధరం నా జన్మకు సుఖం రావాలంటే నువ్వు తొందరగా చదువు పూర్తిచేసుకుని ఉద్యోగం చెయ్యాలిరా. రోజూ ఓ మారన్నా అలా అనేదావిడ నిరాశను కప్పి నవ్వడానికి ప్రయత్నిస్తూ.

చూడమ్మా, నే ఉద్యోగం చేసేటప్పుడు.... అంటూ మొదలుపెట్టి ఏవేవో చెప్పేవాడు అతను. అవన్నీ పసిమనసుతో చేసిన ప్రజ్ఞలు. జీవితం అంటే ఏమిటో తెలియని రోజులు. బ్రతుకంతా పుస్తకాలతో, ఆటలతో, పరీక్షలతో నిండిపోయి ఉంటుందనీ, మహాపోతే ఏ కలక్టరుద్యోగమో చేయాల్సివస్తుందని అనుకునే అమాయకపు దినాలు. పైసా పైసాకీ ఎంత విలువుందో తెల్సిన యీ నాటికీ, ఓ కానీ ఉంటే జీళ్ళో, పిప్పరమెంట్లో కొనుక్కు తినే ఆనాటికీ ఎంత వ్యత్యాసం. అది కడుపు నిండిన బేరం. ఇది కడుపుకు వెదుక్కోవాల్సిన పరిస్థితి.

చిన్నప్పటి నుంచి శ్రీధరానికి విచారంగా ఉండటం అన్నా, ఏడవటం అన్నా చాలా చిరాగ్గా ఉండేది. ఎపుడూ నవ్వుతూ, ఆడుతూ, పాడుతూ తిరగాలని ఊహించేవాడు. అతని తండ్రి ఎపుడూ ఇంట్లో ఉండేవాడు కాడు. ఉన్న కొద్దిసేపట్లోనూ తల్లితో దెబ్బలాడి, ఆమెను కొట్టి ఇంట్లోంచి అరుచుకుంటూ వెళ్ళిపోయేవాడు. అదంతా చూసే ఇతనికి ఆశ్చర్యంగా ఉండేది కాదు. ఆటల్లో తనూ, తన నేస్తాలూ పేచీ వస్తే అలాగే తిట్టుకొనేవారు. అదీ అలాంటిదే అని అనుకునేవాడు. అతని ఇద్దరు అన్నగార్లూ కూడా ఇంట్లో ఉండేవారు కాదెపుడూ.

శ్రీధరానికి అపుడపుడు జ్ఞాపకం వస్తుంటుంది. తన అన్నగార్లనిద్దర్నీ తల్లి అనే మాటలు – "ఏం పిల్లల్రా మీరు? నా ఖర్మకొద్దీ దొరికారు తిరిగిన వీధి తిరక్కుండా అలా అచ్చోసిన ఆంబోతుల్లా పెత్తనాలు సాగించకపోతే ఇంట్లో ఉండి ఆ చదువు సంగతి పట్టించుకోకూడదూ" వాళ్లెపుడూ ఆమె మాట లెక్కించేవారుకాదు. ఇపుడా సంగతులన్నీ గుర్తొస్తే శ్రీధరానికి అన్నల మీద గొంతు వరకూ నిండుతుంది కోపం. చిన్నపుడు చదువుకోకుండా, వయసొచ్చేసరికి పెళ్లిళ్లు చేసుకొని, ఆ కట్టుకున్న వాళ్ళని అర్ధాకలితో మాడుస్తూ చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నా, వారిద్దరూ, అడపా దడపా డబ్బుకోసం తమ్ముడికి లేఖలు వ్రాయడం తప్ప వాళ్లిద్దరికీ ఇతనితో మరేం సంబంధం లేదు.

మనసు పెడదారులు పట్టి చదువులు చెడగొట్టుకున్నారు అతని అన్నగార్లు. చదువు సాగించే తాహతు లేక మానుకోవలసి వచ్చింది శ్రీధరరావు.

అతని తల్లి అర్థంకాని విషయాల్లో ఒకటిగా వుంటుంది అతనికెపుడూ. ఆమెను ఎవరెంత బాధించినా బదులుగా వారినామె ప్రేమించిందే గానీ ఏమాత్రం ద్వేషించలేదు. ఆమె జీవితంలో ప్రవేశించిన వారంతా ఆమెను ఏదో విధంగా బాధించారేగానీ సుఖపెట్టలేదు. కానీ ఆవిడ ఎవరినీ కించిత్తు దూషించదు. కర్మ సిద్ధాంతం ఆవిడ నరాల్లోకి జీర్ణించుకుపోయింది. అని ఆమెను చూసే అనిపిస్తుంది సహజంగా ఆలోచించేవాళ్ళకి.

తల్లి నుంచి యీ గుణం శ్రీధరరావుకు అబ్బిందని బయటవాళ్ళు యిట్టే గ్రహిస్తారు. కానీ అతను ఎప్పుడూ తన గురించి ప్రశ్నించుకోడు. తనలో కూడా తల్లి గుణాలున్నాయని తెల్సుకోలేక పోవడం వల్లనే. అతనికావిడ ఒక పెద్ద ప్రశ్నగా ఉంటోంది. శ్రీధరరావు అందర్నీ ప్రేమిస్తాడు. ఆ సంగతి మాత్రం అతనికి తెలియదు.

శారద శ్రీధరరావుకు చదువుకునే రోజుల్నుంచీ పరిచయం. ఆమె అంటూంటుంది. "శ్రీధరంగారూ! మీరు ఏమిటో మీకు తెలీదు. ప్రపంచం గురించి మీకు చాలా తెలుసు. ఈ విషయం మీ రచనల్లో నుంచి చూస్తే అర్థమౌతుంది. అయినా మీకు తెల్సినన్న సంగతి మీరు గ్రహించరు. ఆమె అలా అన్నప్పుడల్లా అతను నవ్వుతాడు. తన రచనల్లోంచి ఒక పాత్రవచ్చి అలా అంటున్నట్లనిపిస్తుందతనికి. అంతేకాని ఆమె అనే దాంట్లో వస్తువిలువ ఏమైనా ఉందేమోనని ఎప్పుడూ తీరిగ్గా ప్రశ్నించుకోలేదు. అలా ప్రశ్నించుకుని తన వ్యక్తిత్వం మీద సరైన నమ్మకం ఉంచుకుంటే శ్రీధరం నిత్యజీవితంలో చాలా హోదా ఉన్న వ్యక్తి అయ్యేవాడు. అతను నిజ జీవితంలో సాధించలేనివన్నీ అతనికి తెలియకుండానే అతని రచనల్లో వచ్చే పాత్రలు సాధించివేస్తాయి.

"కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకుంటావేమిట్రా?" అతని తల్లి మాటలు విని ఉలిక్కిపడ్డాడు. చెంపలమ్మట కారిన కన్నీళ్ళు చూసి సిగ్గుపడ్డాడు.

"ఏదో పడినట్లుంద"ని వ్యర్థమైన నవ్వొకటి నవ్వాడు.

ఆవిడ ఏదో సణుక్కుంది

సంధ్య జారుతోంది. అంతా కోలాహలంగా వుంది. పక్షులు రకరకాలుగా అరుస్తూ చెట్లమ్మట హుషారుగా ఎగురుతున్నాయి. నూతిగట్టు మీద తెల్లపిల్లొకటి తీరిగ్గా కూర్చొని చెట్లమూలకు చూస్తోంది. అంతా అర్థంపర్థం లేకుండా కన్పిస్తున్నది శ్రీధరానికి.

అతని తల తిప్పితే తల్లి ఇంకా అక్కడే వుంది. ఆశ్చర్యంగా చూశాడామెవంక.

"ఏదో కథ వ్రాస్తే అందుకు బహుమతి వచ్చిందన్నావు కదూ" హఠాత్తుగా ఆవిడ వేసిన ప్రశ్న–అంతకు ముందెన్నడూ ఆవిడని ఆకర్షించనిది. అతను విస్మయంగా కళ్ళు పెద్దవి చేశాడు.

ప్రథమప్రచురణ
"పొలికేక" 1970 నుండి.

"అవునమ్మా" అన్నాడు.

"ఏం కథ వ్రాశావు నువ్వు, ఆడవాళ్ళ గురించా ఏమిటి?"

"ఏదో పోనిద్దూ, నీకేం తెలుస్తుంది." ఆ విషయం గురించి ఎక్కువ మాట్లాడడం ఇష్టంలేదు అతనికి.

"ఎందుకు తెలీదూ! అలా ఎందుకంటున్నావు నువ్వు."

శ్రీధరానికి ఏం చెప్పాలో తోచలేదు. కాసేపుండి ఆవిడే ప్రారంభించింది తిరిగి.

"నాకు తెలుసు మీరందరూ ఏం కథలు వ్రాస్తారో. ఇంకా అనుభవం చాలదు మీకు. మీ కథల్లో వచ్చేవాళ్ళంతా విచిత్రంగా వుంటారు కదూ. వాళ్ళని నిత్యజీవిత విషయాలు అంతగా బాధించవనుకుంటాను. అసలు వాటిల్లో భాషే నాకు గమ్మత్తుగా వుంటుంది"—ఆలోచిస్తున్నట్లుగా కొన్ని నిముషాలు మౌనం వహించిందావిడ. అప్పటికే శ్రీధరరావుకు ఆశ్చర్యం శృతిమించుతోంది. ఈవిడగాని కొంపదీసి యీ పత్రికలూ అవీ చదువుతోందా ఏమిటి? అలా అనుకోగానే అతనికి ఏదో లజ్జాభావం కలిగింది. అతని రచనలు, వాటిలో పాత్రలు ఒక సారి లీలగా మెదిలాయి మనసులో.

"శ్రీధరం? నా కథ వ్రాయగూడదూ నువ్వు." ఈసారి అతని ఆశ్చర్యం మొహమంతా వ్యాపించింది. ఆవిడ కంఠంలో ఆతృతగానీ, తడబాటుగానీ లేవు. కాని, ఏదో ఉద్రేకం ఆపుకుంటున్నట్లుగా అనిపించిందతనికి.

"నీ కథా?"

"ఏం వ్రాయకూడదా?" మరికొంత సేపు మౌనం రాజ్యం ఏలింది.

శ్రీధరానికి మొదటిసారిగా రచనలమీద ఒక విమర్శనా దృష్టి కలిగింది. ఈనాడు వస్తున్న రచనల్లో ఏముంది? వాస్తవికత కోసం వెదుక్కోవలసి వస్తున్నది. వ్యాపార దృష్టిలో నడుస్తున్నది సాహిత్యం. వ్రాసేవాడు డబ్బుకోసం ప్రచురించేవాడూ దానికోసమే. ఎటొచ్చీ చదివేవాడిలో వుంది తేడా. పాఠకుల్లో చాలామంది ఉబుసుపోకకు చదువుతారు. ఇపుడు ప్రచారంలో ఉన్న సాహిత్యంలో ఎక్కువ భాగం ఉబుసుపోకకు తాత్కాలికమైన ఆనందానికి ఉపయోగించుకోవాలి. కనక అటువంటి వాటిలో జీవితంలోని కఠిన సత్యాలు కనిపిస్తే, ఛీ వెధవగోల అని చిరాకు పడ్తున్నాడు. పాఠకుడు. తమాషా కథలు, ఎవరికీ అర్థంకాని యిమేజరీతో కూడిన మరోలోకపు భాషలో ధ్వనించే సోకాల్డు ఉదాత్త రచనలు మాత్రం అచ్చు మొఖం చూస్తాయి. వీటిలో వచ్చే పాత్రలు దేవతలైనా కావాలి కాకపోతే మహా దుర్మార్గులైనా అవాలి. ప్రపంచపు ఏ మూలా కనిపించని అపురూప వ్యక్తిత్వ సంపన్నులు అలాగే మూర్తీభవించిన దుర్మార్గులు వచ్చి పాఠకుడికి ఊపిరి సలపనివ్వకుండా దూరంగా తీసుకుపోయి కథాంతం వరకు వచ్చేసరికి కల్యాణంతో తప్పుకుంటారు. ఇలాంటి ముగింపు మరీ పాతదైపోయిందనుకొని కొంతమంది యిపుడిపుడు చివర్లో పాత్రల కర్మని చదూకునే వాళ్ళ ఊహకే వదిలేస్తున్నారు. శ్రీధరం ఊహలు అలా పరిగెడుతూనే ఉన్నాయి. తల్లి అడ్డు తగలకుండా ఉంటే యింకా ఎంత దూరం, ఏఏ కోణాలకు తరలేవోగానీ ఆవిడ ఊరుకోలేదు.

"నా కథ వ్రాస్తే చదువుకున్న వాళ్ళందరూ వెన్ను తడుముకోవాలి." "అక్కడే వచ్చింది చిక్కు. మనుషులు తమలో ఉన్న రాక్షసాంశలు రచనల ద్వారా వచ్చి పలకరిస్తే ఛీదరించుకుంటారు—" ఈ మాటలు మనసులోనే అనుకున్నాడు.

"ఈ యింటికి కాపరానికొచ్చిన కొత్తలో మీ నాన్నగారి చెల్లెలు విధవావిడ ఒకామె ఉండేది. ఆవిడతో ప్రారంభమయ్యింది నా దౌర్భాగ్యం." జ్ఞాపకం చేసుకోడానికన్నట్లుగా ఆగిందావిడ కొంత సేపు. కొద్దిగా ఆయాస పడుతున్నది.

"ఆయన సరేసరి. ఇంట్లో నేనొక్కతేనున్నాననే సంగతి కూడా పట్టించుకోలేదు ఎప్పుడూ. తన వ్యసనమేమిటో, తన సంతోషమేమిటో అంతే! చిరాగ్గా ఉన్నప్పుడల్లా పశువును బాదినట్లు చావమోదడం మాత్రం బాగా తెలుసుకున్నారు. మావగారువాళ్ళు బ్రతికున్నంత కాలం తిండికి లోటు లేకుండానే గడిచేది; ఆ వెధవావిడకు చచ్చే ఆచారం ఉండేది. నేను ఏ పని చేసినా సరిపడేది కాదు. అలాగని ఊరుకునేదీ కాదు. ఒక్కొక్కటి పాతికసార్లు చేయించేది. ప్రొద్దుగూకులూ తడి గుడ్డలతో ఉంచేది. అదో తరహా. తనకే పెద్దరికం వచ్చేసరికి ఇక ఈయనకు పగ్గాలే తెగిపోయాయి. ఉన్నదంతా ఊడ్చి తన సరదాలు తీర్చుకునేవారు. ఏపూటకాపూట తిండి గింజలు కొనుక్కురావడం గూడా నాపనే. ఓసారి ఏమైందంటే...." ఆవిడ ధోరణి చూస్తుంటే అతనికి భయం వేసింది. అలా తన జీవితమంతా చరిత్రగా వల్లిస్తుందేమో అని. అందులోని భయంకరత్వాన్ని అతను భరించలేడు.

## సిగ్గు-సిగ్గు

నా దేశం
ఎంత సంపన్నమైనదో
తెలుసా?...
ఎంతో మంది
నిరుద్యోగుల్ని,
బికారుల్ని బ్రతికిస్తోంది
మరి!...

-రొక్కం రమణారావు.

## గాలి

'గాలి' అంటే
ఏమనుకున్నావ్?
కొమ్మ కొమ్మలోని
ఆకు ఆకూ
కలిసి కదిలితే
గాలి!
గాలి
పూలను దువ్వితే
పరిమళం!
నేలను దున్నితే
ధూళి!

—వి. పి. చందన్ రావ్


# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

"లాభం లేదమ్మా! ఇలాంటి కథలు చదివే ఓపిక ఎవరికీ ఉండదు. దరిద్రంతో తెల్లారే బ్రతుకుల గురించి తెల్సుకోడం పాతపడిపోయింది. అతని మాటలు పూర్తి కాకుండానే పోస్టు కేక వినపడింది.

వచ్చిన ఉత్తరం చదూకోగానే అతని ముఖం సంతోషంతో విప్పారింది. అతని కధకు పత్రికవాళ్ళు మొదటి బహుమతి ఇచ్చారు.

"అమ్మా నా కధకు బహుమతి వచ్చిందమ్మా, అయిదొందల రూపాయలు వస్తాయి.

ఆవిడ సంతోషం కనబరచలేదు. అక్కడున్నుంచి మౌనంగా లేచి వెళ్ళిపోయింది. సంతోషంలో అతనా విషయాన్ని గమనించలేదు

రెండునెలలు గడిచిపోయాయి. ఈ మధ్య కాలంలో అతని తల్లి రెండు మూడు సార్లు తన కధ వ్రాయమని అడిగింది. ఆవిడ పద్ధతులు ఈ మధ్యకాలంలో మారిపోయాయి. తనలోతనే మాట్లాడుకోవడం మొదలు పెట్టింది. అతను గమనించటంలేదు కానీ అపుడప్పుడామె సన్నగా ఏడవడం మరో సమయంలో మెల్లగా నవ్వుకోవడం లాంటి చేష్టలు చేస్తుండేది. సాహిత్య ప్రపంచంలో శ్రీధరరావుకు పేరు పెరుగుతోంది. అతని రచనలు ప్రజాబాహుళ్యపు అభిరుచులకు అనుగుణంగా ఉంటున్నాయి.

తల్లి మాత్రం అతనికి సమస్యగానే ఉండిపోతోంది. ఆవిడ తన కధ చెప్ప ప్రయత్నించినపుడల్లా అతను దాటవేస్తూనే ఉన్నాడు. అతనికేమాత్రం తీరిక చిక్కినా ఆవిడ ఆలోచనలు మాత్రం వదలటంలేదు. ఆందోళన పడుతూనే ఉన్నాడు. కాని అటువంటి సమయాలో అతని మెదడు ఎంత మాత్రం పనిచెయ్యదు. అందుకే ఆవిడ గురించి అతను కార్యరూపకమైన శ్రద్ధ తీసుకోలేకపోతున్నాడు.

ఆవిడ ఆరోగ్యం క్షీణిస్తోంది.

అతనికి హైదరాబాదు నుంచి ఆహ్వానం వచ్చింది. అక్కడ ఆంధ్రదేశపు రచయితలందరూ కలసి సమావేశం అవుతున్నారు.

"అమ్మా నేనో వారం రోజులు ఊరికి వెళ్తానమ్మా" అని అతను ఆ సంగతి చెప్పాడామెకు. ఆవిడ మొఖంలో అసంతృప్తి కనపడనియ్యలేదు. "సరే" అన్నది. అతను యధాలాపంగా ఆ విషయం శారద దగ్గిర ప్రస్తావించాడు ఆమె అతన్ని మందలించింది. ఏమీ జవాబియ్యలేని శ్రీధరరావు మౌనం వహించాడు. "మీరు వెళ్ళండి. ఈ వారం రోజులూ మీ అమ్మగారికి నేను తోడుంటాను," అందామె అతని బేలతనం చూచి.

శ్రీధరరావు ఊరికెళ్ళిపోయాడు. అక్కడ అతను ఆ సభల్లో కొన్ని సమయాల్లో ప్రసంగాలు కూడా చేశాడు. అతని ఖ్యాతి పెరుగుతూనే ఉన్నది. అతఃపూర్వమే పేరున్న రచయితలు గూడా అతడ్ని ప్రముఖంగానే సంభావన చేశారు. పైకిరాదగ్గ వ్యక్తిగా గణించారు. ఎన్నో కొత్త సంగతులు గ్రహించి ఏవేవో ఆలోచనలు, జ్ఞాపకాలు నిండిన మనసుతో తిరిగి బయలుదేరాడు. అతనికిపుడిపుడు స్వంత వ్యక్తిత్వం గురించిన ఊహలు కూడా పుట్టుకొస్తున్నాయి.

ఇంటికి తిరిగొచ్చిన శ్రీధరరావుకు ఆ క్రొత్తదనపు సంతోషం నిలవలేదు. శారద అతన్ని మవునంగా ఆహ్వానించింది

అమ్మ పెరట్లో ఉందా అని అడిగాడు శ్రీధరం.

శారద అతన్ని సూటిగా చూసింది. ఆమె మొఖంలో మబ్బులు క్రమ్ముకున్నాయి. కళ్ళల్లో నీరుతిరిగి, తిరిగి జారిపోతున్నది.

"ఆవిడ .... పోయారు" ఆమె గొంతు తడబడింది.

"అమ్మ చచ్చిపోయిందా శారదా ఇంత తొందరగా? నాకు తెలియపరచలేదేం" అతనికి శారద మొఖం మసగ్గా కన్పిస్తున్నది, కళ్ళల్లో నీరు తిరిగిన ధాటికి మొఖం అంతా కందిపోయింది.

"ఆవిడే తెలియబరచవద్దన్నారు మీ సంతోషానికి అడ్డు తగలవద్దని నాచేత ప్రమాణం చేయించుకున్నారు మూడు రోజులయ్యిందావిడపోయి బ్రాహ్మలచేత కర్మ చేయించాను" శాస్త్రాలొప్పుకుంటాయా అన్న తర్కం అతనికి తట్టలేదు.

"కన్నవాళ్ళెవరూ దగ్గరలేకపోతే ఆఖరికి నువ్వే కూతురువయ్యావన్నమాట. ఏం శారదా" అతనిస్వరం హెచ్చుస్థాయిలో వుంది. ఉబుకుతున్న ఉద్రేకం ఆపాలనే యత్నంలో అలా అన్నాడు.

శారద ఏం మాట్లాడలేదు. ఆమెకు ఏడుపాగక ఎక్కిళ్ళు వస్తున్నాయి, తేరుకుంటానికి పది నిమిషాలు పట్టింది.

ఆవిడ చనిపోయేముందు ఏమన్నారో తెలుసా? ఒక్కకోరిక కోరారు. బహుశః అలాంటికోర్కె ఎవరూ కోరరేమో! అతను తలపైకెత్తాడు ఆలోచనగా.

ఎలాగైనా మీరు తన కథ వ్రాయాలట.

శ్రీధరరావు తలకుంచించుకుపోయింది. అతనేమీ మాట్లాడకపోవడం శారదను ఆశ్చర్య పరిచింది.

అతను వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. "నేను దుర్మార్గుడ్ని శారదా నాకు పిచ్చెత్తితే బావుడ్ను." శారద అతని తల లాలనగా నిమిరింది. ముఖాన్ని వ్రేళ్ళతో ఎత్తి చల్లగా చూసింది. ఆ చూపులో శ్రీధరరావుకు ఏదో కన్పించింది. ఆ తర్వాత శ్రీధరరావు ఎన్నోసార్లు కథ వ్రాద్దామని ప్రయత్నించాడు. కానీ నిత్యదరిద్రంలో కలసిరాని కాపురంతో రోజు ఒక పీడకలలాగా బ్రతికిన ఆవిడ కథ నతను వ్రాయనే లేకపోతున్నాడు. వ్రాసినా అది పూర్తిగా ఆవిడ కథకాదు.

ఎందుకంటే ఆవిడకథ ఒక దరిద్రం. అదో చీకటి. అదంతా కన్నీళ్ళమయం.

పత్రికలో కథలు చదివిఏడ్చే ఓపిక ఎవరి కుంటుంది?

పదిబారల దూరంలో శవం పడుంటే, దాన్ని దాటుకుని తొంగిపోయే ఈ విరామంలేని నాగరికపు మనిషికి అటువంటి చీకటి గదుల్లోకి చూసేందుకు శ్రద్ధాలేదు, శక్తిలేదు, పైగా భయంకూడాను.

తె.క.స.
సభ్యులు
బల్ చక్కటివారు.



# గళ్ళ నుడికట్లు - ఆధారాలు : బంగారు సరోజినీ దేవి

ROSLYN, NEW YORK.



**అడ్డము:**

1. వైకుంఠ నది
6. పుత్రిక
9. నన్నయ,తిక్కన,ఎఱ్ఱాప్రెగ్గడ
10. - - - దాకా తిని
12. అర్ధరాత్రి తరువాతి కాలము
13. కోపగించి
16. ఏనుగును నడుపుతూ తిరగబడ్డాడు
18. ముక్కోలయి
19. అసలు కానిది
21. సొరుగు
22. మెరుపులాంటి వయస్సు
24. తికమక
26. ఈ నుడికట్లులో ఒకటి
27. లక్ష్మీదేవి
28. గ్రామాధికారులలో ఒకరు
30. బంగారము
31. సంధ్యాకాలము

(జవాబులు 31 వ పేజీలో)

**నిలువు**

1. తెనాలి రామకృష్ణుడు యిడికలాండా
2. సూర్యుడు
3. ఏటా అమ్మవారికి జరుగు పండుగ
4. నీతి
5. తిరగబడిన ముసలితనము
6. తలక్రిందులయిన
7. పద్యముగా తిను ద్రవపదార్థము
8. నీరు
11. తెలుపు కాదు
14. సుమతీ శతక పాదము. ధనమదెవచ్చును
15. తలక్రిందులయిన పర్వతము
17. మజ్జిక
19. రాజు
20. ఆవకాయ చెట్ల తోపు
21. కలికితే.... ఒక వాడుక
23. ముడి
25. సర్వజీవరాసులూదీనిసముహామే
29. మౌనముగా నుండువాడు.

## WORD SEARCH PUZZLE: "GETTING AROUND"

The following words are located in the enclosed puzzle. Please find them.

**AIRPLANE, BUS, CAR, BICYCLE, SHIP SUBWAY, RICKSHAW, CARRIAGE, TRAIN.**

.. By Anupama Kattoju (19 yrs.)
Mahway, NJ

## ఎండాకాలంలో ఓ రోజు

పొద్దున్నే మంచంమీద నుంచి
నిద్ర లేచీ లేవకుండానే
వైతాళిక గీతం పాడుతుంది
తొలి సూర్య కిరణం
ఆపై ఆఫీసుకు వెళ్తున్నామా
విశ్వాస పాత్రుడైన సేవకునిలా
వెన్నంటే వస్తుంది వదలకుండా
మధ్యాహ్నం బస్సెక్కుతామా
మనకంటే ముందే వచ్చి
మన పక్క సీట్లోనే కూర్చుంటుంది
ఆప్త బాంధవునిలా
ఇక సాయంత్రం ఇంటి ముఖం
పట్టినపుడు కూడ
వీడ్కోలు గీతం వినిపిస్తుంది
మలి కిరణం

మందరపు హైమవతి

## ::ANSWERS::

A7QYBLOTEFGHIJKLMNOPQRSTUVWXY7QMBTOPSMLESWLAKMASDFGHJKLMNOPUIY
BICYDLQR7BCDEFGKLLPPNNDDSABCDEFGHIJKLMNOPQRSTUVWXY7ASDFGHIJKLM
CULVERBATEMONEYQSPRNLMOTABCDEFGHIKLJEALKFASDFGHJKLMCERWASDFGHJ
DTSPQRSIJKLMANNEQUINOPQRSTUVWXY7AIPTLAEWQRTTYUIOPOADAFESKLJWQE
RATQRSTNKYDOLPPL7FAMEQRSTUVWXY7AIPTLBEFRTWERTYUIOPLKMJNHYBGTVF
AMBCDEFGHIJKPQRMYGBNFRSTUVWXY7ABCLMYAQWSERFTGHYJUIOLKOPOYIVCXE
CDEFGHIJKLMNROPQRSTUVWXY7ABCDEFGOIPQASDFEWRTYUIOPLKJHGFDSA7XCV
AETSPOTYBANOIQRSTUVWXY7ACERLNPATPGQSQWERTYUIOPLKJHGFDSA7XCVNMK
FBUTQPU7CBOPARSTRPLNACBTYGANPRCOTFIDASDFGHJKLPOIUYTREWQASDFRET
GCDEFGHIJKLMNOPQURSTUVWXY7DELTAPESIPUIOPLKJUHYGTFRDESWQA7XCVBN
HOMESAMESWLALKINGTNOPQRSTUVABCDRSTUASDFGHIJKLMNOPIRESFTLTYUIJN
IPNOFGAPTKNIWALKINGASDEFGGUKIABEKIABUCDEFGGUHIJKMNHYUIOPLKNHBG
JOSTUVIXYSABCDEIFGHIJKLMNOPQRSTUVWXABCDEFGHIJKLMNOPQRSTUVWXY7A
KANGAROOKSBUTTLNOPTJY7ABCDEFGHIJKLMNOPQUSTUVWXYZASDFGHJKLMNADT
LBMOPQRCTLY7UUBGHIJKLMBCDEGHIJKLMNOPQRSTUVWXYZJKLMASDFGHJKLMNO
YABWUSMALNIQPPCBA7BTMYZFORTSPLYENALPRIASDFGHASDFGHJKLMNBVCXZQW
NIARFREQF7TFLYNOT7PQRSTUVWXY7ABCDEFGHIJKLMNOPQRSTUVWXY7ASDFGHJ
OLBSNOPETABCDEFGHIJKLMNOPQRSTUVWXY7ASDFGHIJKLSHIPTYHGBVCX7ASDF
PFYDOTSABCDEFGHIJKLMNOPQRSTUVWXYZASDFGHIJKLMNOPTLOPUSUTHIENGES
QRSTUVWXY7EFGHIJKLMNOPQRSTUVWXY7ATDSAGHJKLMNBVCXZQWERTYUIOPLMK
RABCDEFSUBGHIJKLMNOPQRSTUVWXY7ABCDEFGHIJKLMNOPTRSTUVWXYZASDFGH
TEDSA7XCVBQWRTEYUIOPLKMNJHBGVFREDXSA7QWERTYUIOPLKJHGFDSA7XCVBN
RSTUVWXYZABCDEFGHIJKLMNOPQRSTUVWXYZASDFGHIKLJHNBVCX7AQWERTYUIO
ABCDEFGHIJKLMNOPQRSTUVWXY7ASDGHUIOTREWQA7XSDCFVGBHNJMKOPLIUJHY
IJKLMNOPQRSTUVWXY7ASDFGHJKLMNOIUHBVCXZAQWSEDRFTGYHUIJNHBGTFVCD
NAHSKCIRPOIKJUMNBHYGTFRDESWQAZXCVBNMLPOKIJUYHGTBVFREDCXSWQA7SW
YAWBUSGFDSA7XCVBTGFRDESWAELCYCIBCGFDSAQWERTYUIOPLMKJNBHGVFRDCX
7CXCVTGHETBSDXERASDFFGASDFGHHJKLPOIUYTREWQA7XCVBNMKLJUIOPRFDCX
CAACARRIATEREGAIRRACASDFGHJKLPOIUYHGTRFDEWSAQ7XCVBNMJKLOPIUJHY
WAHSKCIRDSA7XREWQASDFGHJKLPOIUYTREWQZXCVBNMKLOPIKJUHYTGFREDWSAR

## విముక్తి

బ్రతుకు నిస్సారమై
విముక్తి తప్పనిసరి అయింది
అందుకే
పూజారికి వేశ్య కావలసివచ్చింది
వేశ్యకు భగవంతుడు కావలసివచ్చాడు.

—భూషి కృష్ణదాసు, గుంటకల్

Just before the war in Rāmāyana, Vibhishana advised his elder brother Ravana to make peace with Rama by sending Sita back to Him. he has also cautioned Ravana about the impending perils of war and the heroic exploits of Rama. Instead of listening to his brother, Ravana banished Vibhishana from Laka and Vibhishana approached Rama and Lakshmana for shelter.

At that point Sugriva, Jambavan, Angada, Sharabha and Mainda (The monkey king and his ministers) advised Rama either to send Vibhishana away or to exercise extreme caution in dealing with him. Only Hanuman was very favourable for Rama's giving shelter to Vibhishana. After listening to all the monkey leader's advice, Rama said the following: "Kings have two avowed enemies, their kinsmen and their neighbours, who turn against them in times of adversity. That is why Vibhishana is here. In the case of a king even a virtuous relative is a suspect. Coming to accepting the assistance of a foe, the scriptures say like this. I am not related to the Rakshasas nor Vibhishana is desiring our kingdom. It is certain that his compatriots are informed about Vibhishana's departure and for this reason we should receive him. Whether Vibhishana be ill-intentioned or not, he cannot do me the least mischief. I can slay all pisachas, danavas, yakshas and Rakshasas with a single arrow if I desire it so. It is said in the scriptures how a pigeon with whom his adversary had taken refuge entertained him and invited him to partake of his own flesh, even though he was the ravisher of his mate. Such was the hospitality offered by a pigeon; what should therefore a man like myself not do? That great ascetic Kandu, son of the great sage Kanva) said, " A miscreant who approaches with joined palms, seeking refuge, should not be slain, in the name of humanity, even if he be a foe. The unfortunate or the fearful who plead for shelter or throw themselves on the mercy of their enemy, should be protected by him who is master of himself."

Therefore, it is heinous crime not to give shelter to those who petition it on this earth, it is to deprive oneself of heaven and glory and to lose one's strength and prowess. So I follow the excellent counsel of sage Kandu - "ANY BEING WHO AHS SOUGHT REGUE WITH ME, - SAYING - " I AM THINE" - IS ASSURED OF MY PROTECTION, I SWEAR IT." I shall offer him security whetehr he be Vibhishana or Ravana himself." So saying Rama offered protection to Vibhishana. The exact verse Rama said was - **"Sakrudeva prapannāya Thavāsmīthi cha Yāchathe, Abhayam Sarva Bhūthebhyō Dhadhāmyētat Vratam Mama."** The importance of this verse is that one should realise that he is a -Prapanna- that he is without anyone to protect him and he is purely dependent on His mercy and one should also say - Thavāsmi - I am Yours, and this saying I am Yours should be whole-hearted and with Trikarmasudhi (i.e. with purity of mind, speech and action). Finally one should beg for His mercy - Yāchate -. Then, certainly Lord Rama says He will protect anyone who is surrendering to Him in that way and also He says "I SWEAR IT". So what all we have to do is to realise that none can save us from this repeated cycle of Birth and Death except Lord Rama and appeal to Him in all humility, with all our heart soul that "I AM YOURS" and beg for His mercy and RAMA WILL GIVE US SALVATION.

---

బలయుతులకు దుర్బలులకు
బల మెవ్వఁడు, నీకు నాకు బ్రహ్మాదులకున్
బల మెవ్వఁడు, ప్రాణులకును
బల మెవ్వం డట్టి విభుఁడు బల మసురేంద్రా!

అహంకారానికి ప్రతిరూపం హిరణ్యకశిపుడు. సౌజన్యస్వరూపం ప్రహ్లాదుడు. ఇద్దరి మధ్య పెద్ద వాదమే జరిగింది. 'నేను తప్ప ఇంకెవడు గొప్ప' అని తండ్రి విదివాదం. 'అందరినీ మించినవాడు ఆపై నొక డున్నాడు' అని కొడుకు సంవాదం. 'ఎవని బలం చూసుకుని వాదిస్తున్నావు?' అంటే 'ఎవడు సృష్టికే కాదు, సృష్టికర్తకే బలమో ఆ విభుడే నాకు బల' మని ఆ పరమభక్తుని సమాధానం.

'బల' శబ్దం ప్రాసస్థానంలో మరీమరీ రావడం ఈ పద్యానికి కొండంత బలం.

"మందార మకరందాలు" నుండి.
శ్రీ సి. నారాయణ రెడ్డిగారి [illegible]

**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

§§§§§ SPECIAL SALES §§§§§
is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768

¶ Exit 131 off Garden State Parkway - Take left at the exit. Then Sharp left - Right at next light.

# P A U L  R.  R A J A N

## ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar



Professional Quality Transfer of
VIDEO TAPE through

# DIGITAL SYSTEM

(From PAL (for India/Pakistan) to NTSC
(for U.S./Canada) or NTSC to PAL)
FREE PICK-UP and FREE
DELIVERY DOOR-TO-DOOR
ANYWHERE IN THE U.S./CANADA
AT NO EXTRA CHARGE.
Transfer done at very competitive rates.
NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**

# R.K. VIDEO DUB INC.

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)
IN N.Y. STATE, CALL
(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757
IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181
Ask for Rita or John
IN FLORIDA, CALL (305) 372-9443



MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043



# V R D  S Y S T E M S

## CONSULTANTS

SPECIALIZES
IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

# పరిష్కారం

*డా॥ నందివాడ పుతలీబాయి, హైదరాబాదు.

— నాటిక —

ప్రధాన పాత్రలు:

| | | |
|---|---|---|
| వెంకటరామయ్య | : | పెళ్ళికూతురి తండ్రి. |
| శేషమ్మ | : | పెళ్ళికూతురి తల్లి. |
| సీత | : | పెళ్ళికూతురు. |
| రామయ్య | : | వెంకటరామయ్య స్నేహితుడు |
| నారాయణ | : | పెళ్ళికొడుకు తండ్రి. |
| మాణిక్యం | : | పెళ్ళికొడుకు తల్లి. |
| చలపతి | : | పెళ్ళికొడుకు. |
| మోహన, శేఖర్ | : | పెళ్ళికొడుకు స్నేహితులు. |
| వరలక్ష్మి | : | చలపతి చెల్లెలు. |
| కామేశ్వరరావు | : | రామయ్య స్నేహితుడు. |
| దుర్గ | : | కామేశ్వరరావు కూతురు. |

*

వెంకటరామయ్య: అమ్మలూ! అమ్మ ఏదమ్మా?

శేషమ్మ: ఆ! వస్తున్నా. (చీర కొంగుకి చేతులు తుడుచుకొంటూ) ఏమన్నారు వాళ్ళు?

వెంక: (నవ్వుతూ) నిలబెట్టి వివరాలడగటం న్యాయమేనా చెప్పు. మంచినీళ్ళైనా ఇవ్వావా?

శేషమ్మ: అయ్యో! నీళ్ళు నన్ను తాగించమంటారా? అది మన వియ్యాలవారి పని.

వెంక: నిజమేననుకో. నాకు అమ్మాయి పెళ్ళిచేయాలని తపన వున్నట్టే వాళ్ళకి తమ కొడుక్కి పెళ్ళిచేయాలని హడావిడి పడుతున్నారు. అబ్బాయి మహా పసందుగా ఉన్నాడు. వాళ్ళ అమ్మాయికీ సంబంధాలు చూస్తున్నారు. పిల్లవాని తండ్రి నిర్మొహమాటంగా చెప్పేసాడు ఏమైనా కట్నం తప్పదని. మేమైనా కట్నం ఇయ్యాల్సిందే అమ్మాయికి. మేం డబ్బు మూటకట్టుకోవాలనుకోవటం లేదు. నలుగు పైబిల్లకైతేనే ఆలోచిద్దాం అన్నాడు.

శేష: అంటే?

వెంక: ఏం లేదు. ఆ చేత్తో పుచ్చుకొని ఈ చేత్తో ఇస్తాడన్న మాట. అబ్బాయి రెండేళ్ళుగా ఇంజనీరుగా పనిచేస్తున్నాడు.

శేష: వాళ్ళ ఉద్దేశంగూడా సబబుగానే ఉంది లెండి. ఉబ్బుదేం ఉంది. అమ్మాయి సుఖంగా ఉంటే అంతే చాలు మనకి.

వెంక: ఔననుకో! కాని అమ్మాయి అమ్మాయి సుఖంగా ఉండొచ్చునేమో గాని ఉబ్బులేదన్నది నిజం!

శేష: మీరలాగనుకోవద్దు. నా బంగారం, దానిదే కదా. నా పొలం బాగానే ధర పలుకుతోంది.

వెంక: నీ పసుపు కుంకుమకి మీ నాయనిచ్చింది నన్ను వాడుకోమంటావా?

శేష: మీరున్నారు కదండీ నాకు పచ్చగా పసుపు పండు లాగా! వాస్తవానికి దిగండి పోనైనా! నా మాట కాదనకండి. వాళ్ళని సాయంత్రం పిల్లని చూడటానికి రమ్మనండి.

శేషమ్మ ఆనందానికి అవధుల్లేవు. ఇల్లంతా సర్దింది. వెంకటరామయ్య తోచకుండా గదిలో పచారు చేస్తుండగా - వచ్చిన పెళ్ళివారికి హడావిడిగా స్వాగతం పలుకుతాడు. చలపతి, మాణిక్యం, నారాయణ గదిలో కూర్చుంటారు. ఫలహారాదులయ్యాక సీతని తీసుకు వస్తుంది శేషమ్మ. అంతదాకా మలంతా పరిశీలనగా చూస్తున్న నారాయణ దంపతులు పిల్లని శ్రద్ధగా పరిశీలిస్తారు. చలపతి ఇబ్బందిగా కదులుతుంటాడు.

మాణిక్యం: [ఆప్యాయంగా చూస్తూ] పేరేమిటమ్మా?

సీత: [సిగ్గుపడుతూ] సీత.

నారాయణ: ఎంతదాక చదివావు?

సీత: ఎనిమిది పాసయ్యాను.

చలపతి: తరువాత ఎందుకు చదవలేదు.

వెంక: ఆడపిల్లల బడిలో ఆ తర్వాత క్లాసులింకా పెట్టలేదు. మగపిల్లల బడిలో చదివించటం ఇష్టం లేకపోయింది.

నార: మంచిపని చేసారు. నిత్యవ్యవహారానికి పాటి చదువు చాలు.

మాణి: పాటలొచ్చునా?

శేషమ్మ: సంగీతం చెప్పించలేదు. కాని పాటలొచ్చు. పాడు తల్లీ.

సీత: నీవుండేదా కొండపై ..... [అపశ్రుతులతో పాడుతుంది]-[చలపతి నవ్వుతూ వింటాడు]

నారాయణ: మరి వస్తాం బావగారూ!

వెంక: చిత్తం. దయవుంచండి. మళ్ళీ ఎప్పుడు కలుద్దాం?

నారాయణ: అన్నీ ఆలోచించుకొని మంచిరోజు చూసి రండి. ఈలోగా మావాళ్ళని, అబ్బాయిని కనుక్కొంటాను.

మాణిక్యం: [రహస్యంగా:] చలపతీ మీ స్నేహితులొచ్చారు

వరలక్ష్మి: మా అన్నయ్య పెళ్ళి!

మోహన: [వస్తున్న చలపతికెదురెళ్ళి వీపు చెళ్ళుమని పించి] వెధవ చెప్పలేదేంరా?

చల: నాకే తెలియదురా! నిన్న సాయంత్రం నాన్న అమ్మ పిల్లని చూసొద్దాం రమ్మంటే వెళ్ళాను.

మోహన: వెళ్ళమంటే వెళ్ళావు. పెళ్ళిచేసుకోమంటే చేసుకుంటావు. అంతేనా! భేష్!!

మాణిక్యం: అదేంటయ్యా! మీ ఫ్రెండు నేమన్నా చేదు మింగమన్నామా? అలాగంటున్నావు. ఇంకా మాటలు పూర్తికాలేదు.

[మోహన ప్రశ్నార్థకంగా చూస్తాడు]

మాణి: వరమ్మకి సంబంధాలు చూస్తున్నాం. ఎవరూ 3కి తగ్గటం లేదు. పోన్లేదైనా ఇచ్చేట్టయితే ఈ సంబంధం కుదురుస్తాం చలపతికి. పిల్ల బాగానే వుంది. మనమ్మాయీ ఎదిగి వుంది. చెప్పొద్దూ! తలుచుకొంటేనే నిద్రపట్టదు నాకు. ఎక్కువ ఇవ్వలేనంటాడు వాళ్ళనాయన. బాబుకి నచ్చింది కనుక నలుగిచ్చినా సరిపెట్టుకుందామని వుంది.

మోహన: ఏంటిరా? మన ఓటేటప్పుడులో ఘనస్పూర్తిపోయిందేమివి - నీవన్న మాటలు నీకే గుర్తులేవా?

[చలపతి నిట్టూర్చాడు]

మోహన: గొర్రెలా అమ్ముడుపోడం న్యాయం కాదని ఎన్నిసార్లు ఢంకా కొట్టావు!

చల: సంసారాలింటివని ఎన్నడూ తప్పలేదురా! ఆదర్శాలు మరువలేదు. నిజాలు కాదనుకోలేను. ఎటూ తెల్చుకోలేకపోతున్నాను.

మోహన: పెళ్ళావుతావే! ALL THE BEST. మళ్ళీ కలుస్తా నమ్మా. వస్తా.

చల: ఒరే! ఇప్పుడే మనవాళ్ళకి చెప్పకురా!

మోహన: TAKE IT EASY.

వెంక: బావా! నిన్ను నారాయణ గారింటికి వెంటబెట్టుకొని పెళ్ళిమాటలు కుదర్చమంటున్నది మీ చెల్లెమ్మ.

శేషమ్మ: అవునన్నయ్యా. నీకీయన సంగతి తెలుసుకదా! ఏదీ కాదన్లేరు. వాళ్ళడిగినంతా మనమియ్యలేం కదా

వెంక: నా కూతురి పెళ్ళి నేను చేయలేకపోతే నువ్వు మీ అన్నా చేయండి పోనీ.

రామయ్య: కోప్పడకు బావ చెల్లెమ్మని. ఆడది మెచ్చిన మొగుణ్ణి పెళ్ళాన్ని మెచ్చిన పెద్దమనిషిని చూపవయ్యా ఈ గ్రామంలో!

వెంక: ఒక్కడు ఆడంగి మొగాడు లేడు గనుక.

రామయ్య: అబ్బబ్బ. చెల్లెమ్మ అన్నదని ఆటపట్టిస్తున్నావా? నిజంగా కోపమా? ఆమె అన్నది కనుక చెబుతున్నావా కాని, నేను లేక ఏ వ్యవహారమైనా చేసావా? చేస్తావా? అయితే నేనువస్తాం మరి తొందరగా?

వెంక: బాగా చెప్పావు! నేనెట్టాగా చెబుతాగా! ఇంతలో ఆ తొందర దేనికి మనిషికి.

రామయ్య: ఆడకట్టు పోనిస్తూ.

నార: రండి, రండి. పెద్దలు మీరుకూడా వచ్చారా

రామ: మేమిద్దరం కృష్ణార్జునులం.

నార: అమ్మాయ్. వెంకటరామయ్యగారొచ్చారు. తాంబూలం పంపిచ్చమ్మా. ఆ! ఏమిటి సంగతులు.

రామ: మీరు చెప్పాలి. మా బావ మహా ఆదుర్దాగా వున్నాడు

నార: అమ్మాయి మా అందరికీ నచ్చింది.

వెంక: చాలా సంతోషం. చల్లటి కబురు విన్నాను. (ముఖాన తేనెలు మహదానందంతో వుంటాడు)

నార: అన్నీ మాటాడుకుంటే విడియ తాంబూలాలు పుచ్చుకోవచ్చు.

రామ: మరి మీ ఉద్దేశం చెబితే —

నార: ఇచ్చేవారు మీరు- మీరు కానీయండి.

వెంక: అమ్మాయి కోడలైతే చాలు. సందేహించకుండా చెప్పండి మీ అభిప్రాయం.

నార: మీరు చెప్పండి పెద్దలు.

రామ : అమ్మాయికి 20 తులాల బంగారం వుంది. ఎకరం పొలం, పాతికవేలిస్తాడు. ఏదో అంతకన్నా ఎగ లేదు మా బావ.

నారా : (మౌనంగా వూరుకుంటాడు).

రామ : ఏమంటారు.

నారా : మొన్న రాధాకృష్ణయ్యగారి పిల్లని చూశాం. రెండు వడ్డాణాలు ఉన్నాయి. చిన్న నగలు కాకుండా నాలుగెకరాల పొలం, ఏభై రొఖ్ఖం ఇస్తానన్నాడు. భూమి కొస్త తక్కువ కాని - లక్ష్మీకళ ఉట్టిపడుతుంది.

రామ : నాకేతడు కావాల్సినవాడే మంచి కుటుంబం. ఖాయం చేసుకోలేకపోయారా?

నారా : కుర్రకారుకేం చెప్పగలం. మాకందరికీ నచ్చిందండి. తల్లి బ్రతిమాలింది మా వాణ్ణి. ససేమిరా అన్నాడు మనరోజులా.

రామ : రాధాకృష్ణయ్య కూతురు నాకు తెలుసులెండి.

నారా : మరి నన్నడుగుతారెందుకు?

రామ : కారణం తెలుసుకుందామని.

నారా : మనుగులో సుద్దులాట దేనికి? నాలుగు ముతే తాంబూలాలకి సిద్ధం.

వెంక : పోదాం పద బావా.

రామ : మాటుతో సరిపెట్టుకోండి.

నారా : మా వాళ్ళతో చెప్పివస్తానుండండి.

(లోపలికి వెళ్ళి మాణిక్యంతో సర్ది చెప్పబోతాడు. ఆమె మండిపడుతుంది. నారాయణ వెనక్కి వచ్చి) ఇంకో మాట చెప్పండి చూద్దాం.

రామ : మేం ఇదికూడా తలకెత్తుకు పెట్టి తేవాల్సిందే.

నారా : మేం సొమ్ము దాచుకోం. మా పిల్లకి చేయాల్సిందే కదా!

వెంక : కానీ బావా!

మాణి : (లోపల్నుంచి) ఇదిగో మాట.

నారా : ఏమిటీ ఇంకా ముచ్చటలా- నువ్వు మనిషివి కావు. నే వెడుతున్నా మరి పిలవకు.

రామ : ఏమిటి ప్రసన్నంగా లేరు!

నారా : ఈ ఆడవాళ్ళతో పేచీ. లాంఛనాలు వేర తేల్చుకోమంటుంది.

రామ : అన్నీ అందులో కలిపేయండి.

నారా : నా వల్ల కాదు. శక్తిలేనప్పుడు మీ తప్పులేదు. వదిలేయండి. నమస్కారం.

వెంక : ఇంతచిన్న విషయానికేముంది లేండి. అచ్చట ముచ్చట కామనిస్తే అలాగే కానిద్దాం. మంచిరోజు చూసి కబురు చేయండి. వస్తాం.

నారా : మంచిది. సంతోషం బావగారూ!

రామ : (గడపదాటాక) (కోపంగా) బావా! నీకు మతిపోయిందా? అంత సొమ్ము ఎక్కడ్నుంచి తెస్తావ్?

వెంక : మీ చెల్లెమ్మ తన పొలం, కట్నం ఇచ్చుకోమంది నాకే పై ఖర్చునుకో.

రామ : బాగానే వుంది. పిల్లాడికేం చేస్తావ్.

వెంక : నీకిస్తా బావ! (పకపకా నవ్వుతాడు).

రామ : మీ పెద్దబ్బాయి కలెక్టరవగానే మనకందడని వూరుకొన్నా. ఎప్పట్నుంచో వియ్యమందాలనుకొన్నా నా కొడుకుని నీ అల్లుడిగా చేసుకో. వాడికి, నాకీ చుక్కెదురు! వేలెడు లేడు బారెడు నీతులు చెపుతాడు. పెళ్ళి వాడిష్టమట. అదుపులో పెట్టుకో. పిల్లనిచ్చుకో. నాకు మిగిలింది వాడే. వాడు నన్ను చూస్తాడని నమ్మకం లేదు. ఇద్దరం చెరో అరుగుమీద కబుర్లు చెప్పుకుంటూ గడిపేద్దాం కాలం!

వెంక : నీకేదో మతిపోయిందని నా అనుమానం - సరే. పద. ఇంటికి.

---

శేషమ్మ : అమ్మయ్య! వచ్చారా. ఏం చేసారు?

వెంక : నేనంటే నీకు లుసుగాని ఏం చేసుకొస్తానో నీకు తెలియదా! ఖాయం చేసుకు వచ్చాను. రాత్రేళ్ళ నా బంగారు తల్లికి తగ్గవాడిని.

రామ : మీ నాన్న కొండమీద కోతిని తెచ్చాడు నీకు.

సీత : (సిగ్గుగా) ఫో మామయ్యా.

శేషమ్మ : అసలు సంగతి చెప్పండి.

వెంక : మీ అన్నడుగు.

రామ : [struck] మాడన్నా. కాని అన్నీ కలిపి నలుగను: నువ్వేమో నీ పొలం ఇస్తానన్నావుగా. నేనేమీ తక్కువ తిన్నాడనుకోన్నాడు మీ ఆయన.

శేషమ్మ : ఔననుకో. (నీళ్ళు నములుతుంది).

వెంక : ఏం బెంగలేదే. అల్లుడొచ్చిన వేళ మంచిదై అంతా కలిసివస్తుంది. నా చిట్టితల్లి బుల్లికారులో నన్ను చూడటానికి వచ్చేటప్పటికి పెంకు వసారా డాబా అవాలే నోష్!

రామ : ఎట్లా అవుతుంది?

వెంక : సైడ్ బిజినెస్ చేస్తా. మా చినబాబు పెద్దయ్యే సరికి చూసుకో!

రామ : నీ లాటి వాడే వెర్రికుదిరింది- రోకలి బండ చుమన్నాడుట. బావా! నే పోతా.

వెంక : రేపు మీ ఇంటికి భోజనానికి వస్తున్నా.

రామ : అలాగే చెల్లెమ్మని తీసుకురా.

వెంక : అదేం కుదరదు. నేనొక్కణ్ణే వస్తా.

రామ : అలాగే రావయ్యా మహానుభావా!

---

వెంక : (ఫోన్ చేస్తూ) ఎందుకొచ్చానో నీకు తెలుసుగా!

రామ : ఏదో వ్యవహారం ఉందనుకొన్నాలే.

వెంక : భూమి అమ్మకం నువ్వే చూడాలి బావ. ఆలోచిస్తుంటే నా బుర్ర పగిలిపోతోంది.

రామ : ఒక్కమాట విను. నేను నీ వాడిని. అమ్మకం చూస్తాను. కొన్ని డబ్బు చేతిలో పడేదాక ముహూర్తం జోలికి పోకు.

వెంక : అలాగే. నువ్వు హామీ ఇచ్చాక గుండెమీద చేయి వేసుకు నిద్రపోతాను.

---

శేషమ్మ : మీరు అలాగ వెళ్ళారు. వియ్యంకులుగారొచ్చారు అర్జంటుగా మాట్లాడాలి. షికారుకి వెడుతూ వచ్చాను మళ్ళీ వస్తానన్నారు. అదిగో మాటల్లో వచ్చారు రండన్నయ్యగారూ!

నారాయణ : జాతకాలు బ్రహ్మాండంగా కలిసాయండి.

శేష, వెంక : చాలా చల్లని మాట చెప్పారు

నారా : మరి ఎల్లుండి తాంబూలాలు పుచ్చుకొందాం. 28న ముహూర్తం. శాస్త్రుర్లు చెప్పాడు మరి ముహూర్తాలు లేవని.

వెంక : (తెల్లమొహంవేస్తూ) టైం చాలదండీ.

నారా : అన్నీ బజారునుంచి వచ్చేవే. మన ఊరి సాయం ఉంటుంది. బంగారు పెడకండి. కళ్యాణం వచ్చినా కక్కు వచ్చినా ఆగదన్నారు పెద్దలు. ఏ మాటకామాటే చెప్పాలి. మా వాడు సంబంధానికి సుముఖంగా ఉన్నాడు. శుభస్య శీఘ్రం. అనిపించెయ్యండి వస్తా మరి.

---

(సీత స్నేహితులు వస్తారు గుంపుగా)

శారద : ఏమే సీతా! మాకు చెప్పావేగాదే నువ్వేమిటు తింటున్నావని.

లక్ష్మి : అప్పుడే మరచిపోయావా మమ్మల్ని.

సీత : గొడవచెయ్యకండే. మళ్ళీ అందరి దగ్గరకి రండి. పూలు కోసుకుంటూ కబుర్లు చెప్పుకుందాం.

దుర్గ : జాకీపాట కొట్టావట కదే నాన్న చెప్పాడు.

సీత : అట్లా వూరుకోవే నా మనసేం బాగాలేదు.

లలిత : అదేం చిత్రం - కలవారబ్బాయి. అందగాడు. ఇంజనీరు.

సీత : (కళ్ళనీళ్ళతో మొహం పక్కకి తిప్పుకొని) నాన్న నా పెళ్ళికోసం పొలం అమ్ముతున్నాడు నాకీ పెళ్ళి ఇష్టం లేదు.

లక్ష్మి : నీకెందుకే ఈ గొడవలన్నీ. అతను నీకు నచ్చాడా- లేదా?

సీత : నిజం చెబుతున్నా. నాకా ధోరణే పట్టలేదు. మా తమ్ముడి మాటలే చెవిలో రింగుమంటున్నాయి.

దుర్గ : ఏమన్నాడే?

సీత : ఈ కట్నాలు పోవాలట. ఇవి బేరాల అమ్మకం లాటిదంటాడు.

లక్ష్మి : రేపు అతని పెళ్ళికి కట్నం వద్దనమను చూద్దాం

దుర్గ : ప్రపంచం పుట్టిన దగ్గర్నుంచి ఉన్నదే కదా! ఇవాళ నీకోసమై వస్తుందా?

సీత : నాకదంతా తెలియదు. మా వాళ్ళు ఉన్నది కాస్త కరగించి నాకు పెళ్ళిచేయటం ఇష్టం లేదు

లలిత : (నిట్టూర్చి) నీవన్నది నిజమే. కాని దానికి కనీసం మన హయాంలో నడుం కడదాం.

మన పిల్లలకి పుట్టుకోవద్దు.

లక్ష్మి: పోనీ బాగానే చెప్పావు. ప్రస్తుతానికి అడ్డు చెప్పలేరు పాపం!

లలిత: పోవే. వెధవ వేళాకోళం. ఇప్పటికే! మా అన్నయ్యకి చలపతి, మోహన స్నేహితులు. చలపతి మంచివాడే గాని మెత్తనివాడు. ఎవర్నీ కాదనలేడు - అన్నాడు అన్నయ్య.

దుర్గ: అయితే ఫరవాలేదు. వాళ్ళు ఒక రకం. సొంతంగా ఆలోచించరు. చిన్నప్పుడు తల్లిదండ్రుల మాట, పెద్దయ్యాక భార్య మాట వింటారు. నీకు ఫరవాలేదే సీతా!

లలిత: మా అన్న ఇదే మాటన్నాడు. మా అన్న నాకైన ప్రపంచ విషయాలు, మంచి సంగతులు చెప్తాడు. దెబ్బలాడడు. నేనే తను చెప్పింది గ్రహించేటట్టు నెమ్మదిగా చెబుతాడు. ఇదే మోహన ఉన్నాడా? మహా మొండి. నిర్మొహమాటస్తుడు. ఎంత మాటైనా అనేస్తాడు. చాలా మంచివాడు మళ్ళీ!

దుర్గ: నువ్వు బెంగపడకే సీతా! ఇప్పటికే ఆ దేవుడే ఉన్నాడు.

సీత: నాకా నమ్మకం ఏనాడో పోయింది. సరే పొద్దు గూకింది. పోదాం. లోపలికి పదండి.

[సశేషం]

[* ముగింపు వచ్చే సంచికలో]

## చీకటి కోణాలు
## సజీవ సమాధి

— ఇందిర

ఎక్కడా లేని ఎండా
ఎడారి నొక దానిని
సృష్టించగా —
ఇసుక పొరల్లో...
పెట్రోలు పాతర
అదృష్టాన్ని
అందలమెక్కించగా —
ఖజానాల్లో...
మూలిగే
ధనరాశుల మదంతో
వివిధ దేశాల నుండి
దిగుమతి చేసుకున్న
ఉత్తమ వంశ సంజాతులు
జనానా
బందిఖానాల్లో...
అసూర్యం పశ్యలుగా —
అలాగే
ఎప్పట్లాగే
పాలిపోతూ
సోలిపోతూ
జీవిస్తున్నారు
జీవచ్ఛవాలుగా —

—o0o—

## READER'S VIEWS.

" I hereby propose that any office bearers of TFAS should work as volunteers and gain experience in running the cultural functions, catering and administration for a minimum period of two years and should be recommended by at least five members.

- Dr. K. Bapineedu
Franklin Lakes, NJ

"I really had a good time on April 16th at the Ugadi function. It gave me a chance to seel old and make new griends. There were a lot of good programs. I really liked the puppet show because it was really good and also brought variety to the Telugu functions, because it is different from the usual dances and dramas. I think it would be good if there were more new programs of such a kind."

- Anupama Kattoju
Mahwah, NJ

YOUR VIEWS ARE IMPORTANT TO US.

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

◇ Checking and Savings Accounts (at New York Branch)

◇ Certificates of Deposit including Euro dollar deposits

◇ Remittance Facilities

◇ Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.

**It is the quality of service that makes the difference.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

# సుందర కాండము
## — ఉషశ్రీ

### లంకా దహనం

ఆలోచించాడు హనుమంతుడు. ఒక్కసారి లంకా నగరమంతటా అవలోకించాడు. మనం వచ్చిన పని పూర్తయింది. కాని కొంచం మిగిలినట్టనిపిస్తోంది. అశోకవనాన్ని ధ్వంసం చేశాను. మహాయోధులయిన రాక్షసులను నేలకూల్చాను. వీని సేనలో కొంత భాగాన్ని యమసదనం చేర్చాను. ఈ కోటను నాశనం చేస్తే మనం వచ్చిన పని పూర్తవుతుంది. దానితోపాటు ఈ అగ్నిహోత్రునికి కూడా కొంత తృప్తి కలిగించాలి.

అందుకోసం కొన్ని భవనాలు తగులబెట్టడం మంచిది.

యోహ్యయం మమ లాంగూలే
దీప్యతే హవ్యవాహనః
అస్య సంతర్పణం న్యాయం
కర్తుమేభిర్ గృహోత్తమైః॥

ఒక్కదూకు దూకి రావణసేనాపతి అయిన ప్రహస్తుని భవనం నలుమూలలా అంటించాడు. ముందుకు సాగి మహాపార్శ్వ, వజ్రదంష్ట్ర, శుక, సారణ, జంబుమాలి, రశ్మికేతు, మకరాక్ష, ఇంద్రజిత్తు, కుంభకర్ణ, కుంభ, నికుంభాది మహావీరుల భవనాల చుట్టూ నిప్పు ముట్టించాడు.

విభీషణుని సౌధం విడిచిపెట్టాడు.

రావణుని రాజసౌధాన్ని సమీపిస్తూ ప్రళయకాల మేఘంలా గర్జించి దాన్ని అంటించాడు.

అగ్నిశిఖలు ప్రజ్వలిస్తున్నాయి.

ప్రచండవాయు తరంగాలు లంకలో సుడిగాలులు రేపుతున్నాయి.

నగరం అంతా అగ్నిజ్వాలలే.

పెట పెట ధ్వనులు. పెళ పెళార్భాటాలు

ఆర్తనాదాలతో రాక్షసులు వీధులలో పడ్డారు.

కూలుతున్న భవనాలు పుణ్యఫలం పూర్తికావడంతో అంతరిక్షం నుండి నేలకూలుతున్న సిద్ధుల భవనాల వలె వున్నాయి. పసిపిల్లలకు పాలిస్తున్న తల్లులు రెండుచేతులతో తమ బిడ్డలను గట్టిగా పట్టుకొని రోదిస్తూ వీధులవెంట పరుగులు తీస్తున్నారు. సౌధాగ్రాల మీద నిలబడిన నారీజనం మంటలు చుట్టుముట్టడంతో ఆ వేడిని భరించలేక క్రిందికి దూకుతున్నారు.

అగ్నిజ్వాలలకు కరిగిపోయిన రత్నమాణిక్య ఖచిత సువర్ణభూషణాలు ప్రవహిస్తున్నాయి. ఆ అగ్ని శిఖలు ఒకచోట పూర్తిగా వికసించిన మోదుగ పువ్వుల గుంపుల్లా వున్నాయి. మరొకచోట విరగబూసిన బూరుగు పుష్పాల్లా వున్నాయి. వేరొకచోట ఎర్రని కుంకుమ జల్లినట్లుంది. పరమశివుని బాణాగ్నిలో త్రిపురాలు మండుతున్న దృశ్యం సాక్షాత్కరించింది.

వాయుప్రేరితమై అగ్నిజ్వాలలు వలయాలుగా తిరుగుతున్నాయి. ఆ అగ్నికి రాక్షస దేహాలు ఆజ్యధారలు అవుతున్నాయి. అవి మేఘమండలాన్ని దాటి పైకి పోతున్నాయి.

లంకానగరంలో ఎక్కడ నిలబడినా ఆర్తనాదమే.

మండి మండి ఆరిన భవనాలనుండి ధూమరేఖలు నల్లకలువల తోరణాల్లా వస్తున్నాయి.

వీడు వానరుడు కాదు. యముడో, వరుణుడో, సూర్యుడో, రుద్రుడో, త్రినేత్రుడో, వజ్రపాణియో, కుబేరుడో, చంద్రుడో, వీరెవరూ కాక అగ్నిహోత్రుడే ఈ రూపంలో అవతరించాడేమో! అది కాకుంటే చతుర్ముఖ ప్రజాపతి మనమీద ఆగ్రహంతో వానరరూపం ధరించి లంకను తగలబెట్టడానికి దిగి వుంటాడు. వైష్ణవతేజం ఇలా దిగినా దిగి వుండవచ్చు! అని లంకలో అనుకుంటూ ఉంటే—

లంక అంతా అంటించి హనుమంతుడు త్రికూట గిరి శిఖరం మీద సింహంలా కూర్చున్నాడు.

మనస్సులో ఒక్కసారి రామచంద్రుని స్మరించుకున్నాడు.

హనుమంతుని అద్భుత కార్యాన్ని తిలకించి గరుడ, గంధర్వ, దేవ, దానవ, సిద్ధ, సాధ్య గణాలు సంతోషంతో గగన వీధిని నిలబడి వాని పరాక్రమాన్ని ప్రశంసించాయి.

క్వచి త్కింశుక సంకాశాః
క్వచిత్ శాల్మలి సన్నిభాః
క్వచిత్ కుంకుమ సంకాశాః
శిఖా వహ్నేశ్చకాశిరే॥

లంక పూర్తిగా అంటించి సముద్ర తీరం చేరి తన వాలాన్ని దానిలో ముంచి మంటపోతున్న నగరాన్ని చూశాడు. ఒక వంక భయం, మరొక వంక సంభ్రమం, ఇంకోవయపు సిగ్గూ కలిగాయి.

నేనేం చేశాను!

ఎందుకోసం దీన్ని తగులబెట్టినట్లు!

ఆగ్రహం కలిగితే దాన్ని అణచి పెట్టుకోగలిగినవాడే వివేకి. ఆవేశంతో అఘాయిత్యానికి దిగేవాడు పరమ మూర్ఖుడు. కోపం వస్తే ఏ పాపమయినా అవలీలగా చేయగలం.

గురువును చంపడానికి వెనుకాడం.

సాధువులనూ, సజ్జనులనూ అకారణంగా హింసించగలం.

ఎవరితో ఏం మాట్లాడాలో తెలీదు.

అందువల్లనే ధీమంతు లయినవారు క్రోధాన్ని నాగుబాము కుబుసాన్ని విడిచినట్టు విడిచేస్తారు.

నేను ఆవేశానికి లొంగి లజ్జాహీనుడనై, దుర్బుద్ధితో ఈ దహనకర్మ సాగిస్తున్నప్పుడు సీతాదేవి ఏమవుతుందో అని కూడా ఊహించలేదు. ఈ మంటల్లో ఆవిడ కూడా భస్మం అయి వుంటే ఏమిటి గతి! నా కంటె స్వామిద్రోహి ఉండరు.

రావణుని మీద ఆగ్రహంతో ఈ దారుణానికి తలపడి సర్వనాశనం చేసుకున్నాను.

ఇప్పు డిక ఒకటే దారి. ఆ అగ్నిజ్వాలలో నేను కూడా దూకడం. ఈ సముద్రంలో మునిగి బడబాగ్నికి ఆహుతి కావడం. లేదా తిమింగిలాల ఉదరంలోకి పోవడం.

ఇంత జరిగాక సుగ్రీవుని ఎదుటకు వెళ్ళి నిలబడగలనా! రామలక్ష్మణులను చూడగలనా! నేను చేసిన ఈ అకార్యంతో ముల్లోకాలూ త్రిలోకాలలో ఈ కపిప్రకృతిని పరిహసిస్తూనే ఉంటాయి. రాక్షస స్వభావానికి లొంగి ఎంత నైచ్యానికి ఒడిగట్టాను.

ఇప్పు డింక సీత మరణించిందని తెలియగానే రామలక్ష్మణులు ప్రాణత్యాగం చేస్తారు. ఆ మిత్రుని దశ చూసి సుగ్రీవుడు తన బంధుకోటితో నశిస్తాడు. ఈ వార్త విని అయోధ్యలో భరత శత్రుఘ్నులు ప్రాణాలు విడిచిపెడతారు.

ఎంతటి అకార్యానికి తలపడ్డాను!

ఇంతకూ కారణం నా కోపం.

అని విపరీతంగా చింతిస్తూండగా కొన్ని శుభ శకునాలు గోచరించాయి.

నేను పొరబడుతున్నాను. మంగళరూపిణి అయిన సీతాదేవిని అగ్నిహోత్రుడు అంటలేడు.

ఆమె తేజస్స్వరూపిణి. అగ్నిని అగ్ని ఏం చెయ్యగలదు!

తేజశ్శాలి, ధర్మస్వరూపుడూ అయిన రామచంద్రుని భార్య, తన గుణశీలాలతో తనను తాను రక్షించుకోగల యిల్లాలు.

ఆవిడ ఎదుట ఈ అగ్ని ఎంత!

(తరువాయి 25 వ పేజీలో)




**Dama Venkaiah**
140-14 Laburnum Ave.
Flushing, NY 11355
718/762-7173
718/961-3654

TAXES, INSURANCE AND PENSION SERVICES

SEMINARS on Taxes and Pension Matters in each area.

CALL FOR CONVENIENT LOCATIONS

**Northwestern Mutual Life®**
The Quiet Company.® Where actions speak louder than words.

If you have missed opening KEOGH PLAN for 1987, you still have time till APRIL 15 for deductions

ACT IMMEDIATELY.

In New Jersey call (201) 463-0876

అథవా చారు సర్వాంగి
రక్షితా స్వేన తేజసా!
న నశిష్యతి కల్యాణీ
నాగ్ని రగ్నౌ ప్రవర్తతే॥

న హి ధర్మాత్మన స్తస్య
భార్యా మమిత తేజసః
స్వ చారిత్రాభి గుప్తాం తాం
స్ప్రష్టు మర్హతి పావకః॥

సీతా రాముల ప్రభావం చేత కాకపోతే ఇంతగా జ్వలించిన అగ్ని నా తోకను వేడెక్కించ లేదే! నా తపశ్శక్తితో, పాతివ్రత్యంతో, సత్యవాక్పాలనతో, ఏకాగ్రచిత్తంతో ఉన్న సీతాదేవియే అగ్నిహోత్రుని మండించగలదు. అగ్నికా శక్తి లేదు.

అనుకొని తృప్తిపడుతుండగా గగనవీధిలో ఎగురుతున్న చారణులు - ఓహో. ఈ వాయునందను డెంతటి వాడు! ముల్లోకాలలో ఎవరికీ తేరిచూడరాని లంకా నగరాన్ని భస్మం చేశాడు. రాక్షసయోధులందర్నీ కర్తవ్యతామూఢులను చేసి శోకసముద్రంలో ముంచాడు. అంతకంటె ఆశ్చర్యం!

అశోకవనంలో జానకీదేవి నిశ్చలంగా ఉన్నది.

ఆ మాటలు విన్నాడు. అతని హృదయం సంతోషంతో తరంగితమయింది. అయినా ఒక్కమారు తన కంటితో ఆమెను చూసి వెళ్ళాలని నిశ్చయించుకుని శింశుపా వృక్షం చేసి, ఆ ఛాయలో పసి వాడకుండా వున్న సీతను చూసి:

అమ్మా! నేను అదృష్టవంతుడను అని అంజలి ఘటించాడు.

జానకి: నాయనా! ఇంత సాహసం నీకే సాధ్యం. సత్కీర్తిని సాధించే బలపరాక్రమాలు నీకే ఉన్నాయి. ఒక్క విషయం మరచిపోకు. రామచంద్రుడు లంకానగరాన్ని తన బాణాలతో చీకాకుపరచి నన్ను తీసుకువెళ్ళడం మంచిది. ఏది ఎలా చేయాలనేది ఆయనకు మనం చెప్పనవసరం లేదు.

హను: అమ్మా! త్వరలోనే రామచంద్రుడు వానర భల్లూక సేనాసమేతంగావచ్చి అఖిల శత్రునాశనం చేసి, నీ మనస్సుకి ఆనందం కలిగిస్తాడు. ఇక నాకు సెలవమ్మా!

అని బయలుదేరి సముద్రతీరాన వున్న అరిష్ట పర్వతం అధిరోహించాడు.

మహోన్నతమయిన ఆ గిరి శిఖరాలమీద మేఘాలు ఉత్తరీయాలవలె ఉన్నాయి. రాళ్ళమీద సూర్యకిరణాలు పడి కనులు మిల మిల లాడిస్తున్నట్టుంది. సెలయేటి మంద్రధ్వనులు వేదగానాన్ని తలపించాయి. 'ఆకాశాని కెదిగిన దేవదారు వృక్షాలు పర్వతుడు తన మహాబాహువులు పైకెత్తినట్లున్నాయి. గాలికి వూగిసలాడే రెల్లు తోటలతో అది కంపిస్తున్నట్టుంది. వాయుపూరితమయి వెదురువనాలు నిర్విరామంగా కూజిస్తున్నాయి. మహాసర్పాల వూపిరి పర్వతం విడిచే నిట్టూర్పుల్లా, మంచు నిండిన గండశిలలు ధ్యాన సమాధులలో మునులా వున్నాయి.

వివిధ వర్ణశోభిత సుమరాజితో తరువులు.

ఆ పరిసరాలలో మహర్షి, యక్ష, కిన్నెర, గంధర్వులు.

సింహాలతో గుహలు.

శార్దూలాల విహారాలు.

అటువంటి పర్వతం ఎక్కి ఒక్కమారు కలయజూసి, దేహం పెంచి, కుప్పించి గగన వీధికి లేచాడు.

ఆ పాద తాడనానికి పర్వతం ముక్కలు ముక్కలయింది.

పెరుగు పడి మోడువారిన ట్లయాయి మహావృక్షాలు.

విరిగి పడే గుహలలో సింహాల గర్జనలు దిక్కులు దద్దరిల్ల జేశాయి.

ఆ కొండ మీది విద్యాధర స్త్రీలు భయభీతలై జారిన వస్త్రాలతో, చెదరిన అలంకారాలతో గగన మార్గానికి లేచారు.

క్రోధం విషసర్పాలు తలలు చుట్టుకుని, పడుముల విరిగి మరణించాయి.

అంత ఎత్తయిన కొండ హనుమంతుని పాద పీడనంతో పాతాళానికి దిగిపోయింది.

అక్కడ ఒక కొండ వుండేదని గుర్తు కూడా లేకుండా పోయింది.

గగన వీధిని బయలుదేరాడు హనుమంతుడు.

(ఇంకా వుంది)

అప్పులతను : ఏమమ్మా! మీ ఆయన ఏడీ? నా కిస్తానన్న డబ్బు ఆడాపైనల్లో పువ్వుల్లో పెట్టిస్తానన్నాడు. కాని నేనొస్తే కనిపించటం లేదు. ఎక్కడకెళ్ళాడు.

ఆమె : పువ్వులు కొనుక్కురావటానికి బజారుకెళ్ళారేమో!

— కె. రఘుపతి, సికిందరాబాదు

## ఉరితీయబడుతున్న వర్ణమాల

ఓ సోలెడు అక్షరాలు (మరియు ప్రసేక్ సీతారామారావు)

రాజ్యాంగం సాక్షిగా
మీ జోలెలో భిక్ష వేస్తారు-
పొదుపుగా వాడుకోండి
కలాల నాలుకల మీద ప్రశ్నార్థకాలు పుట్టించకండి-
సమాధానాలు సచివాలయాల్లో
రహస్యంగా పాతివేయబడతాయి-
ప్రసవించబోతున్న తల్లులారా
ఆగండి-
ప్రభుత్వ అనుమతి కావాలి
పుట్టిన పసికందుకు
స్తనం అందివ్వాలనుకుంటున్నారా
మండలాధికారికి అర్జీ పంపండి
గాలిపీల్చాల్సిన అవసరం ఉందా
మూడు శ్వాసలు మాత్రం పీల్చండి
అదీ పచ్చకార్డుంటేనే సుమా-
మీ ఆవిడతో పడక సుఖం పొందాలనుందా
పర్మిషన్ తెచ్చుకోండి
ఖద్దరుతోనో ఖాకీతోనో ఎటెస్ట్ చేయించండి-
పిచ్చి పావురమా
ఆకాశంలోకి ఎగరదలిచావా
తానాలో సంతకం పెట్టిపో-
కలంపట్టిన గులాబీపూవా-అసెంబ్లీ వాకిట విరియకు
లాకప్‌లో మరణిస్తావ్-
ఇక్కడ చావూ పుట్టుకా ఏదీ నీ స్వతం కాదు

నువు మూసే దృశ్యం నువు పీల్చే గాలి
నువు కూర్చే పదమూ అన్నింటి మీదా రాజముద్ర
ఉండాలి-
ఇక్కడ బలపాలు పెన్సిళ్ళు పెన్నులు అన్నీ రద్దే-
ఇసుక పలకల మీద ఓనమాలు దిద్దారా
వేళ్ళు నరికేయబడతాయి-
మీ అక్షరాభ్యాసాలు
భవిష్యత్కవితా చిత్రపటాలు కావని హామీ ఇవ్వండి


**With Best Compliments From**

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"........

IATA

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

For more information please call:-
Mr.VIVIAN
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

చాలు-హుషారుగా వుంటుంది. దయ్యమైనా ఫర్వాలేదు...." అన్నాడు నవ్వటం ఆపి.

ముసయన అతడికేసి అదోలా చూశాడు.

బస్సు పూర్తిగా ఆగిపోయింది.

డ్రయివర్- కండక్టర్ కేసి చూశాడు. కండక్టర్- రంగారావుకేసి చూశాడు.

వాళ్ళ చూపుల్ని అర్థం చేసుకుని "మీకేం భయంలేదు.... నేనున్నాను.... ఆ మనిషి నిజంగా దయ్యమే ఐతే దాని అంతు నేను తేల్చుకుంటాను" అన్నాడు హుషారుగా నారాయణ.

అప్పుడు బస్సు కదిలింది.

ఆ యువతికి దగ్గరయ్యింది. ఆగిపోయింది.

వెంటనే డోర్ తెరిగాడు కండక్టర్. ఆ యువతి లోపలకు ఎక్కి ఖాళీగా వున్న రెండో సీట్లో కూర్చుని హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి డబ్బులు తీసి ఇచ్చి టిక్కెట్టు తీసుకుంది.

రెండు నిముషాల్లోనే ఆ యువతి నిజంగానే మనిషనీ. దయ్యం కాదనీ వాళ్ళంతా గ్రహించారు.

"చూశారా....అందమైన ఆ ద దా న్ని చూసి మీరంతా దయ్యమని భయపడ్డారు" అన్నాడు నారాయణ చిన్నగా.

"అవును. ఇప్పటివరకూ మనం ఆ కబుర్లే చెప్పుకుంటున్నాం కదూ" అని నవ్వేశాడు రంగారావు. కండక్టరు కూడా తేలిగ్గా నవ్వాడు ఆ యువతి తల్లోవున్న మల్లెపూల సువాసనలను పీల్చుకుంటూ.

నారాయణకు ఆ యువతి అందం చూడగానే మనసులో ఏవో వికృతమైన వూహలు కదిలాయి. రంగారావుకూడా హృదయంలో ఆ యువతి గురించి ఆలోచనలు చేస్తున్నాడు. కండక్టరు ఆమె ఎటువంటి మనిషి అయి వుంటుందో అంచనా కడుతున్నాడు.

డ్రయివరు కూడా ఆ యువతి తన సొంతమయితే ఎంత బావుంటుంది అనే ఆలోచనలోనే వున్నాడు డ్రయివ్ చేస్తూ-

ఉన్నట్టుండి ఆగిపోయింది బస్సు అందరి ఆలోచనలను చెదరగొడుతూ.

"ఏమయ్యింది?" నారాయణ అడిగాడు. అతడికి మనసులో బస్సు చెడిపోతే బావుండుననే కోరిక వుంది.

డ్రయివర్ మాట్లాడలేదు ఓ ఐదు నిముషాలు. ఆ తర్వాత పది నిముషాలు ప్రయత్నంచేసి "లాభంలేదు .... చెడిపోయింది" అంటూ డోర్ తెరుచుకుని కిందికి దిగాడు.

అతను దిగగానే కండక్టరు. రంగారావు. నారాయణ కూడా దిగారు.

"చచ్చిపోయాం....ఇప్పుడు మనకేమిటి దారి? ప్రయత్నం చెయ్యండి డ్రయివర్ గారూ" అన్నాడు రంగారావు.

"ఇక నావల్ల కాదు.... ఇది నావల్లయ్యే రిపేర్ కాదు...." అని నిర్మొహమాటంగా చెప్పారు డ్రయివర్.

"ఇప్పుడేం చేస్తాం? ఈ రాత్రికి ఈ బస్సులో జాగరణ చెయ్యటమేనా? .."

"అంతే....ఈ మధ్యలో ఏదయినా వెహికల్ వస్తే అందులో వెళ్ళడం.... లేకపోతే రేపు వచ్చే ఫస్టు బస్సులోనే వెళ్ళాలి" అన్నాడు కండక్టరు

"మీరేం దిగులుపడకండి. ఈ రాత్రి మనకు బ్రహ్మాండంగా గడిచిపోతుంది. ఎందుకు అనవసరంగా వర్రీ అవుతారు?" అన్నాడు నారాయణ చిన్నగా.

"ఏమిటి మీరనేది?" అన్నాడు రంగారావు.

అప్పుడు నారాయణ వాళ్ళకు బస్సులోనే కూర్చుని వున్న ఆ యువతిని చూపిస్తూ చిన్నగా గుసగుసగా ఏదో చెప్పాడు.

వాళ్ళు విని "నిజంగానా!" అన్నారు ఆశ్చర్యంగా. ఆ వెన్నెట్లో వాళ్ళ కళ్ళు సంతోషంతో. ఆశతో- ఉత్సాహంగా మెరిశాయి.

"అవును. ఆ తెల్లచీర- మల్లెపూలు చూస్తుంటే మీకు అర్థంకావడం లేదా? పూర్తిగా అదే కేసు. లేకపోతే ఈ అర్థరాత్రి వేళ ఎందుకు బయలేరుతుంది? ఇలాంటి బజారు ఆడవాళ్ళని నేను సులభంగా గుర్తుపట్టగలను. వాతావరణం ఎలా వున్నదో చూడండి. ఎందుకు మనం సమయాన్ని వృధాచెయ్యటం?" అన్నాడు చిన్నగా-

"అవును..నిజమే..అదేకేసు.. లేకపోతే పెళ్ళికాని ఓ అందమైన ఆడది ఇట్లా తెల్లచీరతో మల్లెపూలతో ఎందుకు బయల్దేరుతుంది?. ఆయన చెప్పిందే నిజం" అన్నాడు డ్రయివర్.

"మీరు ఊ అనండి. నేను అసలు విషయంలోకి దించుతాను" అన్నాడు నారాయణ ఉత్సాహంగా.

అంతా తలలు వూపారు హుషారుగా.

వాళ్లలా మాట్లాడుకుంటున్నప్పుడు ఆ యువతి చిన్నగా కిందికి దిగింది

అప్పుడు నారాయణ ఆ యువతి దగ్గరగా వెళ్ళి. "వాతావరణం హుషారుగా వుంది కదూ" అన్నాడు వెకిలిగా నవ్వి.

ఆమె మాట్లాడలేదు అదోలా అతడికేసి చూసింది.

"సరే కబుర్లెందుకు?అలా పక్కనేవున్న జొన్నచేలోకి వెళదామా?" అన్నాడు.

అప్పుడాయువతి "మీరు చదువు. సంస్కారం వున్న మనుషులేనా?" అన్నది తీక్షణంగా చూస్తూ

నారాయణ మళ్ళీ వెకిలిగా నవ్వి. "నలుగురం వున్నామని భయపడుతోంది. ఇక మాటలతో లాభంలేదు ఆ జొన్నచేలోకి ఈడ్చుకెళదాం" అన్నాడు ఆ యువతి భుజం మీద చెయ్యివేసి.

డ్రయివర్ ముందుకువచ్చాడు. తర్వాత మిగిలిన ఇద్దరూ ఎంతో ధైర్యంగా ముందుకువచ్చారు అక్కడ మానవ మాత్రుడెవడూ లేడు కాబట్టి.

ఆ యువతి నోరుమూసి పక్కనేఉన్న జొన్నచేలోకి లాక్కెళ్ళారు. అప్పుడే బస్సులో నించి కర్రపోటు వేసుకుంటూ ముసలాయన కిందికి దిగాడు..

రెండు నిమిషాల్లోనే లాగిపెట్టి తన్నినట్టు కీచుగా అరుస్తూ షాక్ కొట్టిన వారిలా ఆ నలుగురూ రోడ్డుమీదకు పరుగున వచ్చిపడ్డారు ముసలాయన దగ్గర..

ఒక నిమిషం తర్వాత ఆ యువతి చెదిరిన చీర కుచ్చెళ్ళు సరిచేసుకుంటూ అక్కడికి వచ్చి "స్టేజీ యాక్టర్ కమలాకరం పేరు మీరు వినే వుంటారు. ఆ కమలాకరాన్ని నేనే.... ఆడ వేషం వెయ్యటంలో ఈ ప్రాంతంలో నన్ను మించినవాళ్ళులేరు. రాత్రిపూట ఇలా అప్పుడప్పుడు నేను ప్రయాణాలు చేస్తూ వుంటాను. ఇక్కడికి దగ్గర్లోనే వున్న ఓ పల్లెటూళ్ళో చిన్న నాటికవుంటే వేసి ఈ ఆడవేషంలోనే బయల్దేరాను. మళ్ళీ రేపు సాయంత్రం నేను ఈ వూరికి రావాలి. ఇంతకు ముందుకూడా ఓ సారి ఓ ముసలాయన నన్ను రేప్ చెయ్యబోయాడు నిజంగానే ఆడదాన్నని. ఆయనా మీలాగే ఖంగుతిన్నాడు. ఏం మగాళ్ళండీ మీరు? నిజంగా ఆడదాన్నే ఐతే ఈ అర్థరాత్రిపూట ఒంటరిగా ప్రయాణం చెయ్యగలనా?" అన్నాడు యువతి వేషంలో వున్న కమలాకరం.

ఇంతలోనే "దయ్యాలు. దయ్యాలు" అని అరిచాడు ముసలాడు.

"ఎక్కడా?" అన్నారు వాళ్ళు ఖంగారుగా

"ఎక్కడో కాదు. ఇక్కడే. మీనలుగురే అసలైన దయ్యాలు. చదువు-సంస్కారం వున్న మీరే మీతో ప్రయాణంచేసే ఆడదాని మానాన్ని బలితీసుకోటానికి రాక్షసుల్లా ప్రవర్తించారు. దయ్యాలు మీకంటే ప్రమాదకరమైనవా?నిజంగా దయ్యాలే ఉండి వుంటే మీకంటే అవే నయం. ఈ ఆడ వేషంలో వున్న మనిషి మగాడు కాబట్టి సరిపోయింది. ఒకవేళ అన్నెం పున్నెం ఎరుగని అవసరం కొద్దీ ప్రయాణంచేస్తున్న ఆడకూతురయితే?" -వెన్నెట్లో. వాళ్ళ తలలు వంగిపోయాయి.

— ప్రతాప రవిశంకర్

## ఇదీ ప్రేమంటే !

ఏమండీ
ఏమిటండీ ?
చిన్న మాట
చెప్పండి.
అబ్బే మరేం లేదు.
అయితే సరే
అరెరె.... అలా వెళ్తారేం. నా మాట వినండి.
(చిరునవ్వుతో) ఊ.... చెప్పండి గబగబ.
ఓహ్.... నేను.... నిన్ను....మామూలే మరి.
అదా సంగతి. ఛ.... పోండి.
నిన్ను వదిలి ఎలా వెళ్ళను. నేను నిన్ను ప్రేమిస్తున్నానోచ్.
అలాగా. ఎంత అదృష్టం. నేను కూడా అంతే.
ప్రేయసీ !
ప్రియా !
(ఇద్దరూ కలసి)ఆహా..ఏమి భాగ్యమూ. ఎంతో ఆనందమూ.. లల్లలా....
సరేగానీ ఓనా ప్రేయసీ
ఏవిటి ప్రియతమా?
అడగటం మరిచా. నీ పేరూ?
పేరులో ఏముంది.
చదువూ ?
చదువెందుకు చెప్పు
ఉద్యోగమో?
హా.... అదే ప్రధానమా ?
ఈ డొంక తిరుగుడెందుకు .... కట్నం ఎంతిస్తావ్ ?
ఏమిటా పిచ్చి ప్రశ్న?
నా బొంద. ఎంతిస్తావో చెప్పేయ్ముందు
డిమాండా....?
అవును. చెప్పి తీరాల్సిందే.
ఎహె పో
ఛీ పో
నీతో మాట్లాడ్డం నాదే బుద్ధితక్కువ.
నాదీనూ.
ప్రేమట ప్రేమ. సిగ్గులేకపోతేసరి.పోపో
ఫూల్. ఇడియట్
స్కౌండ్రల్-గెటవుట్.

— జంధ్యాల శరత్‌బాబు


GRAND OPENING ON MAY 16, 1987

*************************************

§§§ P R I Y A   F A B R I C S §§§

*************************************

( I.E.M. INC. )

56 BROADWAY, PASSAIC, NJ 07055

TELEPHONE: (201) 779-0772

## SAREES, DRESS MATERIAL & CORALS ###

#### costume tailoring ####

( Ladies Dresses, Salwar Kameej , & Saree Blouses etc. )

FOR YOUR FABRIC & BEST COSTUME TAILORING NEEDS V I S I T P R I Y A

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.



Century 21

ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

o Buying a home
o Selling a home
o Commercial and Investment propert
o Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*



# Krishna M. Vempaty

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333



# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:
1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# మెరుపును మింగిన ఉరుము

"ఏయ్! వయ్యారి భామా! వగలమారి పిల్లా! నా వైపు చూడవే"

"………"

"నీ నడకలో హొయ లున్నవి చానా!"

"………"

"నువు—నడుస్తువుంటే నిలువదె నా మనసు."

"…. ……"

"ఓ లలనా! ఓ పుగువా! చూడవె నా వైపు!" గబగబా అడుగులేస్తున్న సుజాత వెనక్కి తిరిగి ఓ స్మైల్ విసిరింది. రోడ్డు పక్కనవున్న నియాన్ లైట్ల కాంతిలో ఆ నవ్వు తెల్లగా మెరిసిపోయింది. వెనకాలే అనుసరిస్తూ నడుస్తున్న శేఖర్ ఎగిరి గంతేసి ఈలేశాడు.

రాత్రి 9గంటల సమయం మొదటి ఆట వదిలారు జనం అంతా వెళ్ళిపోయారు. అందుకనే శేఖర్ ఈల విని హీరో వర్షిప్ చేయటానికి రోడ్డుమీద మరెవరూ లేరుకాని. వెనక కొంతదూరంలో నక్కి నక్కి నడుస్తున్న శేఖర్ మిత్రుల గుండెలు దడదడ మన్నాయి. అసలు వాళ్ళకోసమే ఈల వేశాడు శేఖర్.

శేఖర్ అమలాపురంకాలేజీలో ఓ చిన్న సైజు హీరో. అందగాడనే చెప్పాలి. సుజాతని మాత్రం అందరూ కాలేజీ బ్యూటీ అంటారు ఎంత అందగత్తో అంత పెంకిదని కూడా స్టూడెంట్స జనవాక్యం ఆపెంకి గుర్రాన్ని లొంగదీసి తన వల్లో వేసుకుంటానని శపథం చేశాడు శేఖర్. శేఖర్ కాన్ఫిడెన్సుకి కారణం లేకపోలేదు. చాలా మంది గరల్ స్టూడెంట్సు అతనంటే పడి ఛస్తారని పుకారు. అయితే ఈ ప్రయత్నంలో శేఖర్‌కి డిఫీటు తప్పదని అతని మిత్రుల గట్టి అంచనా. తమ అంచనా ఎంతవరకు గట్టిదో తేల్చుకోటానికే వాళ్ళు వెనకాల నక్కి-నక్కి నడుస్తున్నారు. ఇప్పుడు వాళ్ళకి, శేఖర్ వేసిన ఈల ఒక అశని పాతం అయికూర్చుంది. అయినా పట్టు వదలని విక్రమార్కుల్లాగా ముందుకు కదుస్తూనే ఉన్నారు.

ఇనుమడించిన ఉత్సాహంతో శేఖర్ కొంచెం స్పీడు పెంచాడు సుజాత కూడా మరీ స్పీడుగా నడుస్తూ వెనక్కి తిరిగి ఒక వాలుచూపు విసిరింది. తన గమ్యసాధనలో ఆ చూపు మరో మైలురాయిగా ఫీలయ్యాడు శేఖర్ రెట్టించిన విజయగర్వంతో శేఖర్ ఒకడుగు ముందుకువేసి "డార్లింగ్" అని సుజాత చేతిని మృదువుగా పట్టుకోబోయాడు.

"ఉండు. డియర్!" అని చిరునవ్వుతో చేయి పక్కకిలాగి నడక స్పీడు పెంచింది సుజాత.

పక్కనే నడుస్తున్న శేఖర్, "నీ ప్రేమనందుకోగలిగిన నాకు ఎవరెస్టు శిఖరాన్నధిరోహించినట్టుంది సుజాతా" అన్నాడు.

"ఊహూ!" అంది సుజాత వయ్యారంగా.

"నిజం డార్లింగ్. ఈ ప్రపంచంలో నా అంత అదృష్టవంతుడెవ్వడూ లేడు." ఓరచూపుతో అన్నాడు శేఖర్.

'అలానా!' అన్నట్టు సుతారంగా చూసింది సుజాత.

"ఇంక నువ్వు నాదానివి. నేను నీవాడిని. నీకోసం ఏదైనా చేస్తాను సుజాతా" షర్టు కాలరు సర్దుకుంటూ అన్నాడు శేఖర్.

"అబ్బా" అని కృతజ్ఞతాపూర్వకంగా నవ్వింది సుజాత.

వెనకనించి అంతా చూస్తున్న శేఖర్ మిత్రులు కుదేలయిపోతున్నారు. "శేఖర్ అనన్నంత పనీ చేశాడురా. సుజాతనే వల్లో వేసుకున్నాడు క్షణాల్లో"—ఆశ్చర్యపడిపోతున్నారు శేఖర్ మిత్రులు. ఇంకేం జరుగుతుందో చూద్దాం అనే క్యూరియాసిటీతో ముందుకు మాత్రం సాగుతూనే ఉన్నారు.

అందరి నడక సాగుతూనే ఉంది. బస్ స్టేషన్ దగ్గరకి వచ్చేటప్పటికి జనసంచారం కనిపించింది సుజాత స్టేషను ఆవరణలోకి ప్రవేశించింది. ప్రక్కనే శేఖర్ వున్నాడు. అమలాపురం కాలేజీలో చదువుతున్న సుజాత రోజూ ముమ్మిడివరం నుంచి వచ్చి వెళుతూ ఉంటుంది. ఆ రోజు కమల ఇంటికి వెళ్ళి రావటం వల్ల రోజూ కంటే ఆలస్యంగా చేరింది బస్ స్టాండుకి. ఇక లాస్ట్ బస్సే వుంది. పదింపావుకు కానీ బయల్దేరదు. ప్రయాణం హడావుడిలో అటూఇటూ తిరుగుతున్న జనం చుట్టూ ఉన్నారు. సుజాత చటుక్కున పక్కకి తిరిగి వెకిలి నవ్వు నవ్వుతూ నుంచున్న శేఖరు చెంప ఛెళ్ళుమనిపించింది.

జనంచుట్టూ మూగారు. ఇది 'ఈవ్ టీజింగ్ వ్యవహారం అని వెంటనే గ్రహించిన ప్రజానీకం. శేఖర్‌ని నానా తిట్లూ తిట్టి, చెంపలు వాయించారు. దూరంగా వున్న శేఖర్ మిత్రులు ముందుకు దూకితే వాళ్ళ గతేమవుతుందో ఊహించుకుని. వెనకనించే చల్లగా జారుకున్నారు.

"పోలీసులకప్పగిద్దాంరా. ఈ రోడ్ సైడు రోమియోనంగతి వాళ్ళే చూసుకుంటారు." అన్నాడు ఒకడా గుంపులో. అదే తడవుగా విస్తుపోతూ నోటమాటరాకుండా నుంచున్న శేఖర్‌ని లాక్కుపోబోయారు కొందరు.

సుజాత వాళ్ళని ఆపుచేసి. "ఇంక చాలు ఊరుకోండి! ఈపాటికి బుద్ధొచ్చుంటుంది హీరోకి ఇక వదిలేయండి పాపం" అంది పళ్ళు కొరుకుతూనే.

"ఏమిటమ్మా! ఇటువంటి బేవార్సుగాణ్ణి వదిలేయమంటావా!" అని కళ్ళు పెద్దవి చేసారు అందరూ.

"నామాట విని వదిలేయండి. ఇతనెవరో కాదు నా క్లాసమేటే. ఏదో బుద్ధి గడ్డితిని చేసాడీ రోజు. ఇక బుద్ధొస్తుంటుంది." అని బతిమాలింది సుజాత.

ఆ జనం విసుక్కుంటూ. "ఇదెక్కడి లిటిగేషనురా. మధ్యన మనం ఫూల్స్ అయ్యాం. వాళ్ళూ వాళ్ళూ ఒకటే పోదాం పదండిరా" అంటూ సుజాతని కూడా సున్నితంగా తిట్టుకుంటూ. చెల్లా చెదరయి పోయారు.

ఇంకా పూర్తిగా తేరుకోని శేఖర్‌నిచూసి సుజాత. "జాగ్రత్త! బి కేర్‌ఫుల్! సుజాత అంటే ఇప్పటికయినా తెలిసిందా!" అని ఓ ఉరుము ఉరిమి అప్పుడే ప్లాట్‌ఫారమ్ దగ్గరకొచ్చిన ముమ్మిడివరం బస్సెక్కి కూర్చుంది. విగ్రహంలా నిలబడిపోయాడు శేఖర్.

—కృష్ణస్వామి

---

ఓ కుర్రాడు పాఠం చదువుతూ తన తండ్రిని అడిగాడు. "నాన్నా… నాన్నా సింహం నోట్లో తల దూర్చడం అంటే ఏమిటి?"

"నేను మీ అమ్మతో కాపురం చెయ్యడం!"



# శ్రావణంలో వర్షాలు లేవు

పరీక్షలై పోయాయి. ఒక్కొక్కరే. హాస్టలు ఖాళీచేసి వెళ్ళిపోతున్నారు. మేం ముగ్గురం ఏదో సినిమా చూడడానికి పోయాం. సినిమా చూస్తున్నాం గాని మనస్సుల్లో ఉత్సాహం లేదు. భాష తెలియని మహా పట్నంలో దారి వెతుక్కుంటున్న ప్రవాసులలాగు ఆందోళన పడుతున్నాయి మా మనస్సులు. తరువాత కార్యక్రమం ఏమిటి? పై చదువులకు వెళ్ళడమా? ఏవైనా ఉద్యోగాలకి ప్రయత్నం చెయ్యడమా? లేక ముగ్గురం కలిసి ఏదైనా వ్యాపారం మొదలుపెట్టడమా? సాయంత్రమంతా చర్చించాం. సినిమా అయిపోయి హాస్టలుకి వస్తూ తోవలోకూడా చర్చిస్తూనే ఉన్నాం. హాస్టలులో రాత్రి డాబామీద పక్కలు వేసుకొని, కిళ్లీలు నములుతూ మళ్ళీ ఈ ప్రసంగమే ఎత్తుకున్నాం. కాని. కెలిడస్కోపులోని గాజుముక్కలు అనేక రంగుల ఆకారాల్లో క్షణక్షణానికీ మారుతున్నట్టు మా ముగ్గురి ఆలోచనలు కలిసి అల్లిబిల్లిగా అయోమయమైన వేర్వేరు ఆకారాలుగా అల్లుకుంటున్నాయి. అలాగే మాట్లాడుకుంటూ ఎప్పుడో తెల్లవారుఝామున నిద్రపోయాం. నిద్ర లేచేసరికి బాగా పొద్దుపోయింది. ముఖం కడుక్కొని గడ్డం గీసుకుంటుంటే సుబ్రహ్మణ్యం హడావిడిగా గదిలోకి వచ్చాడు. వాడి చేతిలో ఒక ఉత్తరం ఉంది. గదిలోకి వస్తూనే, "గురూ. ప్రమాదం వచ్చిపడింది" అని మంచంమీద కూలబడ్డాడు.

"ఏమయింది?" అన్నాను ఆత్రంగా. వాడేదో చెప్పబోయి, తటపటాయించి, చప్పున లేచాడు.

"ఇప్పుడు కాదు. గడ్డం కానీ తరువాత చెబుతాను" అని ఉత్తరాన్ని జేబులో పెట్టుకుంటూ, వణికిపోతూ ఒక నవ్వు నవ్వి వెళ్ళిపోయాడు. గడ్డం గీసుకొని, బట్టలు తొడుక్కొని వరండాలోకి వచ్చాను. వాళ్ళిద్దరూ నా కోసం ఎదురుచూస్తున్నారు. ముగ్గురం కలిసి ఓ హోటలుకి పోయి టిఫిన్ పట్టుకురమ్మన్నాం.

""ఊఁ! ఇప్పుడు చెప్పు, ఆ కొంపలంటుకుంటున్న విషయం ఏమిటో?" అన్నాడు వెంకటరావు.

"ఓహో! నీతోకూడా చెప్పాడూ?" అన్నాను.

"చెప్పడమేమిటి? ఈ ఉత్తరం పొద్దున్న చేతిలోకి వచ్చిన దగ్గర నుంచి అంటించిన సిసింద్రీలాగు తిరుగుతున్నాడు."

"హోల్డాన్, హోల్డాన్" అన్నాడు రెండు చేతులూ మీది కెత్తి సుబ్రహ్మణ్యం. మేమిద్దరం కుతూహలంతో చెవులు రిక్కించాం. సుబ్రహ్మణ్యం ఒక నిమిషం ఆగాడు. తరవాత కళ్ళజోడు తీసి అనవసరంగా జాగ్రత్తగా తుడిచాడు కళ్ళజోడు పెట్టుకుంటూ పెళ్ళికూతురులా సిగ్గుపడ్డాడు.

"మరేం లేదూ" అని మొదలుపెట్టి గొంతు ఓసారి సవరించుకున్నాడు. "ఈ ఉత్తరం మా నాన్న రాశాడు. తప్పు నాదే అనుకోండి. మీ ఇద్దరిని గురించి, మన స్నేహం గురించి అడపాతడపా అతనికిచెబుతూ ఉండేవాణ్ణి. కాని మీరూ, అతనూ కలుసుకోవడం ఎప్పుడూ జరగలేదు. అవును, మా రాజేశ్వరి చూడ్డానికి బాగుంటుంది. తెల్లగా, కోలముఖం అదీ. బి, ఏ. కి ఈ సంవత్సరం వెళ్ళింది. మీకు ఇష్టమయితే.... అసలు ఇష్టమేమిటి? ఎలాగూ పరీక్ష అయిపోయాయికదా! మా ఇంట్లో కాస్త విశ్రాంతి తీసుకున్నట్టు అవుతుంది. మా నాన్న ఆలోచన బాగానే ఉంది. అయితే, మీరనగలరు ఉద్యోగంలేనిదీ పెళ్ళి పెటాకులు ఎందుకని? కాని బలవంతం ఏమీ లేదుగా. పెళ్ళి తరవాత చేసుకోవచ్చు. మిమ్మల్ని మా ఊరు తీసుకొని రమ్మన్నాడు. ఏమంటారు?" అని పూర్తిచేశాడు సుబ్రహ్మణ్యం. జేబురుమాలుతో నుదుట పట్టిన చెమట తుడుచుకున్నాడు. బల్లమీద చేతివేళ్ళతో టపటప కొడుతూ రోడ్డువైపు దీక్షగా చూశాడు.

మే మిద్దరం ఒకరి ముఖాలొకరు చూసుకున్నాం. వాడితో ఏమనాలో తోచక మేం తికమకపడుతూ ఉంటే, సర్వరు సమయానికి ఆదుకోడానికి వచ్చాడు. వాడు పెట్టిన ఫలహారం తింటూ ఎవ్వరం మాట్లాడలేదు. బిల్లు చెల్లించి రోడ్డుమీదికి వచ్చిన తరువాత "ఏదీ ఉత్తరం?" అన్నాడు వెంకటరావు. సుబ్రహ్మణ్యం జేబులోనించి ఉత్తరం తీసి ఇచ్చాడు. నేను కిళ్ళీలు కట్టిస్తూంటే ఉత్తరం చదివాడు వెంకటరావు. ఉత్తరాన్ని తిరిగి ఇచ్చేసి వేనందించిన కిళ్ళీ నములుతూ ఒక నిశ్చయానికి వచ్చాడు.

"చూడు,సుబ్బూ! పెళ్ళి చూపుల సంగతెలా ఉన్నా మనం ముగ్గురం కలిసి ఇంకా కొన్ని రోజులు గడపడానికి ఇదో అవకాశం అనుకుందాం. ఈ విషయం అక్కడితో వదిలేయ్ ఏమంటావ్?" అన్నాడు. "ఓ కే" అన్నాడు సుబ్రహ్మణ్యం విప్పారిన ముఖంతో. ఇద్దరూ నా వైపు చూశారు.

"మీ ఇద్దరితో కలిసి ఉండడానికి నే నెప్పుడూ సిద్ధమే. కాని, పెళ్ళి చూపులకి మాత్రం నేను రాను. మనలో మనకి దాపరికాలు ఎప్పుడు లేవు కదా? అందుకే ముందుగానే చెప్పేస్తున్నాను, తరువాత ఏమీ అపోహలు రాకుండా" అన్నాను. ఇద్దరూ నా వైపు ప్రశ్నార్థకంగా చూశారు.

"బహుశః నేను మీకు చెప్పిన దాన్ని వివరిస్తే బాగుంటుంది" అన్నాను నేను. వాళ్ళిద్దరూ తలలాడించారు.

"నేనో భగ్న ప్రేమికుణ్ణి తమాషాగా ఉంది కదూ? కాని, ఇది నిజం. వివరాలు అడక్కండి. అయితే మీరనగలరు. 'జీవితంలో ఇటు వంటి ధక్కామొక్కీలు తగులుతూనే ఉంటాయి. తట్టుకోలేవా?' అని. తట్టుకోగలనని ధైర్యం ఉంది. కాని, ఈదెబ్బ కాస్త గట్టిగానే తగిలింది. గాయం మానడానికి ఇంకా కొంతకాలం పడుతుందనుకుంటాను" అన్నాను సిగరెట్టు దమ్ము గట్టిగా లాగుతూ.

యర్రగుంట్ల రఘునాథరావు EDISON NJ.


MADRAS SARI CENTER INC.
35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By
PADMINI KRISHNAMURTHY

Stockist in:
- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

"ఐ యామ్ సారీ" అన్నాడు సుబ్రహ్మణ్యం సానుభూతిగా, కళ్ళజోడు తీసి రుమాలుతో తుడుచుకుంటూ.

"అబ్బే ఇందులో నువ్వు క్షమాపణచెప్పుకోవడం దేనికి?" అన్నాను.

ఆ రోజే ముగ్గురం సుబ్రహ్మణ్యం ఊరికి ప్రయాణ మయ్యాం. స్టేషన్‌కి వాళ్ళ నాన్నగారు వచ్చారు. మా ఇద్దర్ని పరిచయం చేశాడు సుబ్రహ్మణ్యం. వాళ్ళదొక డాబా ఇల్లు. ఆ పేట కొత్తగా అభివృద్ధి పొందుతున్నట్టుంది. వెడల్పాటి రోడ్లు, అన్ని ఇళ్ళకి ప్రహరీగోడలు.... చూడముచ్చటగా ఉన్నాయి. స్నానాలు, భోజనాలు, మధ్యాహ్నం చిన్న కునుకు అయిన తరువాత సాయంత్రం అందరం తీరికగా కూర్చొని కాఫీ తాగుతుంటే, రాజేశ్వరిని హాల్లోకి తీసుకువచ్చి మాకు పరిచయం చేశారు వాళ్ళ నాన్నగారు. ఆమె అందమైనదే, మా సుబ్రహ్మణ్యం చెప్పినదానిలో అతిశయోక్తి ఏమీ లేదు.

"సుబ్బూ! మీచెల్లెలు కాబట్టి పొగుడుకున్నావనుకున్నాను. కానీ, ఈమె నిజంగా అందమైనదే" అన్నాను. రాజేశ్వరి సిగ్గుపడింది.

"వాయ్‌వాయ్! దాన్నట్టే పొగడకురోయ్, కొండెక్కి కూర్చుంటుంది" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"ఒ సేవ్, రాజీ! నీకు ముందే వార్నింగ్ ఇస్తున్నాను. నిన్నేదో పొగిడాడూ, ఎర్రగా బుర్రగా ఉన్నాడూ అని వీడివెనకాల పడేవు జాగ్రత్త మరి, వీడు దొరకడు. వీడో భగ్నప్రేమికుడు. నీ బాణాలన్నీ ఆ రెండో వాడిమీద విసురు. మనిషి కాస్త చామనచాయ అయినా మంచివాడు. పైగా, నీకంటె రంగులో తక్కువ కాబట్టి నీకు గులామై నీకొంగు పట్టుకొని తిరుగుతాడు. ఆపైన నీ ఇష్టం."

"ఫో, అన్నయ్యా!" అన్నది రాజేశ్వరి గోముగా. సుబ్రహ్మణ్యం వెంకట్రావు వైపు చూశాడు వెంకటరావు కాఫీ కప్పుమీద దృష్టి కేంద్రీకరించాడు.

అందరం సాయంత్రం సినిమాకి వెళ్ళాం. సినిమానించి వచ్చాక భోజనాలు చేసి పేకాట ఆడాం. రాజేశ్వరి పేకాట బాగా ఆడుతుంది. పదిరోజులు తిరిగేసరికి వెంకటరావు ఆమె ఆకర్షణలో పడ్డాడు తర్వాత అతడి తలితండ్రులు వచ్చి ఆమెను చూసుకున్నారు. వాళ్ళకి కూడా ఆమె నచ్చింది. పెళ్ళి ముహూర్తం పెట్టుకొని వాళ్ళు వెళ్ళిపోయిన తరువాత ఒకనాటి రాత్రి అందరం డాబామీద విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు రాజేశ్వరి సుబ్రహ్మణ్యం చెవిలో ఏదో చెప్పింది.

సుబ్రహ్మణ్యం గట్టిగా, "నా చెవిలో ఎందుకూ? వాణ్ణే అడుగు" అన్నాడు నా వైపు చూస్తూ. ఆమె కోపం నటిస్తూ చేతిలో ఉన్న దిండుతో వాణ్ణి కొట్టింది.

"ఏమిటి అడగడం?" అన్నాను.

"అదే. మీ స్నేహితుడు భగ్నప్రేమికుణ్ణి అని ముఖం ముడుచుకుని రోజూ ఊరికే సిగరెట్లు తగల బెడుతున్నాడు కదా? ఎవరా సుందరి? ఏమా కథ? అని అడుగుతూంది, కృష్ణా!" అన్నాడు కళ్ళజోడు తుడుచుకుంటూ నే నామెవైపు చూశాను.

"ఎందుకా కుతూహలం?" అన్నాను నవ్వుతూ.

"అడిగేదాన్ని కదా!" అన్న దామె.

"పైగా, మనస్సులో ఉన్నది పైకి చెప్పేస్తే గుండెలోని భారం కొంతైనా తగ్గుతుంది."

"నిజమేరోయ్! ఇదో మంచి పాయింటే!" అన్నాడు వెంకటరావు ఆమె వైపు క్రీగంట చూస్తూ. ఆమె వెంకటరావుకి ఓ చిన్న నవ్వు పారేసింది. కాస్సేపు పోయాక, "ఊఁ! మొదలు పెట్టండి" అన్నది నన్ను హెచ్చరిస్తూ.

"బాగా పొద్దుపోయింది. పడుకో కూడదర్రా?" క్రింద నుంచి వాళ్ళ అమ్మ కేక వేసింది.

"నీకంత ఉత్సాహంగా ఉంటే నువ్వు కూడా ఇక్కడికి రారాదూ?" అన్నాడు సుబ్రహ్మణ్యం. తండ్రి, నాపు కాస్త దగ్గరగా జరుగుతూ. ఆమె కూడా నవ్వుకుంటూ వచ్చి ఆయన పక్కన కూర్చుంది.

"ఇక లాభంలేదు. ఉచ్చులు బాగా బిగించుకున్నాయి. చెప్పక తప్పదా?" అన్నాను.

"ఎందుకోయ్ అంత మురిపిస్తావు?" అన్నాడు వెంకటరావు. నే నో సిగరెట్టు దమ్ములాగి ప్రారంభించాను.

(ఇంకావుంది)

## కాలాన్ని కాంతిలోకి

నిశిరాత్రుల నిచ్చెనెక్కి
చందమామ నందుకొంటా
కన్నీళ్లను మోసుకెళ్లి
కలల ఏరులో ముంచి తెస్తా!

శశినేత్రం కాంతి తాగి
భూమ్యాగ్ని చేరుకుంటా
పున్నమి కలం మోసుకొచ్చి
వెన్నెల సిరాలో ముంచి రాస్తా!

త్రిపురనేని శ్రీనివాస్

## తెలుగుజ్యోతి సభ్యులకుచితం

### గళ్ళనుడికట్టు - జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 వి | 2 ర | 3 జా | 4 స | 5 డి | ■ | 6 త | 7 సూ | 8 జి |
| 9 క | వి | త్ర | య | ము | ■ | 10 ప్లై | క | ల |
| ట | ■ | ■ | ము | ■ | 11 కి | ■ | 12 జా | ము |
| 13 కె | 14 సి | 15 రి | ■ | ■ | 16 టి | 17 మో | వ | ■ |
| 18 వి | రి | గి | ■ | 19 స | రి | లి | ■ | 20 మో |
| ■ | దా | ■ | 21 త | ర | ■ | 22 మి | 23 సి | మి |
| 24 అ | వ | క | త | వ | 25 క | ■ | 26 గే | డి |
| 27 ల | చ్ఛి | ■ | 28 క | ర | ణ | 29 మొ | ■ | జో |
| 30 క | న | క | ము | ■ | 31 ము | ని | మా | ప్ర |

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

Live the good life.
THE EQUITABLE
Financial Services
The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE

**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D.,F.A.A.P

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854
**(201) 981-1399**

## THE TELUGU FINE ARTS SOCIETY, Inc.

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )
77 Hillcrest Avenue, Morristown, NJ 07960
తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________ LAST ______ FIRST ______

SPOUSE: MR/MRS DR/MS ______________________ LAST ______ FIRST ______

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________

ADDRESS: ______________________ NO./STREET/APT.NO.

______________________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ____________ MEMBER'S ____________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS C/O RAMAKRISHNA CHALIKONDA, 3 DARBY ROAD SOMERSET, NJ 08873, (201) 873-2420.

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

THIS IS THE TIME OF THE YEAR THAT YOU RENEW YOUR MEMBERSHIP AND GET "TELUGU JYOTHI" UN-INTERRUPTEDLY. PLEASE LET US KNOW ANY CHANGE IN THE ADDRESS. AS WE SEND THIS JYOTHI BY THIRD CLASS MAIL, POST OFFICE WILL NOT RE-RECT THE JYOTHI. ON YOUR ADDRESS LABEL, IF M87 EXISTS, YOU HAVE TO RENEW THE MEMBERSHIP FOR 1988. LM- MEANS LIFE MEMBER, ANY OTHER CLASSIFICATION INDICATES THAT YOU ARE NO MEMBER AND WE ARE SENDING THIS AS COURTESY IT COSTS US LOTS OF MONEY TO SEND THIS WAY FOR A LONG TIME. PLEASE SEND YOUR MEMBER-SHIP. OUR AD RATES: Full page:$300, ½page $175, ¼ page: $100 per 12 issues.

Change in address form:

Name: ______________________

Address: ______________________

City, State, Zip code: ______________________

---

Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. K.V. Rao, Dr. K.V.R. Chary, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala

---

K.V.RAO.

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS.

1. That is credited to King Ashoka of India, who in the 3rd century BC, established 18 state-supported hospitals for treating the sick people. Ashoka did many other good things besides this.
2. Santorio Santorio (1561-1636)
3. Hypertension (high blood pressure), diabetes mellitus and cancer are the three 'silent' yet deadly diseases. They usually do not cause any symptoms in the beginning; that's why they are called 'silent'. By the time they cause symptoms, the disease may be advanced. So, one must be on the look out for these, especially when there is family history.
4. Austrian-born Karl Landsteiner in 1900. Now many more subgroups and other varieties of grouping system have come.
5. "Antibiotic" means 'against life'. This term was originally meant against the germs and still is. ('bios' means life). The French bacteriologist Paul Vuillemin coined the term 'antibiosis' in 1889 and Selman Waksman coined the term 'antibiotic' in 1945.
6. Barbers !
7. The tumor, Kaposi's sarcoma, a purplish tumor of skin, mostly seen on legs or/and abdomen, was first described in men of Jewish, black or Italian extraction in Africa and Mediterranean countries.
8. Galileo Galilei. Santorio Santorio (see Q 2 above) swiped the invention ! and developed the regualr clinical thermometer.
9. He passes out !. It is illegal in most countries to drive a vehicle, when the alochol level exceeds 0.15%.
10. Kidney ! Loyola University, Chicago 1950.
11. The mosquito !
12. Alexander Flemming (not Ian Fleming of 007 fame) discovered this mould accidentally but lost interest; but two Oxford researchers, Howard Florey and Ernest Chain brought penicillin into the world and shared Nobel Prize
13. Benjamin Franklin. His scheme helped to start Philadelphia General ! In fact this was the seed for all types of matching grants !
14. No !Both men and women have 32 teeth.
15. Liver ! In fact, not even the heart is the seat of passions. All types of passions, emotions are controlled by brain !
16. In 1978. World's last known human transmission was recorded in Somalia.
17. Longevity and environmental factors -which include polutions,chemicals, carcinogens thrown into air by factories, smoking etc.
18. Nikolai Korotkoff in 1905
19. Elbow joint inflammations.
20. This is a tricky question. The price depends on supply and demand. Once worth less than a dollar for a dead body, now it is worth perhaps in millions, especially if you want by 'parts'!

---

ANSWER TO LAST MONTH'S QUESTION OF THE MONTH (APRIL,1988) K.V.RAO.

Q : In Roman nuemr-als, the year 1988 can be written as MCMLXXXVIII - a toal of 11 letters. What year so far used the most letters in its Roman equivalent ? And what will be the next 11 letter year ?

A : The year 1888 has 12 letters in its Roman equivalent : MDCCCLXXXVIIII. The year 2188 will have 11 letters in its Roman equivalent.

QUESTION OF THE MONTH (MAY, 1988)

Q : A deck of 52 playing cards, containing 26 each of black and red cards, is cut into 2 equal piles. In the first pile, there are twice as many black cards as red cards. In the second the number of red cards is an exact multiple of the number of black cards. How many red and black cards are there in each pile ?

Answer in next month's issue.

---

# శోభ సిల్కు చీరెలు

# SHOBHA SILK SAREES

పేరెన్నికగన్న, నాణ్యమైన
కాంచీపురపు సిల్కు చీరెలు కాంచీపురపు ధరలతో

PURE KANCHIPURAM SILK SAREES AT KANCHIPURAM PRICES

## AT

# UNITED INDIA

## యునైటెడ్ ఇండియా షాపులో

ఇవేగాక, మావద్ద పచారీ సామానులు, దినుసులు, పండ్లు
కూరగాయలు కూడా లభించును.

INDIAN GROCERIES, SPICES & FRUITS

143-01 Holly Avenue
Flushing, New York 11355
(718) 359-1959

NEAR HINDU TEMPLE, FLUSHING, NY

(న్యూయార్క్ హిందూ దేవాలయమునకు అతిదగ్గరలో)

# SAPNA SAREES & APPLIANCES

## SALE SALE SALE

**Diwali Sale - Oct. 2nd – 28th at**

**SAPNA SAREES & APPLIANCES**

116 East 28TH Street (Between Park & Lexington Avenues)

New York, NY 10016 • (212) 689–6182

Open 7 Days – Mon.–Sat. 10 am – 7 pm • SUN. 1 – 7 pm

### APPLIANCES

| | |
|---|---|
| Oster Blender plastic 220V | $32.99 |
| Oster Rice Cooker 220V 5-cup | $32.99 |
| Oster Hair Dryer 110/220V | $11.99 |
| Electric Stove Single 220V | $14.99 |
| Coffee Grinder 110V Regal | $11.99 |
| Hand Mixer HB, Sunbeam 110V | $11.99 |
| Food Processor 220V Sunbeam | $39.99 |
| Sunbeam Iron 220V | $19.99 |

### MISCELLANEOUS ITEMS

| | |
|---|---|
| Blood Pressure Unit LCD | $29.99 |
| Blood Pressure Unit (Manual) | $13.99 |
| Thermometer Digital | $ 5.99 |
| Gas Lighter | $ 2.99 |
| Plastic Playing Cards 2-pack | $ 2.99 |
| Parker Ball Pen doz. | $15.99 |
| Alarm Clock Radio 110/220V Battery back-up | $14.99 |
| VHS Tape T-120 (Sony, Panasonic, JVC) | $ 3.49 |
| VHS Head Cleaner Wet | $ 9.99 |
| Sony HF 60 Each | .69¢ |
| Nail Clipper | .50¢ |
| Film Kodak 100 – 24 Exp. | $ 2.25 |
| Film Kodak 110 – 24 Exp. | $ 2.25 |
| Wilkinson Blade | $ 4.49 |

### SAREES, SUITINGS

| | |
|---|---|
| China Silk Plain Best Quality | $ 9.99 |
| China Silk Print | $12.50 |
| High Count Chiffon Print | $17.50 |
| Royal Diamond Silk Paloo | $20.00 |
| Window Palace Dobby Paloo | $35.00 |
| Gold High Count Chiffon Paloo | $35.00 |
| Computer Silk | $25.00 |
| Reshme Patli Paloo w/blouse piece | $35.00 |
| Shirtings – Poly or Cotton | $ 2.50/Yd |
| Men's Suitings 100% Poly | $ 4.50/Yd |
| Salwar/Kamez/Dupetta (3 pc. material) | $15–$30 |
| Salwar/Kamez/Dupetta Material | $ 1.99/Yd |
| Petticoats | $ 5.00 |

**Call 689–6182**

**for our best sale prices on**

- ☆ Cameras
- ☆ VCR's
- ☆ TV's
- ☆ Watches
- ☆ Stereos
- ☆ Microwave Owens
- ☆ Camcorders
- ☆ Telephones
- ☆ Luggages
- ☆ Cosmetics

**+ many many more items!**

★ ★ **116 East 28TH Street** ★ ★

(Between Park & Lexington Avenues)

New York, NY 10016

**Tel: (212) 689–6182**

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969 (718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**